
మార్గదర్శకులు
రూ॥ 120/-
పేజీలు: 130

ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్),
హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
అబిడ్స్, బండ్లగూడ,
హిమాయత్‌నగర్ (హైదరాబాద్)
హన్మకొండ.

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

అక్రమ నిర్మాణ సమయంలో కళ్లు మూసుకుంటారా?

మున్సిపల్ అధికారుల తీరుపై హైకోర్టు ఆగ్రహం 06




సంపుటి 27, సంచిక: 356 | మంగళవారం | 17-06-2025 | హైదరాబాద్ | Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar | పేజీలు: 12 | వెల రూ. 5.00




2027 మార్చి 1 నాటికి

## జనగణన పూర్తి

- అదే సమయానికి కులగణన కూడా
- మంచు ప్రభావిత ప్రాంతాల్లో 2026సెప్టెంబర్ ఆఖరి నాటికే
- నోటిఫికేషన్ జారీ చేసిన కేంద్ర ప్రభుత్వం
- స్వాతంత్ర్యానంతరం చేపట్టబోయే 8వ జనగణన ఇది
- జనాభా సంబంధిత డేటా సేకరణకు రూ.13వేల కోట్లు ఖర్చు

**న్యూఢిల్లీ :** ఎంతోకాలంగా వాయిదాపడుతూ వస్తున్న జనగణన ప్రక్రియ వచ్చే ఏడాది ప్రారంభం కానున్నది. దేశంలో 16 ఏళ్ల తర్వాత చేపడుతున్న ఈ జనగణనకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్‌ను సోమవారం హోంశాఖ విడుదల చేసింది. ఈ జనగణన ప్రక్రియ మొత్తంగా 16వదికాగా, స్వాతంత్ర్యానంతరం చేపట్టబోయే 8వ జనగణన. మొత్తం రెండు దశల్లో జరగనున్న జనగణన 2027 మార్చి 1 నాటికి పూర్తి అవుతుందని నోటిఫికేషన్‌లో పేర్కొంది. జనగణనతో పాటు కుల గణననూ కూడా అదే సమయానికి పూర్తి చేయనుంది. ఇందుకోసం 2027 మార్చి 1ని రెఫరెన్స్ తేదీగా నిర్ణయించింది. అంటే ముందు రోజైన ఫిబ్రవరి 28వ తేదీ రాత్రి 12 గంటల కల్లా జన గణన పూర్తి కానుంది. మంచు ప్రభావిత ప్రాంతాలైన లడాఖ్, జమ్ముకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో 2026 సెప్టెంబరు ఆఖరు నాటికే జన గణన పూర్తి కానుంది. ఈ ప్రాంతాలకు 2026 అక్టోబరు 1ని రెఫరెన్స్ తేదీగా ప్రకటించింది. ఈ సారి జనగణనతోపాటు కుల గణననూ చేపడుతున్నారు. ఇందుకోసం మొత్తం 34లక్షల మంది గణకులు, సూపర్‌వైజర్లు, 1.34లక్షల మంది సిబ్బంది పని చేస్తారు. దేశవ్యాప్తంగా జనాభా సంబంధిత డేటాను అందించడానికి ప్రభుత్వానికి రూ. 13,000 కోట్లకు పైగా ఖర్చవుతుందని అంచనా వేశారు. ఈసారి జనాభా లెక్కల సేకరణ అంతా ట్యాబ్‌ల ద్వారా పూర్తిగా డిజిటల్ రూపంలోనే సాగుతుందని కేంద్ర హోంశాఖ వెల్లడించింది. ప్రభుత్వం వెల్లడించే పోర్టళ్లు, యాప్‌లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదుచేసే తరువాయి 2లో




# 18 నెలల్లో... రూ.1.01 లక్షల కోట్లు

## రాష్ట్రంలో రైతుల కోసం ఖర్చు చేశాం

- దీనిపై ఎక్కడైనా చర్చ పెడదాం
- రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నుంచి ఆత్మ గౌరవంతో బతికే పరిస్థితి కల్పించాం
- చావుల పునాదులపై అధికారంలోకి రావాలని ప్రతిపక్షం యత్నిస్తోంది
- గత బిఆర్ఎస్ పదేళ్లలో చేసిన విధ్వంసం వందేళ్లు అయినా కోలుకోలేని స్థితి
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం
- 1034 రైతు వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమం ప్రారంభం

ప్రజాపక్షం/హైదరాబాద్/రంగారెడ్డి

'రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 18 నెలల్లోనే రైతుల కోసం రూ.1.01 లక్షల కోట్లు ఖర్చు పెట్టింది. ఏగ్రామంలోనైనా సవాల్ విసురుదాం. గ్రామ సభలు పెడదాం. గ్రామాల్లో చర్చ పెడదాం. రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నుంచి ఆత్మ గౌరవంతో బతికే పరిస్థితి కల్పించాం. చావుల పునాదులపై అధికారంలోకి రావాలని దురాలోచనతో ప్రతిపక్షం ప్రయత్నిస్తుంది. కొంత కాలమైనా సమయం ఇవ్వరా ? సరిదిద్దుకోనివ్వరా?' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రైతు ఆశీర్వాదం లేకపోతే ఎవరూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేరని,ఎంఎల్ఏగా గెలవాలన్నా, పార్లమెంట్‌కు వెళ్లాలన్నా, ముఖ్యమంత్రి అవ్వాలన్నా రైతులు అండగా ఉంటేనే సాధ్యమౌతుందన్నా రు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సోమవారం 1034 రైతు వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలోఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, డి.శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ధనసరి అనసూయ సీతక్క, సి.దామోదర రాజనరసింహ, వాకిటి శ్రీహరి, జి.వివేక్, రైతు కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి పాల్గొన్నారు. అనంతరం రైతు నేస్తం వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2 ఎకరాల వరకు 'రైతు భరోసా' నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పరిపాలనలో తెలంగాణ ప్రజల నెత్తిమీద అప్పు, చేతిలో చిప్ప పెట్టారని, వారు పదేళ్లలో చేసిన విధ్వంసం వందేళ్లయినా కోలుకోలేని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రాన్ని బొందల గడ్డగా మార్చిన వారు సిగ్గులేకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని దిగజారిన ఆర్థిక వ్యవస్థగా మార్చి అప్పగించారని, అద్దాల మేడలు కట్టి, రంగుల గోడలు చూపించారని, చివరకు ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు రుణ మాఫీ చేయలేని పరిస్థితికి తీసుకొచ్చారని తరువాయి 2లో



"గతంలో పదవులు అనుభవించిన వాళ్లు, పదేళ్లు అధికారంలో ఉండి ఏమీ చేయనివారు ఇప్పడు వీధివీధినా నాటకాలకు బయలుదేరారు. ఎవరు ఎన్ని ధర్నాలు చేసినా, బట్టలు చించుకున్నా పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుంది. ఆనాటి ప్రభుత్వం వరి వేసుకుంటే ఉరే అని చెప్పింది. వరి వేయండి చివరి గింజ వరకు కొనే బాధ్యత తమదని నేటి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చెబుతుంది.
– సిఎం రేవంత్‌రెడ్డి



### రైతు భరోసా షురూ...

సోమవారం రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలంలో జరిగిన రైతు నేస్తం వేదికగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి మీట నెక్కి వానాకాలం 2025 రైతు భరోసా నిధులను విడుదల చేశారు. మొదటి విడుతగా 41.25 లక్షల మంది రైతులకు సంబంధించిన 39.16 లక్షల ఎకరాలకు గాను రూ.2349.83 కోట్ల రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ జమ అయ్యాయి. ఇందులో ఒక ఎకరం వరకు ఉన్న రైతులు 24,22,678 మంది ఉండగా వారికి సంబంధించిన 13,54,387,27 ఎకరాలకు రూ.8,12,63,26,111లను, రైతుల ఖాతాల్లో వేశారు .అదేవిధంగా రెండు ఎకరాలు ఉన్న రైతులు 17,02,611 మంది ఉండగా వారికి సంబంధించిన 25,62,002,04 ఎకరాలకు రూ.15,37,20,12,657లు రైతుల ఖాతాల్లో జమా అయ్యాయి.

### రైతు నేస్తం ఉపయోగకరం

'రైతు నేస్తం కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగ పడుతోంది. ఇందులో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అనుబంధ శాస్త్రవేత్తలు ఎంతో వ్యవసాయ విజ్ఞానం అందిస్తున్నారు. ముందు నియోజకవర్గం ఆ తర్వాత మండలానికి ఒక్కటి ఇప్పుడు మండలానికి మూడు రైతు నేస్తం ఏర్పాటు చేయడం మరింత ఉపయోగడుతుంది'' అని ఖమ్మం జిల్లా నేలకొండపల్లి రైతు రామకృష్ణ చెప్పారు. రైతు రామకృష్ణ మాట్లాడిన అనంతరం సిఎం రేవంత్‌రెడ్డి స్పందిస్తూ ''రామకృష్ణ మీ ఖమ్మం జిల్లా వాళ్లు హుషారయ్యా .. వ్యవసాయ శాఖ మీరే తీసుకుపోయారు. ఆర్థిక శాఖ మీదే. రెవెన్యూ శాఖ మీదే... మొత్తం మీ ఖమ్మం జిల్లాకే ఇచ్చాం. పంటలు కూడా బాగా పండించండి. రైతులందరినీ మంచిగా చూసుకోండి'' అన్నారు. కాగా 'మూడు ఎకరాల పొలం ఉంది. ఇందులో భూమిల్లో కూరగాయాలను పండిస్తున్నాం. ఇందులో ఒక ఎక రంలో మూడు, నాలుగు రకాల కూరగాయాలు పండిస్తున్నాం. అయితే ఇబ్రహీంపట్నం పూర్తిగా కరువు ప్రాంతం. ఇక్కడ మైలారం చెరువు నిండితేనే నీరు. అందుకే డ్రిప్‌ను అందజేయాలని కోరుతున్నాం. గ్రామం నుంచి 6 డిసిఎంల కూరగాయాలు హైదరాబా ద్‌కు వస్తున్నాయి. రైతులకు కూలీల సమస్య ఉంది. దీనిని పరిష్కరించడానికి యంత్రాలు అందజేయాలి' యాచారం మండలం చౌదరిపల్లి రైతు వెంకటరామయ్య దంపతులు కోరారు.

## 8 గంటలు కెటిఆర్‌పై ప్రశ్నల వర్షం

- ఫార్ములా ఇ-కార్ రేస్ కేసులో విచారించిన ఎసిబి
- అవసరమైతే మరోసారి పిలుస్తామని వెల్లడి
- 'ఫార్ములా ' కేసు ఒక డైలీ సీరియల్ : కెటిఆర్



ప్రజాపక్షం/హైదరాబాద్

ఫార్ముల ఇ–కార్ రేస్ కేసులో ఎ1గా ఉన్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావును ఎసిబి అధికారులు సోమవారం విచారించా రు. బంజారాహిల్స్‌లోని ఎసిబి ప్రధాన కార్యాలయంలో దర్యాప్తు అధికారి ఎసిబి డిఎస్‌పి మాజిద్ ఖాన్‌తో పాటు జాయింట్ డైరెక్టర్ రితురాజ్, అదనపు ఎస్‌పి శర్మల బృందం ఉదయం 10.10 గంటలకు ప్రారంభమైన విచారణ ఎనిమిది గంట ల పాటు కెటిఆర్‌ను విచారించింది. అవసరమైతే మరోసారి పిలుస్తామని కెటిఆర్‌కు దర్యాప్తు అధికారులు తెలిపారు. ఈ కేసులో లండన్‌కు చెందిన ఫా ర్ములా ఇ ఆపరేషన్స్ లిమిటెడ్ (ఎఫ్‌ఇఒ) ప్రతినిధులు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఈ సారి కెటిఆర్‌ను ఎసిబి అధికారులు తరువాయి 2లో

వైద్య కళాశాలలో క్షేత్రస్థాయి పరిశీలనకు

## అధికారులతో కమిటీ

- ప్రతి కళాశాలను సందర్శించి ప్రభుత్వానికి సమగ్ర నివేదికను సమర్పించాలి
- రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో పని చేయాలి
- అవసరమైన కార్యాచరణ ప్రణాళికను వెంటనే రూపొందించాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం




ప్రజాపక్షం/హైదరాబాద్

వైద్య కళాశాలలో క్షేత్రస్థాయి పరిశీలన నిమ్మిత్తం అధికారులతో కమిటీని ఏర్పాటు చేసి,ఆ కమిటీ ప్రతి కళాశాలను సందర్శించి ప్రభుత్వానికి సమగ నివేదికను సమర్పించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో పని చేయాలని, ఇందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను వెంటనే రూపొందించాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపైన సిఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లని ఐసిసిసిలో సోమవారం సమీక్ష నిర్వహించారు. జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసి) రాష్ట్రంలోని వైద్య కళాశాలలకు సంబంధించి ప్రస్తావించిన పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వైద్య కళాశాల పరిశీలన కోసం ఏర్పాటు చేసిన అధికారులతో కూడిన కమిటీ ప్రతి కళాశాలను సందర్శించి, అక్కడ ఏం అవసరాలు ఉన్నాయి?, ఎంత మేరకు నిధులు కావాలి?, తక్షణమే పూర్తి చేయాల్సిన పనులు?, ప్రభుత్వ పరంగా అందించాల్సిన సహాయం తదితర వివరాలతో నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో నియామకాలు, బోధన సిబ్బందికి ప్రమోషన్లు, వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రుల్లో పడకల పెంపు, ఆయా తరువాయి 2లో



అటవీశాఖ అధికారులపై

## గిరిజనుల దాడి

- కళ్లల్లో కారంపొడి చల్లుతూ కర్రలతో వీరంగం
- జెసిబి వాహనాల అద్దాలు ధ్వంసం
- ఏటూరునాగారం రిజర్వ్ ఫారెస్ట్‌లో వేసిన గుడిసెలను ఖాళీ చేయించే క్రమంలో ఘర్షణ

ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి

ఏటూరునాగారం నార్త్ రేంజ్ అటవీ శాఖ అధికారులపై ఏటూరునాగారం ఏజెన్సీ ప్రాంతంలోని రిజర్వ్ ఫారెస్ట్‌లో గుడిసెలు వేసిన గిరిజనులు సోమవారం దాడులకు దిగారు. గత సంవత్సర కాలంగా ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం నార్త్ రేంజ్ అటవీ వాఖ పరిధిలోని రొయ్యూర్ బీట్, రొయ్యూర్ సెక్షన్‌లోని రిజర్వ్ ఫారెస్టులోని అటవీ ప్రాంతంలో కొంత మంది గిరిజనులు అక్రమంగా గుడిసెలు వేసుకొని ఉంటున్నారు. అయితే ఇటీవల తరువాయి 2లో



ఫార్ములా వన్ ఇ –కార్ రేసు కేసులో అరవింద్ కుమార్ మిస్సింగ్ : చామల 03



వారంలో స్థానిక నోటిఫికేషన్ వస్తుందని నేను అనలే : సీతక్క 03



కీలకమైన అంశాలను మంత్రివర్గంలో చర్చించకుండా మాట్లాడటం సరైనది కాదు 03

పోలవరం టిఒఆర్ మార్పులు

## తిరస్కరించండి

కేంద్రమంత్రి భూపేందర్ యాదవ్‌కు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి లేఖ

ప్రజాపక్షం/హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ పర్యావరణ, చట్టాలను పూర్తిగా ఉల్లంఘిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోలవరం, బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుకు సంబంధించి టిఒఆర్ మార్పుల ప్రతిపాదనలను తిరస్కరించాలని కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌కు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సోమవారం కేంద్ర మంత్రికి మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి లేఖ రాశారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యావరణ అనుమతులతో పాటు ట్రిబ్యునల్ తరువాయి 12లో

## ఇది యుద్ధ శకం కాదు



- సైప్రస్– భారత్ ఏకాభిప్రాయం
- అధ్యక్షుడితో చర్చల అనంతరం మోదీ వెల్లడి
- భారత ప్రధానికి సైప్రస్ అత్యున్నత పౌర పురస్కారం


**నికోసియా :** ఇది యుద్ధ శకం కాదని భారత్–సైప్రస్ దేశాలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశాయి. అదేవిధంగా ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానకి సైప్రస్ దేశం మద్దతు ప్రకటించింది. పూర్తి సంఘీభావాన్ని ప్రకటించింది. మూడుదేశాల పర్యటన సందర్భంగా సోమవారం నాడు సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడ్స్‌తో సంభాషణలు జరిపారు. రెండు దేశాలమధ్య రక్షణ, భద్రత, వాణిజ్యం, టెక్నాలజీ, ఆరోగ్య సంరక్షణ, పునర్వినియోగ ఇంధనం, వాతావరణ న్యాయం వంటి అనేక అంశాలలో సహకారంపై కూడా విస్తారంగా చర్చించారు. మధ్య ప్రాచ్యం, యూరప్‌లలో యుద్ధ పరిణామాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ పరిణామాలు, రెండుదేశాల ద్వైపాక్షిక అనుబంధంపై చర్చలు జరిగాయి. ఇది యుద్ధశకం కాదని, శాంతి సాధనకు చర్చలద్వారా పరిష్కారాలు సాధించాలని తరువాయి 12లో

డ్రోన్లు, క్షిపణులతో ఇజ్రాయెల్‌పై


## విరుచుకుపడిన ఇరాన్

**8 మంది మృతి మరో 300 మంది గాయాలు**

- ఐదు ప్రాంతాలలో 370 క్షిపణులతో దాడులు
- పేలుళ్ళతో దద్దరిల్లిన ఇజ్రాయెల్ రాజధాని టెల్‌అవీవ్



**టెహ్రాన్ :** ఇజ్రాయెల్–ఇరాన్ దేశాలు నాలుగోరోజు సోమవారం కూడా పరస్పర దాడులు కొనసాగించాయి. యుద్ధం కొనసాగింది. జనావాసాల పై దాడులు జరిగాయి. తెల్లవారుజామున ఇరాన్ ఐదు ప్రాంతాలలో 370 క్షిపణులతో దాడులు చే సింది. వందలాది డ్రోన్లను ప్రయోగించింది. ఇరా న్ క్షిపణులు, డ్రోన్లు ప్రవాహంలా ఇజ్రాయెల్ అం తటా వెళ్ళిపడ్డాయి. దీంతో ఇజ్రాయెల్ రాజధాని టెల్‌అవీవ్ పేలుళ్ళతో దద్దరిల్లింది. శక్తిమంతమైన పేలుళ్ళు దేశంలో పలుచోట సంభవించాయి. చేసి న క్షిపణి దాడుల్లో ఎనిమిదిమంది మరణించారు. మరో 300 మంది గాయపడ్డారు. సెంట్రల్ ఇజ్రాయెల్, హైఫా ప్రాంతాలలో ఇరాన్ దాడులు చేసిం ది. ఎఫ్–35 ఫైటర్‌జెట్‌లను కూల్చివేసింది. పెతాహ్ తిక్వా, హైఫా, బ్నై బ్రాక్ తదితర ప్రాంతాల్లో ఇరాన్ క్షిపణులు దాడులు చేశాయి. ఇజ్రాయెల్ ఆరోగ్యశాఖ సమాచారం ప్రకారం దేశవ్యాప్తంగా జరిగిన ఇరాన్ దాడుల్లో 287 మంది ఆసుపత్రిపాలయ్యారు. రాజధాని టెల్ అవీవ్‌పై ఇరాన్ రెండు క్షిపణులను ప్రయోగించింది. టెల్‌అవీవ్‌లో చాలా జనసమ్మర్థంగా ఉండే ప్రాంతాలపైన, మెట్రో ప్రాంతాలపైన ఇరాన్ దాడులు చేసింది. ఇరాన్ కూడా ఒక ప్రకటన చేస్తూ, ఇజ్రాయెల్‌పై 100 క్షిపణులు ప్రయోగించామని, ఆ దేశాన్ని తుడిచిపెడతామని, అణువ్యవస్థలపై ప్రతీకార దాడులు చేస్తామని తెలిపింది.గడచిన శుక్రవారం నుండీ ఇప్పటివరకూ నాలుగు రోజులుగా ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో 224 మంది మరణించారని, 800 మంది గాయపడ్డారని ఇరాన్ ప్రకటించింది. మరోవైపు ఇజ్రాయెల్ ఒక ప్రకటన తరువాయి 12లో



# ప్రపంచం
WORLD NEWS


## బ్రిటన్ గూఢచారి సంస్థ ఎస్ఐఎస్ ప్రధానాధిపతి పదవిలో తొలి మహిళ



**లండన్ :** బ్రిటన్ గూఢచారిసంస్థ ప్రధానాధిపతిగా మొదటిసారి ఒక మహిళ నియమితులయ్యారు. 116 ఏళ్ళ చరిత్రలో ఒక మహిళను విదేశీ సమాచారాన్ని సేకరించేందుకు గూఢచారిసంస్థ అధిపతిగా నియమించడం ఇదే ప్రథమం. ఇప్పటివరకూ గూఢచారి అధిపతిగా ఉన్న సర్ రిచర్డ్ మూర్ నుండి బ్లైస్ మెట్రెవెలి ఎస్ఐఎస్ 18వ అధిపతిగా ఈ ఏడాది చివరిలోపు బాధ్యతలు స్వీకరిస్తారు. మెట్రెవెలి 1999లో సీక్రెట్ ఇంటిలిజెన్స్ సర్వీసెస్ (ఎస్ఐఎస్)లో చేరారు. ప్రస్తుతం ఆమె టెక్నాలజీ–ఇన్నొవేషన్ విభాగాలకు అధిపతిగా ఉన్నారు. ఎస్ఐఎస్ ప్రధానాధిపతిగా బాధ్యతలు స్వీకరించడం తనకెంతో గర్వకారణమని ఆమె వ్యాఖ్యానించారు. అమెరికా జాతీయ భద్రతను పటిష్టం చేసేందుకు ఎస్ఐఎస్ విదేశీ సమాచారాన్ని రహస్యంగా సేకరిస్తుంది.

# అణ్వాయుధాల పోటీ అంచున ప్రపంచం

## 'సిప్రి' ఇయర్ బుక్ నివేదిక





**స్టాక్‌హోం :** ప్రపంచం ఈనాడు అణ్వాయుధాల పోటీ అంచున నిలబడి ఉందని ''సిప్రి'' (స్టాక్‌హోం ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్) నివేదిక వెల్లడించింది. ప్రపంచంలో అణ్వాయుధ సామర్థ్యంగల తొమ్మిదిదేశాలు చాలా శక్తిసామర్థ్యాలున్న అణుబాంబులను తయారు చేస్తున్నాయనీ, వేలకిలోమీటర్లు ప్రయాణం చేయగల ఖండాతర క్షిపణులకు అణుశీర్షాలు అమర్చే సామర్థ్యం సమకూర్చుకున్నాయని నివేదిక పేర్కొంది. ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా పాలకులు ప్రవర్తిస్తున్నారని సిపి ఆందోళన వ్యక్తం చేసింది. 'సిప్రి' ఇయర్ బుక్‌లో సోమవారంనాడు ఈ నివేదిక వెలువడింది. తొమ్మిది అణ్వాయుధ దేశాలమధ్య సరికొత్త ఆయుధపోటీ ప్రారంభమైందని నివేదిక వెల్లడించింది. అమెరికా,రష్యా దేశాల వద్ద 90 శాతం అణ్వాయుధాలు ఉండగా మిగిలిన ఏడు దేశాలవద్దా 10 శాతం అణుసామర్థ్యం, అణ్వాయుధాలున్నాయని తెలిపింది. అమెరికా, రష్యాల వద్ద 1700 వంతున అణుశీర్షాలు ఉండగా, వాటివద్ద 4,521 నిల్వలున్నాయని తెలిపింది. ప్రచ్ఛన్నయుద్ధం ముగిసిన తర్వాత అమెరికా ఆధునీకరించిన 200 అణుశీర్షాలను గత ఏడాదిలో సిద్ధం చేసుకుందని పేర్కొంది. రష్యా కూడా తన గగనతల, సముద్రతల అణుపాటవాన్ని ఆధునీకరించుకుందని సిప్రి పేర్కొంది. ఉక్రేన్‌తో జరిగిన యుద్ధంలో రష్యా సంప్రదాయ అయుధాలనే ఉపయోగించిందని, తన కొత్త సిద్ధాంతం ప్రకారం అణ్వాయుధాల వినియోగాన్ని తగ్గించుకుందని అర్థం చేసుకోవచ్చునని భాష్యం చెప్పుకోవచ్చునని పేర్కొంది. అమెరికా, రష్యాదేశాలు కాలం చెల్లిన దాదాపు 1000 అణుశీర్షాలను క్రమంగా కనుమరుగు చేసినప్పటికీ ఎప్పటికప్పుడు ప్రపంచంలో కొత్త అణుశీర్షాల నిల్వలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అణు శీర్షాల నిల్వలను తగ్గించేందుకు, పరిమితం చేసేందుకు లేకుండా చేసేందుకు కొత్త ఒప్పందాలు జరగాల్సి ఉందని పేర్కొంది. ఈ కొత్త శకంలో అనేక కొత్త మార్పులు, అణుశీర్షాల వినియోగంలో మెరుగుదల చర్యలు కూడా వచ్చాయని పేర్కొంది. 1990వ దశకంలో ఉత్తర కొరియా, భారత్,పాకిస్థాన్ దేశాలు అణుసామర్థ్యాలను సమకూర్చుకున్నాయని తెలిపింది. చైనా దేశం తన ఉత్తరప్రాంతంలో ఉన్న ఎడారులలో, పర్వతశ్రేణులలో భూగర్భంలో 350 చోట్ల నిల్వలు చేసిందని సిప్రి నివేదిక పేర్కొంది. గడచిన ఏడాదికాలంలో కొత్తగా 100 వార్ హెడ్స్‌ను సిద్ధంచేసి నిల్వచేసిందని, దీంతో వీటిసంఖ్య 600కు చేరిందని పేర్కొంది. ఈ విస్తరణ కొనసాగుతున్నప్పటికీ, తాము ముందుగా అణ్వాయుధాలు ప్రయోగించకూడదన్న స్థిరమైన విధానాన్ని ఆ దేశం రూపొందించుకుందని కూడా సిప్రి నివేదిక పేర్కొంది. శాంతియుత పరిస్థితులు నెలకున్న ఈ కాలంలో చైనా–భారత్ రెండు దేశాలు అణ్వాయుధ శీర్షాలను మోహరించి నిల్వచేస్తున్నాయని తెలిపింది. భారతదేశం తన సంప్రదాయబద్ధమైన పాకిస్థాన్,చైనా శత్రుదేశాలకు వ్యతిరేకంగా ఖండాంతర, దీర్ఘశ్రేణి అణు క్షిపణి వ్యవస్థలను అభివృద్ధి చేస్తూ ఉండవచ్చునని పేర్కొంది. ఉత్తర కొరియావద్ద ఇప్పటికే యాభై బాంబులు ఉన్నాయని, మరో 40 బాంబులు తయారు చేయడానికి సరిపడినంత సామాగ్రి, ముడి పదార్థాలు ఆ దేశం వద్ద పోగుపడి ఉన్నాయని తెలిపింది. బ్రిటన్ దేశం కూడా తన వార్‌హెడ్స్ నిల్వలను 225 నుండి 265కు పెంచుకుందని నివేదిక పేర్కొంది. బ్రిటన్, ఫ్రాన్స్ రెండు దేశాలవద్దా కొత్త తరం అణు జలాంతర్గాములున్నాయని తెలిపింది. ఈ అన్ని దేశాల వద్ద 10 శాతం మేరకు అణ్వాయుధాలున్నాయని సిప్రి నివేదిక స్పష్టం చేసింది.

# 24 లోపు మా ముందుకు రండి

## హసీనాకు బంగ్లాదేశ్ ఐసిటి పబ్లిక్ నోటీస్



**ఢాకా :** పదవీచ్యుతురాలైన బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి షేక్ హసీనా, ఆమె మంత్రివర్గంలో హోంశాఖాధిపతి అసదుజ్జామన్ ఖాన్‌లకు రెండు పత్రికలలో బహిరంగ నోటీసులు జారీ కానున్నాయి. ఈ ఇద్దరు నాయకులు జూన్ 24వ తేదీ లోపు బంగ్లాదేశ్‌కు చెందిన ఇంటర్నేషనల్ క్రైమ్ ట్రిబ్యునల్ (ఐసిటి) ఎదుట హాజరుకావాలని కోరుతూ రెండు పత్రికలలో నోటీసులు ప్రచురించాలని సంబంధిత దర్యాప్తు అధికారులకు ఐసిటి సోమవారంనాడు ఆదేశాలు జారీ చేసింది. గత ఏడాది జులైనెలలో మానవత్వాన్ని ఉల్లంఘించి నేరాలకు పాల్పడినందుకుగాను వారిపై అరెస్టు వారెంట్లు జారీ అయ్యాయి. అరెస్టు చేసేందుకు యత్నించామని, ఎక్కడ వెతికినా వారు కనిపించలేదని దర్యాప్తు అధికారులు ఐసిటికి తెలియజేశారు. దీంతో పత్రికల్లో బహిరంగ నోటీసు జారీ చేయాలని ఐసిటి ఆదేశించింది.

## ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా..

# లక్షన్నరమంది డచ్ ప్రజల నిరసన ప్రదర్శన



**ద హేగ్ :** ఇజ్రాయెల్ యుద్ధోన్మాద చర్యలకు వ్యతిరేకంగా డచ్ ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసన ప్రదర్శనలు చేశారు. దాదాపు 1,50,000 మంది ఈ ప్రదర్శనలో పాల్గొన్నారని మీడియా అంచనావేసింది. నెదర్లాండ్స్ దేశ చరిత్రలో ఇటీవలి చరిత్రలో ఎన్నడూలేని రీతిలో భారీస్థాయిలో ఈ నిరసన ప్రదర్శన జరిగింది. ద హేగ్‌లో ఎర్రటి దుస్తులు ధరించి భారీ ప్రదర్శన జరిపారు. ఇజ్రాయెల్ విషయంలో, గాజా ప్రజలపట్ల డచ్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. గడచిన మే నెలలో కూడా ఒక భారీ ప్రదర్శన జరిగింది. ఐదుకిలోమీటర్ల దూరం ప్రదర్శకులు ప్రదర్శన చేశారు. గాజాలో దాడులను ఆపడంలో నెదర్లాండ్స్ ప్రభుత్వం తగినవిధంగా క్రియాత్మక చర్యలు తీసుకోలేకపోయిందని వారు నిరసన తెలియజేశారు. మానవ హక్కుల సంఘాలు, సహాయ ఏజన్సీలు, ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్, సేవ్ ద చిల్డ్రన్ అండ్ డాక్టర్స్ విత్‌ఔట్ బోర్డర్స్ వంటి అనేక సంస్థలు సంయుక్తంగా ఈ భారీ ప్రదర్శన నిర్వహించాయి.

**ప్రపంచ నాయకులకు ఐక్యరాజ్యసమితి విజ్ఞప్తి ...**

ఇదిలా ఉండగా గాజాలో సహాయ కేంద్రాలవద్ద కాల్పుల్లో మరో 20 మంది మరణించారు. ఆహారంకోసం వెంపర్లాడే ప్రజలపై నిర్దాక్షిణ్యంగా కాల్పులు జరిపి చంపడాన్ని యావత్ ప్రపంచం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ఈ నేపథ్యంలో ప్రపంచదేశాల నాయకులకు ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల హైకమీషనర్ వోల్కర్ టర్క్ సోమవారంనాడు ఒక విజ్ఞప్తి చేస్తూ, ఇజ్రాయెల్‌పై తీవ్ర ఒత్తిడి తీసుకురావాలని, ఈ అమానుషాలను ఆపాలని కోరారు. దాదాపు ప్రతిరోజూ ఇజ్రాయెల్ చేస్తున్న దురాగతాలపై వోల్కర్ టర్క్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రకటనలు విడుదల చేస్తూనే ఉన్నారు. ఇజ్రాయెల్ అనుసరిస్తున్న యుద్ధరీతులు చాలా అమానుషంగా ఉన్నాయని ఆయన తప్పుపట్టారు. దీనివల్ల గాజాలో ప్రజలు ఊహించనిరీతిలో ఘోరమైన కష్టాలు అనుభవిస్తున్నారని చెప్పారు.

# ఎన్‌పిటి నుండి వైదొలగేందుకు బిల్లు సిద్ధం చేస్తున్న ఇరాన్ పార్లమెంటు



**టెహ్రాన్ :** ఎన్‌పిటి (అణ్వస్త్రవ్యాప్తి ఒప్పందం) నుండి వైదొలగేందుకు వీలుగా ఇరాన్ పార్లమెంటులో ఒక తీర్మానం చేసేందుకు ఖమేనీ ప్రభుత్వం ఒక బిల్లును సిద్ధం చేస్తున్నది. ఇరాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ సోమవారంనాడు ఈ మేరకు ఒక ప్రకటన చేసింది. అదేసమయంలో అణ్వాయుధాల అభివృద్ధిని వ్యతిరేకించే తమ దేశ వైఖరిని పునరుద్ఘాటించింది. ''ఇటీవల జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో తమ ప్రభుత్వం ఈ దిశగా తగిన నిర్ణయం తీసుకుంటుంది, ఒక బిల్లును పార్లమెంటు తయారు చేస్తోంది, దీనిపై తర్వాతి దశలో సమన్వయపూర్వక చర్యలు తీసుకుంటాం'' అని ఇరాన్ విదేశాంగమంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి ఎస్మాయిల్ బఘైలా సోమవారం మీడియాతో చెప్పారు. ఎన్‌పిటి నుండి ఇరాన్ వైదొలగే అవకాశం ఉందని అన్నారు. 1970వ దశకంలోనే ఇరాన్ ఎన్‌పిటిని ఆమోదించింది.ఈ ఒప్పందంపై సంతకంచేస్తే అంతర్జాతీయ అణుశక్తి నిఘా సంస్థ (ఐఎఇఎ) పరిధిలోకి దేశాలు వస్తాయి. దీనికి ప్రతిగా పౌరుల ప్రయోజనాలకోసం, శాంతియుత అవసరాలు తీర్చడానికి అణుశక్తిని పొందడానికి తద్వారా ఐఎఇఎ తనిఖీలను సమ్మతించడానికి ఒప్పందంలో నిబంధనలు ఉంటాయి. కానీ ఇరాన్‌దేశం ఎన్‌పిటిని ఉల్లంఘించి అణ్వాయుధాల తయారీకి వీలుగా యురేనియంను శుద్ధిచేస్తోందని ఆరోపించింది. తనిఖీలకు సహకరించలేదని పేర్కొంది. అణ్వాయుధాలను నిరోధించడానికి తన బాధ్యతలు నిర్వర్తించలేదని ఐఎఇఎ గవర్నింగ్ విభాగం ఈనెల 11,12 తేదీలలో ఒక తీర్మానం చేసింది. ఇజ్రాయెల్ కూడా తమదేశం ఇరాన్ అణ్వాయుధాలకు బలికాదల్చుకోలేదని పలుసార్లు ప్రకటించింది. అమెరికాతో మస్కట్‌లో ఆరోవిడత చర్యలకు సిద్ధపడినట్లు ఇరాన్ ప్రకటించిన మరునాడే ఇజ్రాయెల్ జూన్ 13వ తేదీన ఇరాన్‌పై మెరుపుదాడులు చేసింది. ఈ దాడులవెనుక సూత్రధారి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంపేనని గట్టిగా విశ్వసిస్తున్న ఇరాన్ ప్రభుత్వం ఇక అణుఒప్పంద చర్యలు రద్దైనట్లు ప్రకటించింది. నాలుగు రోజులుగా ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య ఉద్ధృత దాడులు జరుగుతున్న తరుణంలో ఎన్‌పిటిపై ఇరాన్ నుండి ఈ ప్రకటన వెలువడింది.

భూగోళంపై అణ్వాయుధాల వ్యాప్తిని అరికట్టేందుకు వీలుగా ఈ ఎన్‌పిటి ఒప్పందం అమలులోకి తెచ్చారు.

## జనగణన పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

వెసులుబాటునూ కల్పిస్తున్నారు. డేటా భద్రత కోసం కఠినమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. సమాచారణ సేకరణ, బదిలీ, స్టోరేజీని అత్యంత కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు పేర్కొంది. సెక్షన్ 3, జనగణన చట్టం, 1948 ప్రకారం జనకులగణనను చేపట్టనున్నట్టు వివరించింది.

### 16 ఏళ్ల తర్వాత..

దేశంలో జనగణనను పదేండ్లకోసారి నిర్వహిస్తారు. చివరిసారిగా 2011లో ఈ ప్రక్రియను చేపట్టారు. రెండు విడుతల్లో ఈ ప్రక్రియ జరిగింది. వాస్తవానికి 2021లోనే జన గణనను నిర్వహించాలి. అయితే, కొవిడ్ కారణంగా ఈ ప్రక్రియ వాయిదా పడింది. అయితే, ఇప్పుడు 16 ఏండ్ల తర్వాత తొలిసారిగా జనాభా గణనను నిర్వహించనున్నారు. దీంతో పాటు తొలిసారిగా కులగణనను కూడా చేపట్టనున్నారు. దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటే కులగణనను కూడా చేపట్టనున్నట్టు గత నెలలో కేంద్రం వెల్లడించడం తెలిసిందే. కాగా జనాభా లెక్కల వివరాల నమోదుకు సంబంధించి ఇప్పటికే 30కి పైగా ప్రశ్నలను సిద్ధం చేసినట్టు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. అందులో ఓ కొత్త ప్రశ్న కూడా ఉంది. అదే ఈ జనగణన ప్రత్యేకత. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదివారం కేంద్ర హోం కార్యదర్శి గోవింద్ మోహన్, రిజిస్ట్రార్ జనరల్, భారత జనాభా గణన కమిషనర్ మృతుంజయ్ కుమార్ నారాయణ్, ఇతర సీనియర్ అధికారులతో జనాభా గణనకు సన్నాహాలను సమీక్షించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 246 ప్రకారం, జనాభా గణన అనేది ఏడవ షెడ్యూల్‌లోని కేంద్ర జాబితాలో 69వ అంశంగా జాబితా చేయబడింది. జనాభా గణన అనేది సమాజంలోని ప్రతి వర్గం నుండి డేటా సేకరణకు, దశాబ్ద కార్యకలాపాలకు ప్రాథమిక మూలం. రానున్న జనాభా గణనలో, కుల గణన కూడా జరుగుతుంది, స్వాతంత్ర్యం తర్వాత చేపట్టే తొలి ప్రక్రియ ఇది. చివరి సమగ్ర కుల ఆధారిత గణనను బ్రిటిష్ వారు 1881–1931 మధ్య నిర్వహించారు. స్వాతంత్ర్యం తర్వాత నిర్వహించిన అన్ని జనాభా గణన కార్యకలాపాల నుండి కులాన్ని మినహాయించారు. ఏప్రిల్ 30న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ రాబోయే జనాభా లెక్కింపులో కుల గణనను చేర్చాలని నిర్ణయం తీసుకుంది. 'ఈ పరిస్థితులన్నింటినీ పరిగణనలోకి తీసుకుని, మన సామాజిక నిర్మాణం రాజకీయ ఒత్తిడికి గురికాకుండా చూసుకోవడానికి, కుల గణనను ప్రత్యేక సర్వేగా నిర్వహించడానికి బదులుగా ప్రధాన జనాభా లెక్కింపులో చేర్చాలని నిర్ణయించారు' అని ఒక అధికారిక ప్రకటన పేర్కొంది. 2010లో, అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ లోక్‌సభకు కుల గణన అంశాన్ని మంత్రివర్గంలో పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ అంశంపై చర్చించడానికి మంత్రుల బృందం ఏర్పడింది, మెజారిటీ రాజకీయ పార్టీలు కులగణన నిర్వహించాలని సిఫార్సు చేశాయి. అయితే, గత కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం సామాజిక, ఆర్థిక కుల గణన (ఎస్ఇసిసి) అని పిలువబడే కుల గణనకు బదులుగా సర్వేను ఎంచుకుంది. 2011లో యుపిఎ ప్రభుత్వంలో నిర్వహించిన ఎస్ఇసిసి కుల డేటాను సేకరించింది కానీ దానిని పూర్తిగా ప్రచురించలేదు, ఉపయోగించుకోలేదు. గతంలో బిహార్, ఇటీవల తెలంగాణ రాష్ట్రాలు కుల సర్వేలను నిర్వహించాయి. కొన్ని రాష్ట్రాలు కులాలను లెక్కించడానికి సర్వేలు నిర్వహించినప్పటికీ, ఈ సర్వేలు పారదర్శకత, ఉద్దేశ్యంలో వైవిధ్యంగా ఉన్నాయి. రెండు దశల జనాభా గణన గృహజాబితా ఆపరేషన్ (హెచ్ఎల్ఓ) మొదటి దశతో ప్రారంభమవుతుంది. అందులో ప్రతి ఇంటి గృహ పరిస్థితులు, ఆస్తులు, సౌకర్యాలు సేకరిస్తారు. దీని తరువాత రెండవ దశ జనాభా గణన జరుగుతుంది. అందులో ప్రతి ఇంటిలోని ప్రతి వ్యక్తి, జనాభా, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, ఇతర వివరాలను సేకరిస్తారు. సేకరణ, ప్రసారం, నిల్వ సమయంలో డేటా భద్రతను నిర్ధారించడానికి చాలా కఠినమైన డేటా భద్రతా చర్యలు అమలులో ఉండనున్నాయి.

2011జనాభా లెక్కల ప్రకారం దేశ జనాభా 1,210.19 మిలియన్లుగా ఉంది. అందులో 623.72 మిలియన్లు (51.54 శాతం) పురుషులు, 586.46 మిలియన్లు (48.46 శాతం) మహిళలు ఉన్నారు. 2021 సంవత్సరానికి జనాభా లెక్కింపు కోసం సన్నాహాలు జరిగాయి. కొన్ని రాష్ట్రాలు, యుటిలలో ఫీల్డ్ వర్క్ ఏప్రిల్ 1, 2020 నుండి ప్రారంభించాలని నిర్ణయించారు. దేశవ్యాప్తంగా కొవిడ్ మహమ్మారి వ్యాప్తి కారణంగా జనాభా లెక్కింపు పని వాయిదా పడింది.

2021 జనాభా లెక్కింపు జాతీయ జనాభా రిజిస్టర్ (ఎన్‌పిఆర్)ను కూడా నవీకరించాలని ప్రణాళిక వేసింది. కానీ 2027 ప్రక్రియ కోసం జారీ చేసిన నోటిఫికేషన్ అది జరుగుతుందో లేదో స్పష్టం చేయలేదు.

## గిరిజనుల దాడి

(మొదటి పేజీ తరువాయి)

పలుమార్లు అక్రమంగా అటవీ శాఖ అధికారులు హెచ్చరికలు చేసి గుడిసెలను తొలగించిన తిరిగి గుడిసెలు నిర్మిస్తూ అక్కడే ఉంటున్నారు. ఈ క్రమంలోనే అక్రమంగా అటవీ ప్రాంతంలో గుడిసెలు వేసిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించి గుడిసెలను తొలగించే ప్రయత్నంలో సోమవారం ఉదయం అటవీ శాఖ అధికారులపై గుడిసెలు వేసిన గిరిజనులు తిరగబడగా తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలోనే గుడిసెలు వేసిన గిరిజనులు అటవీ శాఖ అధికారులపై కారం పొడి చల్లుతూ కర్రలతో దాడులకు దిగారు. ప్రాణభయంతో అటవీ శాఖ అధికారులు పరుగులు తీయగా ఇదే క్రమం లో గుడిసెలు కూల్చి వేయడానికి జెసిబి వాహనం పై దాడి చేయగా అద్దాలు పగిలిపోయాయి. డ్రైవర్‌పై కత్తితో దాడి చేయగా డ్రైవర్‌కు గాయాలు అయినట్లు సమాచారం. పరిస్థితి విషమించడంతో వెంకటాపురం, ఏటూరునాగారం, మంగపేట, తా డ్వాయి, కన్నాయిగూడెం పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఘర్షణను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే జరిగిన ఘటనపై అటవీశాఖ అధికారులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అలాగే అటవీ శాఖ పరిధిలో అక్రమంగా రిజర్వ్ ఫారెస్టులో గుడిసెలు వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అటవీశాఖ అధికారులు తెలుపుతున్నారు. జరిగిన ఘటనపై నార్త్ రేంజ్ డిప్యూటీ రేంజ్ అధికారి ఏండి అప్సర్ ఉన్నిసాను వివరణగా కోరగా అక్రమంగా అటవీ ప్రాంతంలో గుడిసెలు వేసిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించి గుడిసెలు తొలగించే ప్రయత్నం చేశామని, ఈ క్రమంలోనే గుడిసెలు వేసిన గిరిజనులు మాపై కర్రలు, కారం పొడితో దాడికి దిగారని, పరిస్థితి చేయి దాటి పోయింది. జెసిబి డ్రైవర్ అల్లం రమేష్‌కు గాయాలయ్యాయి. పోలీసుల సాయంతో అక్కడి నుండి ప్రాణాలతో బయట పడ్డామని తెలిపారు.

## అధికారులతో కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

కళాశాలలకు అవసరమైన వైద్య పరికరాలు, ఖాళీల భర్తీసమగ్రమైన అంశాలను కూడా పొందుపర్చాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల చేయాల్సిన నిధులను వెంటనే విడుదల చేస్తామని సిఎం అన్నారు. కేంద్ర ఆరోగ్యశాఖ నుంచి నిధులు, అనుమతులకు సంబంధించిన అంశాలు ఉంటే వెంటనే తెలియజేయాలని, ఆ అంశాలను కేంద్రమంత్రి నడ్డా, ఆ శాఖ అధికారులను సంప్రదించి, వాటిని పరిష్కరిస్తామని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

### నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ భాష నేర్పించాలి

నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ (జపాన్ భాష) ను ఒక ఆప్షన్‌లాగ నేర్పించాలని సిఎం రేవంత్ రెడ్డి సూచించారు. జపాన్‌లో తెలంగాణ నర్సింగ్ సిబ్బందికి డిమాండ్ ఉన్నదని, భాష విషయంలో విషయంలో తెలంగాణ రాష్ట్రానికి మద్దతు ఇవ్వడానికి జపాన్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. ఆసుపత్రులకు వచ్చే రోగులు, వారిని పరీక్షించే వైద్యులు, ఆసుపత్రుల సమయాల పర్యవేక్షణకు ఒక యాప్‌ను వినియోగించే అంశంపై అధ్యయనం చేయాలని అధికారులకు సిఎం సూచించారు. విద్యా, వైద్య రంగాలు ఎంతో కీలకమని, ప్రతి నెలా మూడో వారంలో ఈ రెండు శాఖలపై సమీక్ష నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

సమీక్ష సమావేశంలో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జోడ్ చొంగ్తూ, వైద్యారోగ్య శాఖ డైరెక్టరేట్ డాక్టర్ నరేందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.1.01 లక్షల కోట్లు



(మొదటి పేజీ తరువాయి)

ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పదవులు అనుభవించినవాళ్లు, పదేళ్లు అధికారంలో ఉండి ఏమీ చేయనివారు ఇప్పుడు వీధివీధినా నాటకాలకు బయలుదేరారని ఆయన వ్యాఖ్యానించారు. ఎవరు ఎన్నిధర్నాలు చేసినా, బట్టలు చించుకున్నా పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని సిఎం ప్రకటించారు. పదేళ్లలో రూ.8.20 లక్షల కోట్ల అప్పు నెత్తిపై మోపి నడుం వంగిపోయే పరిస్థితి తెచ్చారన్నారు. అప్పులు మననెత్తిపై పెట్టి నేడు మనపైనే విమర్శలు చేస్తున్నారన్నారు. ఒక్కొక్కటిగా సరిదిద్దుకుంటూ ముందుకు వెళుతున్నామని, ఎన్ని ఇబ్బందులు ఉన్నా రైతులకు 9రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతు భరోసా అందిస్తామన్నారు. ఆనాటి ప్రభుత్వం వరి వేసుకుంటే ఉరే అని చెప్పిందని, వరి వేయండి చివరి గింజ వరకు కొనే బాధ్యత తమదని నేటి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చెబుతుందన్నారు. పేదలకు సన్న బియ్యం ఇచ్చేందుకు రైతులను సన్న వడ్లు పండించేందుకు ప్రోత్సహించామని, సన్న వడ్లకు రూ.500 బోనస్ ప్రకటించి రాష్ట్రంలో 60శాతం సన్నవడ్లు పండించేలా చర్య లు తీసుకున్నామన్నారు. రైతులు సన్న వడ్లు పం డించడం వల్లనే నేడు పేదలకు ప్రభుత్వం సన్నంబియ్యం అందించగలుగుతున్నదన్నారు. వరి పండించడంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని, రైతుల కళ్లల్లో ఆనందం చూస్తున్నామని, తెలంగాణ ముఖ్యమంత్రిగా తన కు ఇంతకంటే ఇంకేం కావాలన్నారు. ఏడాదిలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేసిన ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదన్నారు. రైతుల భవిష్యత్ బా గుంటేనే ప్రభుత్వానికి ఆనందమని, ఆదిశగా రైతులను తీర్చిదిద్దడమే తమ కర్తవ్యమన్నారు. రైతులకు సోలార్ పంపుసెట్లతో ప్రయోజనం, వాణిజ్య పంటలు, ఇతర పంటలపై కలెక్టర్లు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని సిఎస్‌ను సిఎం ఆదేశించారు. రైతులు పంట మార్పిడి చేయాలన్నారు. భూమి రైతుకు ఆత్మగౌరవమని, రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

### 9 రోజుల్లోనే రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు : డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రానున్న తొమ్మిది రోజుల వ్యవధిలోనే రాష్ట్రంలో సాగులో ఉన్న 1.49 కోట్లకు పైగా ఎకరాలకు ఎకరాకు రూ.12 వేల చొప్పున రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ అవుతాయన్నారు. ఎన్ని ఎకరాలు సాగు చేస్తే ఆ మొత్తం ఎకరాలకు రైతు భరోసా నిధులు జమ చేయనున్నామని, ఎలాంటి పరిమితి లేదని ప్రకటించారు. రాష్ట్ర చరిత్రలో ఇది ఒక చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. భూమిలేని నిరుపేదలు, వ్యవసాయ కూలీలుగా ఉంటూ రైతుల పక్షాన నిలబడుతున్న పేదల కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద రూ.12 వేల చొప్పున ప్రజా ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రూపాయి, రూపాయి పోగుచేసి రైతులు, ప్రజలకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. రైతుల కోసం ప్రజా ప్రభుత్వం ప్రతి ఏటా రూ.70 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో మొత్తం రూ.3.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తుందని డిప్యూటీ సిఎం ప్రకటించారు. రైతులకు వెన్నుదన్నుగా నిలిచేందుకు రాష్ట్రంలోని 29 లక్షల పంపుసెట్లకు ఉచితంగా 24 గంటల కరెంటు సరఫరాకు రూ.16,691 కోట్లను రైతుల తరపున ఆర్థిక శాఖ నుంచి విద్యుత్ శాఖకు చెల్లిస్తున్నదని తెలిపారు. నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు రూ.11 వేల కోట్లు ఖర్చు చేసినట్టు తెలిపారు.

### రైతును రాజును చేయాలన్నదే ప్రభుత్వం సకల్పం : మంత్రి తుమ్మల

రైతును రాజును చేయాలని సకల్పంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కేవలం ఏడాదిన్నర కాలంలో రైతుల కోసం రూ.70 వేల కోట్లు ఖర్చుచేసిన ఘన చరిత్ర ఈ దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ఎన్ని కష్టాలు ఇబ్బందులు ఉన్నా రైతులను అదుకోవాలని సకల్పంతో ప్రభుత్వం ఒకే పంట కాలంలో 25 లక్షల మంది రైతులకు రూ.21వేల కోట్ల రుణాలను మాఫీ చేసిందన్నారు. గత ప్రభుత్వం ఎగవేసిన రైతుబంధు రూ.7625 కోట్లను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతులకు చెల్లించి ఆదుకుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అండతో భారతదేశం చరిత్రలో ధాన్యం పట్టించడంలో రికార్డు సాధించిందన్నారు. ఈ ఏడాది పంట సాగు మొదలైన నేపథ్యంలో పెట్టుబడి కోసం రైతులు ఏలాంటి ఇబ్బందులు పడకూడదని, రైతు భరోసాను విడుదల చేస్తున్నామని తెలిపారు.

## ప్రశ్నల వర్షం

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నల వర్షం కురిపించారు. సాయంత్రం ఆరు గంటలకు విచారణ పూర్తి కావడంతో కెటిఆర్ ఆయన ఇద్దరు న్యాయవాదులు ఎసిబి కార్యాలయం నుంచి వెళ్లిపోయా రు. అవసరమైతే మరోసారి విచారణకు పిలుస్తామని ఎసిబి అధికారులు తెలిపారు. కాగా విశ్వసనీయ సమాచారం ప్రకారం మంత్రి హోదాలో కేవ లం రేసు ఆగకూడదు అనే ఉద్దేశంతో డబ్బు బదిలీ చేయమని హెచ్ఎండిఎను ఆదేశించానని కెటిఆర్ చెప్పినట్లు సమాచారం. అంతే తప్ప విదేశీ కరెన్సీ లో పంపాలా లేక ఇండియన్ కరెన్సీలో పంపాలా అనే టెక్నికల్ అంశాలను అధికారులు చూసుకుంటారని అన్నట్లు తెలిసింది. నగదు బదిలీలో టెక్నికల్‌గా ఏవో చిన్న పొరపాట్లు జరిగాయని ఆర్‌బిఐ సూచిస్తే దానికి సంబంధించిన ఫైన్ కుడా ప్రభుత్వం కట్టిందన్నారు

### 'ఫార్ములా ' కేసు ఒక డైలీ సీరియల్ : కెటిఆర్

ఫార్ములా ఇ–కార్ రేసు ఒక డైలీ సీరియల్ తరహా మారిందని, ఒక రోజు పిలుచుడు, తొమ్మిది గంటలు కూర్చొబెట్టి, ఛాయ్ తాగించి, ఏం చేయాలో తెలియక వారు (అధికారులు ) అడిగిందే అడుగుతున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు అన్నారు. ఫార్ములా ఇ–కార్ రేసు కేసులో సోమవారం ఎసిబి విచారణ ముగిసిన తర్వాత కెటిఆర్ తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ 'ఫార్ములా ఇ–కార్ రేసు'రెండవ సంవత్సరం కూడా ఇక్కడే (హైదరాబాద్) ఉండాలనే ఉద్దేశంతోనే గతంలో తాము ప్రభుత్వపరంగా విధానపరమైన నిర్ణయం తీసుకున్నామని, ఇందులో కొంత డబ్బులు చెల్లించామని, ఇందులో ఒక్క పైసా అవినీతి జరగలేదని, ఇడికెల్లి పైసా అక్కడికి పోయిందని, ఇందులో అవినీతి ఎక్కడున్నదని తాను అవినీతి అధికారులను అడిగితే సమాధానం లేదని,' మెమ్మెమే..బెబ్బెబ్బే' అని, ఏమంటే ఫైల్ ఇటు పోయిందా? అటు పోయిందా?, ఏడమ చేతి నుంచా? కూడి చేతి నుంచి డబ్బులు ఇచ్చావా?, అనే పనికి మాలిన ప్రశ్నలు తప్ప, చిట్టి నాయుడు రాసి ఇచ్చిన పనికి మాలిన ప్రశ్నలు తప్ప, ఏమీ విషయం లేదని కెటిఆర్ వివరించారు. ఈ నోటీసులన్నీ పాత చింతకాయ పచ్చడి అని, దీనిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని, దీనిపైన ఆందోళన పడాల్సిన అవసరం లేదనిఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. ఒక వేళ పెడితే ఒక 15 రోజులు జైలులో పెట్టి, పైశాచిక ఆనందం పొందుదు తప్ప మరోటి లేదన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను ఫుడ్‌బాలు ఆడి, ఎన్నికల్లో కాంగ్రెస్‌ను చిత్తు చిత్తుగా ఓడించాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. ఈ నెల 21న కాళేశ్వరం ప్రారంభించి ఆరేళ్లు అవుతున్న సందర్భంగా కాళేశ్వరం గొప్పతనం ప్రజలకు వివరించాలని తెలిపారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## ఫార్ములా వన్ ఇ కార్ రేసు కేసులో
## అరవింద్ కుమార్ మిస్సింగ్ : చామల



ప్రజాపక్షం/హైదరాబాద్ : ఫార్ములా వన్ ఈ కార్ రేస్ కేసులో నిందితుడైన ఐఎఎస్ అధికారి అరవింద్‌కుమార్ కనపడడం లేదని కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫార్ములా వన్ రేసు కేసులో అరవింద్ కుమార్ కీలకమైన వ్యక్తి అని, ఆయన ఎక్కడున్నారో కూడా ఎవరికి తెలియని పరిస్థితి ఉందన్నారు. కేసులో నిందితుడైన అసలు వ్యక్తి అరవింద్ కుమార్ లేనందున తనకు ఏమీ కాదని మాజీ మంత్రి కెటిఆర్ అనుకుంటున్నారన్నారు. గతంలో కెటిఆర్ మిత్రుడు కేదార్ విదేశాల్లో చనిపోయారని, కెటిఆర్ ప్లాన్‌తోనే ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితునిగా ఉన్న ప్రభాకర్‌రావు అమెరికా వెళ్లి దాక్కున్నాడన్నారు. జైలుకు వెళ్తే సిఎం అవుతారనే ట్రెండ్‌ను కెటిఆర్ బలంగా నమ్ముతున్నారని కెటిఆర్ తన సన్నిహితుల దగ్గర చెబుతున్నాడని పేర్కొన్నారు.

## ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్ధిదారులకు
# అసంపూర్తి 'డబుల్ బెడ్ రూమ్' కేటాయింపు

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



ప్రజాపక్షం/హైదరాబాద్: ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్ధిదారులకు అసంపూర్తిగా ఉన్న 'డబుల్ బెడ్ రూమ్' ఇండ్లను కేటాయిస్తున్నామని గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మొండి గోడలతో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేయడానికి, కాంట్రాక్టర్ ముందుకు రాకపోతే, లబ్ధిదారులే ఆ ఇండ్లను పూర్తి చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 5లక్షల ఆర్థిక సహాయం అందిస్తుందని వివరించారు. ప్రస్తుత కంట్రాక్టర్ మోడ్ నుంచి లబ్ధిదారులు నేతృత్వంలోని నిర్మాణం (బిఎల్‌సి) మోడ్‌లో పనులను పూర్తి చేయాలని నిర్ణయించామన్నారు.

హైదరాబాద్‌లోని సచివాలయంలో సోమవారం 'ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, మౌలిక వసతుల' అంశంపైన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు నిలువ నీడను కల్పించడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యమని, కానీ తొమ్మిదిన్నర సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని ఏలిన గత పాలకులు ఈ కర్తవ్యాన్ని విస్మరించారని ఆరోపించారు. రాష్ట్రంలో అవసరమైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని చేసిన వాగ్దానాన్ని గత ప్రభుత్వం గాలికి వదిలేసిందని మండిపడ్డారు. గత ప్రభుత్వ పదేళ్ల కాలంలో 60 వేల ఇండ్లను మాత్రమే అరకొరగా పూర్తి చేశారని, తాగునీరు, సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ వంటి కనీస సదుపాయాలను కూడా విస్మరించారని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మౌలిక వసతులను కల్పించడంతో పాటు అసంపూర్తిగా ఉన్న 1.61 లక్షల ఇండ్లను రూ.640 కోట్లతో పూర్తిచేసి 98 వేల మంది లబ్ధిదారులకు కేటాయించామని వివరించారు.

మరో 69 వేల ఇండ్లు అసంపూర్తిగా వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని, వీటిని బి ఎల్ సి మోడ్‌లో పూర్తిచేస్తామన్నారు. ఇందుకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, వారికి కేటాయించాలని, ఈ ప్రక్రియను వీలైనంత త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

**2.65 లక్షల ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరు పత్రాలు**

ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా రూ. 22,500 కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని, దీనికి సంబంధించి ఇప్పటి వరకు 2.65లక్షల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఇప్పటివరకు 71వేల ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని, దాదాపు మూడువేల ఇండ్లకు గోడలు, స్లాబుల వరకు పూర్తయ్యాయని వివరించారు.

# న్యాయ పోరాటానికి ప్రతీక సిపిఐ

అప్పుడు పెట్టి చాకిరీకి వ్యతిరేకంగా.. ఇప్పుడు కార్మికుల పక్షాన...

### రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఐ నాలుగవ మహాసభలో కూనంనేని సాంబశివరావు, చాడ వెంకట్ రెడ్డి



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి: త్యాగం, న్యాయ పోరాటం అంటే గుర్తొచ్చేది కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఐ మహాసభలను సోమవారం నిర్వహించారు. ఈ మహాసభలకు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి లహరి గ్రాండ్ వరకు ర్యాలీతో తరలి వచ్చి అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి, చాడ వెంకట్ రెడ్డి, కూనంనేని సాంబశివరావు చేతులమీదుగా జెండాను ఆవిష్కరించారు. అనంతరం కె.వి అనసూయ మంద అనిల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మహాసభలను ఉద్దేశించి కూనంనేని, చాడ వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణులు మాట్లాడారు. అప్పుడు పెట్టి చాకిరికి వ్యతిరేకంగా దున్నే వాడికే భూమి కావాలని, ఇప్పుడు కార్మికుల పక్షాన వేతనాలు పెంచాలని పోరాటం చేస్తుంది కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. సంపద అనేది సమంగా పంపిణీ కావడం లేదని పదిమంది చేతుల్లో 60 శాతం సంపద ఉంటే, 140 కోట్ల జనాల్లో ఉన్నది 10 శాతం సంపదనే అన్నా రు. ఆ రోజుల్లో భూస్వాముల చేతుల సంపద కనబడేదని ఈ రోజుల్లో అదాని, అంబానీ లాంటి నయా కార్పొరేట్ సంస్థలలో సంపద వెలుతోందని మండిపడ్డా రు. ఈనాడు కూడా ఆ వెట్టి చాకిరి గ్రామ పంచాయతీ కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, మధ్యాహ్నం భోజన కార్మికులు, ఆయాలు, ఆశా వర్కర్లు రూపంలో చట్టబద్ధంగా అతి తక్కువ వేతనాలు చెల్లిస్తూ వెట్టి చాకిరి చేపించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్ల జిల్లాలో ఉద్యమాల గడ్డ బివై నగర్ లాంటి ఉద్యమాలు అనేక మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చిన చరిత్ర తెలంగాణ సాయుధ పోరాటానికి ఉందన్నారు. గాలిపెల్లి గ్రామానికి చెందిన ముద్దుబిడ్డ బద్దం ఎల్లారెడ్డి సాయుధ పోరాటాన్ని నడిపాడనీ, సింగిరెడ్డి భూపతిరెడ్డి లాంటి కరుడుగట్టిన కమ్యూనిస్టు యోధులు మాందాపూర్ గుట్టలో ఆనాటి నైజాం సర్కార్‌కు వ్యతిరేకంగా పోరాడి అమరులయ్యారని అన్నారు.

కమ్యూనిస్టు పార్టీ సాంప్రదాయం ప్రకారంగా ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి గ్రామ, మండల జిల్లా రాష్ట్ర మహాసభలు జరుపుకుంటామని తెలిపారు. తెలంగాణ గడ్డపై బిజెపి లాంటి కరుడుగట్టిన పార్టీలను అడుగుపెట్టనీయకుండా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వీలైన మేరకు జడ్పిటిసి ఎంపిటిసికి పోటీ చేయాలని దానికి ఇప్పటినుంచే బలంగా ఉన్న ప్రాంతాలను సెలెక్ట్ చేయాలని ప్రజాతంత్ర వామపక్ష లౌకికవాదులతో సైతం కలిసి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మర్రి వెంకటస్వామి, స్వామి, కడారి రాములు, పంతం రవి, మీసం లక్ష్మణ్, అనసూయ పంతం రవి, బొంపల్లి భూమిరెడ్డి, మంద పవన్, బుస వేణు, రాజశేఖర్, మంద సుదర్శన్, లక్ష్మణ్ అజ్జ వేణు తదితరులు పాల్గొన్నారు.

## కగార్ ఆపరేషన్‌కు వ్యతిరేకంగా ఇందిరా పార్క్ వద్ద
# నేడు మహా ధర్నా

ప్రజాపక్షం/హైదరాబాద్:ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి మావోయిస్టులతో చర్చలుజరపాలని డిమాండ్ చేస్తూ శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో నేడు హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద మహా ధర్నాను నిర్వహించనున్నారు.శాంతి చర్చల కమిటీ నాయకులు జస్టిస్ చంద్రకుమార్,ప్రొఫెసర్ జి.హరగోపాల్,కందిమల్ల ప్రతాపరెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ మహాధర్నాలో ప్రజాస్వామిక వాదులు,అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. మహా ధర్నాలో సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ, సిపిఐ శాసనసభాపక్ష నాయకులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, టిపిసిసి అధ్యక్షులు,ఎంఎల్‌సి బి.మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు,ఎంఎల్‌సి ప్రొఫెసర్ కోదండరాం,మాజీ మంత్రి, టి.హరీష్ రావు, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులుతమ్మినేని వీరభద్రం, న్యూడెమోక్రసీ (మాస్ లైన్) రాష్ట్ర నాయకులు కె.జి రామచందర్, ఎం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శిఎం.రమేష్ రాజా,ఆర్ఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ అన్న, ఎస్‌యుసిఐ (సి) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ మురారి, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి సురేందర్ రెడ్డి, విసికె నాయకులు జిలకర శ్రీనివాస్ తో పాటు ఆప్ నాయకులు పాల్గొని ప్రసంగించనున్నారు.అదేవిధంగా ప్రముఖ పత్రికా సంపాదకులు కె.శ్రీనివాస్, కె.రామచంద్ర మూర్తి, భారత్ బచావో, ప్రముఖ సినీ నటులు ఆర్.నారాయణ మూర్తి, ఆల్ ఇండియా నాయకులు డాక్టర్ ఎం ఎఫ్ గోపీనాథ్, సిఎల్‌సి అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రొఫెసర్ కె.నాగేశ్వరరావు అరుణోదయ నాయకులు విమలక్క, టివివి రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, టివిఎస్‌డిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఏ వినాయక రెడ్డి, ఐ ఎన్ ఎఎం అధ్యక్షులు డాక్టర్ కృష్ణ ప్రసాద్, ప్రొఫెసర్ పద్మజా షా,మాజీ ఎంఎల్‌ఎ గుమ్మడి నరసయ్య,కె.విశ్వనాథ్ తదితరులు పాల్గొననున్నారు.

## క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి బాధ్యతల స్వీకరణ



ప్రజాపక్షం/హైదరాబాద్: పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రిగా వాకిటి శ్రీహరి సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఉదయం సచివాలయానికి చేరుకున్న మంత్రి వాకిటి శ్రీహరికి వేదమంత్రోచ్ఛారణలతో పండితులు స్వాగతం పలికారు. అనంతరం తన ఛాంబర్ లో వాకిటి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన అనంతరం మంత్రిగా బాధ్యత చేపట్టారు. ఈ సందర్భంగా పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మంత్రి వాకిటి శ్రీహరికికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య అభివృద్ధి సమాఖ్య ఛైర్మన్ మెట్టు సాయి కుమార్ మంత్రి కుటుంబ సభ్యులు, అనుచరలు పాల్గొన్నారు.

## అక్రమాలు బయటపడితే
# వందసార్లయినా జైలుకు వెళ్లాల్సిందే



ప్రజాపక్షం/హైదరాబాద్: ఈ ఫార్ములా రేస్ వ్యవహారంలో కెటిఆర్ అవినీతి, అక్రమాలు దర్యాప్తులో బయటపడితే ఒక్కసారే కాదు వందసార్లు అయినా జైలుకు వెళ్లాల్సి వస్తుందని, అందుకు కెటిఆర్ సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ ఎంఎల్‌సి బల్మూర్ వెంకట్ అన్నారు. అరెస్టులకు భయపడనని డాంభికాలు పలుకుతున్న కెటిఆర్ కోరిక నెరవేరాలని తాము కూడా కోరుకుంటున్నామన్నారు. గాంధీభవన్‌లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేవలం విచారణకు పిలిస్తేనే పైశాచిక ఆనందమని తెగ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, అక్రమ కేసుల్లో ఇరికించి రేవంత్ రెడ్డిని, తమను రోజుల తరబడి జైల్లో పెట్టడాన్ని ఏమంటారని, దానిని పైశాచిక ఆనందమంటారా లేక శాడిజమా అని ప్రశ్నించారు. ఈ ఫార్ములా రేస్ అస్తవ్యస్థంగా నిర్వహించి దొరికిపోయింది, మంత్రివర్గం అనుమతి లేకుండా ఇష్టానుసారంగా విదేశీ కంపెనీకి రూ.55 కోట్లు చెల్లించింది కెటిఆరేనని ఆయన ఆరోపించారు. అధికారులకు అవసరమైతే మూడుసార్లు కాదు 300 సార్లైనా పిలుస్తారని, విచారణకు వెళ్లాల్సిందేనని, కెటిఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే విచారణలో నిజాయితీగా సమాధానాలు చెప్పాలని అన్నారు. కేసులు బనాయించాల్సిన అవసరం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాత్రం లేదన్నారు. నిబంధనలు పాటించకుండా, ఆర్‌బిఐకి చెప్పకుండా డబ్బులు పంపించమన్నది కెటిఆర్ అని ఆయన విమర్శించారు.

# కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే ప్రజలకు రక్షణ

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

వివిధ పార్టీల నుంచి సిపిఐలో చేరికలు



ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి : కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే సమాజంలో ప్రజలకు రక్షణ ఉంటుందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో పలువేల్పుల గ్రామానికి చెందిన వివిధ పార్టీల వారు 40కుటుంబాలు సిపిఐలో చేరారు.

ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించా రు. అనంతరం తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో రానున్న రోజులలో కమ్యూనిస్టులకే భవిష్యత్తు ఉంటుందని, ప్రజలు చట్టసభల్లో కమ్యూనిస్టులు బలంగా ఉండాలని కోరుకుంటున్నారని అన్నారు. సమాజంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం సిపిఐ ఉద్యమిస్తున్నదని, ముఖ్యంగా నిరుపేదలైన గుడిసెవాసులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలకు పట్టాలకోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్నదని అన్నారు. ఎర్రజెండా పోరాటాలతో పేదలకు భూములు దక్కుతాయని, ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయనిఅన్నా రు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి భిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్, ఎన్ఎ స్టాలిన్, జిల్లా నాయకులు ఎదునూరి వెంకట్రాజం, మునిగాల బిక్షపతి, కొట్టేపాక రవి, ఎషబోయిన శ్రీనివాస్, మాలిత్ శంకర్ నాయక్, దామెర సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఐలో చేరిన వారిలో అలువాల రాజు, జూకంటి పద్మ, దేవరకొండ రమేష్, గడ్డం దేవేందర్, పల్లె బాబు, సింగరవేణి కిష్టయ్య, దేవరకొండ కేతమ్మ, చెర్లంచ శంకర్, నక్క రవి వారితో పాటు 40 కుటుంబాలు ఉన్నాయి.



## వి.హనుమంతరావుకు సిఎం జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాపక్షం/హైదరాబాద్:కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంతరావు జన్మదినోత్సవం సందర్భంగా ఆయనకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో హనుమంతరావు మర్యాదపూర్వకంగా కలిశారు. హనుమంతరావు జన్మదినం సందర్భంగా హైదరాబాద్ అంబర్‌పేటలోని ఆయన నివాసంలో చేసిన కార్యక్రమంలో మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. మహేష్ కుమార్ గౌడ్‌ను, హనుమంతరావును కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాగల ఐదు రోజులు వర్షాలు

ప్రజాపక్షం/హైదరాబాద్ : రాష్ట్రంలో రాగల ఐదురోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశామన్నారు. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. సోమవారం పలుచోట్ల ఉరుములు, మెరుపులు, గంటకు 30–40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తూ వర్షాలు కురిసే అవకాశాలున్నాయన్నారు. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో వర్షాలు కురుస్తాయన్నారు. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపారు. గురువారం ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో వర్షాలు పడుతాయని చెప్పారు. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని హెచ్చరించారు. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేశామన్నారు.




# అక్రమ కేసులు ఎత్తివేత..నల్ల చట్టాలు రద్దు
## చేయకపోతే ఆందోళన : వామపక్ష నేతల డిమాండ్

ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధిః అక్రమ కేసులపై పోరాటం తప్పదని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి రాష్ట్ర నాయకుడు మండల వెంకన్న డిమాండ్ చేశారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నాడు నల్ల చట్టాలు రద్దుచేయాలని చేసిన పోరాటంలో భాగంగా పెట్టిన అక్రమ కేసులో వామపక్ష నేతలు కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులను మోసం చేస్తున్న ప్రధాని మోదీ రాజీనామా చేయాలని, నల్ల చట్టాలు రద్దు చేయకపోతే ఆందోళన తప్పదని అన్నారు. అక్రమ కేసులు ఎత్తివేయకుంటే వామపక్షాల ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. ప్రధాని నరేంద్రమోదీ కార్మిక చట్టాలను హరిస్తున్నాడని, చంద్రబాబు, నితీష్ కుమార్ లేకపోతే ఈ ప్రభుత్వానికి మద్దతు లేదన్నారు. వారు వెంటనే మద్దతు ఉపసంహరించుకోవాలని బిజెపిని బర్తరఫ్ చేయాల న్నారు.

**నేడు 'చలో హైద్రాబాద్' జయప్రదం చేయండి**

ఆపరేషన్ కగార్‌కు మద్దతుగా ఈ నెల 17 మంగళవారం జరిగే చలో హైద్రాబాద్ ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి రాష్ట్ర నాయకులు మండల వెంకన్న, కొత్తపల్లి రవి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర చలో హైద్రాబాద్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మోదీ, అమిత్‌షా ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలు, గిరిజనులను చంపుతున్నారని, ఆపరేషన్ కగార్ తక్షణమే నిలిపివేయాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు వారు జరపాలని డిమాండ్ చేశారు.

ఇందిరాపార్కు వద్ద జరిగే వామపక్షాల భారీ ధర్నాకు వేలాదిమంది వామపక్ష నేతలు, కార్యకర్తలు తరలివచ్చి జయప్రదం చేయాల ని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, ఆకుల రాజు, రేషపల్లి నవీన్, గునిగంటి రాజన్న, హాలావత్ లింగ్యనాయక్, గుజ్జు దేవేందర్, సమ్మెట రాజమౌళి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# వారంలో స్థానిక నోటిఫికేషన్ వస్తుందని నేను అనలే : సీతక్క

ప్రజాపక్షం/హైదరాబాద్:స్థానిక సంస్థల ఎన్నికలకు వారం రోజుల్లో నోటిఫికేషన్ వస్తుందని తాను చెప్పలేదని, వారంలోగా స్పష్టత వస్తుందని మాత్రమే చెప్పానని మంత్రి సీతక్క తెలిపారు. కేబినెట్‌లో నిర్ణయం తీసుకోకుండా ఎలా చెబుతానని అన్నారు. సోమవారం ఆమె మీడియా తో మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలపై ఇవాళ స్పష్టత వస్తుందని భావిస్తున్నాను.



బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నాయి. బీసీలకు రిజర్వేషన్ల అంశంపై ఎలా ముందుకు వెళ్లాలో ఇవాళ స్పష్టత వస్తుందని భావిస్తున్నా. జైలుకు వెళ్లాలని కెటిఆర్‌కు కుతూహలంగా ఉన్నట్లుంది. కవిత జైలుకు వెళ్లి రాగానే లిక్కర్ కేసుపై దృష్టి మళ్లించేందుకు బిసిలు, మహిళలు, దళితులపై ప్రేమ ఒలకబోస్తున్నారు. సానుభూతి కోసమో, లేదంటే ప్రజలను రెచ్చ గొట్టేందుకో జైలుకు వెళ్లాలని ఆయన భావిస్తున్నట్లున్నారు. ప్రభుత్వం చట్టప్రకారమే నడుస్తుంది. ఎలాంటి కక్షలు లేవు.

ప్రభుత్వం కక్ష సాధింపులకే పాల్పడితే.. ప్రభుత్వం రాగానే వాళ్లను జైల్లో వేసే వాళ్లం కదా. కక్షలు, కార్పణ్యాలు భారాస వాళ్లకే ఉంటాయి. సిఎం రేవంత్ రెడ్డి పౌరుషంతో మాట్లాడితే.. కెటిఆర్ పొగరుతో మాట్లాడుతున్నారు అని సీతక్క విమర్శించారు.

## స్థానిక ఎన్నికల రిజర్వేషన్లపై పొంగులేటి వ్యాఖ్యలపై
# టిపిసిసి చీఫ్ తీవ్ర అభ్యంతరం



ప్రజాపక్షం/హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికలు, రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టిపిసిసి అధ్యక్షుడు బి.మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయంపై మంత్రి పొంగులేటి చేసి న ప్రకటన పట్ల ఆయన అభ్యంతరం తెలిపారు. కీలకమైన అంశాలను మంత్రివర్గంలో చర్చించకుండా నేరుగా మీడియాతో మాట్లాడటం సరైన పద్ధతి కాదని మహేశ్ కుమార్ గౌడ్ సూచించారు. కాంగ్రెస్ పార్టీ వర్గాల సమాచారం ప్రకారం పార్టీలో కూడా చర్చించకుండా మంత్రులు విధానపరమైన ప్రకటనలు చేయడం తగదని ఆయన స్పష్టం చేశారు. ఒక మంత్రి శాఖకు సంబంధించిన అంశంపై మరో మంత్రి మాట్లాడటాన్ని మహేశ్ కుమార్ గౌడ్ తప్పుబట్టారు. ఇది సరైన విధానం కాదని ఆయన పేర్కొన్నారు. మంత్రులు తమ శాఖల పరిధిలోని అంశాలపైనే దృష్టి సారించాలని, అనవసరమైన విషయాల్లో జోక్యం చేసుకోవద్దని హితవు పలికారు. ముఖ్యంగా న్యాయస్థానాల పరిధిలో ఉన్న సున్నితమైన అంశాలపై మంత్రులు మాట్లాడేటప్పుడు అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే స్పందించాలని సూచించారు. ముందుగా పార్టీలో గానీ, మంత్రివర్గంలో గానీ చర్చించకుండా బహిరంగ ప్రకటనలు చేయడం వల్ల అనవసరమైన వివాదాలు తలెత్తే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఇటువంటి చర్యలు పార్టీకి, ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంటుందని ఆయన హెచ్చరించారు. భవిష్యత్తులో మంత్రులు ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని వ్యవహరించాలని కోరారు.

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, సికింద్రాబాద్ జోన్, జిహెచ్ఎంసి.
NIT No. 15/SE(M)/SBZ/GHMC/2025-26 టెండర్ ప్రకటన తేదీ: 16.06.2025
పని యొక్క పరిధి: ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన ప్రత్యేక ఏజెన్సీల ద్వారా జిహెచ్ఎంసి లోని పర్యాటక ప్రదేశాల పారిశుద్ధ్య ప్రమాణాలను సాధించడం మరియు నిర్వహణ. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేదీ / ఆఖరి తేదీ & సమయం: వెబ్‌సైట్ నుండి ఆర్ఎఫ్‌పి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు (తేదీ & సమయం): 17.06.2025న మ.1.00గం.లకు, బిడ్ దాఖలుకు ఆఖరి తేదీ: 20.06.2025న మ.1.00గం.ల వరకు, అధికారి పేరు & చిరునామా: సూపరింటెండింగ్ ఇంజనీర్, సికింద్రాబాద్ జోన్, జిహెచ్ఎంసి. సెల్ నం. 9963550657. మరిన్ని వివరాలకు వెబ్‌సైట్ www.tender.telangana.gov.inలో చూడవచ్చు.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, సికింద్రాబాద్ జోన్, జిహెచ్ఎంసి.
DIPR R.O. No. : 3631-PP/CL/ADVT/1/2025-26, Date: 16-06-2025

ప్రజాపక్షం
మంగళవారం, 17 జూన్

# విదేశాంగ విధానం దిగజారుడు

నరేంద్ర మోదీ ప్రభుత్వం కాలంలో దేశ విదేశాంగ విధానం అంగీకృత విలువల నుంచి దిగ జారుతున్నది, తిరోగమనంలో ఉంది. రెండుగా విభజించబడిన ప్రపంచంలో జాతీయ విము క్తి ఉద్యమాలకు, స్వావలంభనకు అండగా, దురాక్రమణ యుద్ధాలకు వ్యతిరేకంగా అలీన ఉద్యమ వ్యవస్థాపకుల్లో ఒకటిగా ప్రశస్తమైన పాత్ర పోషించిన భారతదేశం ఈనాడు అమెరి కన్ సామ్రాజ్యవాదులకు, వారి తొత్తులకు వంత పాడే దిశగా దిగజారుతున్నది. 1990వ దశకం ఆరంభంలో సోవియట్ యూనియన్ పతనమై ప్రచ్ఛన్న యుద్ధం ముగిసాక అమెరి కాతో, దాని మిత్రరాజ్యాలతో సంబంధాలు మెరుగుపరుచుకునే గడసాము ప్రారంభమైంది. 2014 వరకు ఏర్పడిన ప్రభుత్వాలన్నీ అమెరికాతో రక్షణ బంధం పటిష్ఠం చేసుకున్నాయి. యూపీఏ మొదటి ప్రభుత్వం డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో 2008లో అమెరి కాతో కుదుర్చుకున్న అణుశక్తి ఒప్పందం దీనికి పరాకాష్ట. అయితే అణు విద్యుత్ కేంద్రాల్లో ప్రమాదాలకు పరిహారం చెల్లించే బాధ్యతను తీసుకునేందుకు అమెరికా నిరాకరి స్తున్నందున ఇది ఇంతవరకు అమలులోకి రాకపోవడం గుర్తు చేసుకోదగింది. అమెరికా వైపు మొగ్గు పట్ల విమర్శల నుంచి కాపు కాచుకునే ప్రయత్నంలో అన్ని ప్రధాన దేశాలతో వ్యూహాత్మక భాగ స్వామ్యం అనే థియరీని ముందుకు తెచ్చారు. ఇది ఆచరణలో భారతదేశం తన సామ్రాజ్య వాద వ్యతిరేకతను విడనాడేందుకు, అలీనవిధానాన్ని దిగజార్చేందుకు ముసుగుగా ఉపకరిం చింది. సాంప్రదాయకంగా భారతదేశ రక్షణ వ్యవస్థ అభివృద్ధికి తోడ్పడిన సోవియట్ యూని యన్ నుంచి (దాని వారసురాలైన రష్యా నుంచి) ఆయుధాల కొనుగోలును తగ్గించడానికి బాట వేసింది. ఈ దశలో 2014లో అధికారంలోకి వచ్చిన మోదీ మితవాద ప్రభుత్వానికి అనువైన తిరోగమన విదేశాంగ విధానానికి భూమిక సిద్ధంగా ఉంది. అంతకుముందు మాట మాత్రంగా నైనా వినిపిస్తూ ఉండిన అలీనోద్యమాన్ని కట్టగట్టి అటకెక్కించారు.

పాలస్తీనియన్ల స్వరాజ్య ఆకాంక్షను ఆది నుంచి బలపరుస్తూ అలీన రాజ్యాలను కూడగట్టిన చరిత్ర భారతదేశానిది. పశ్చిమాసియా గుండెల్లో బాకులా యూదులను అక్కడ దించి వారికి అండగా నిలిచి, అరబ్ దేశాలను అణిచివేసేందుకు ఇజ్రాయెల్‌ను పావుగా ఉప యోగించుకుంటున్న అమెరికన్ సామ్రాజ్యవాద కుట్రలు కుయుక్తులను ఐక్యరాజ్యసమితిలో సోషలిస్టు శిబిరంతోపాటు అలీనోద్యమ దేశాలు నిలకడగా నిరోధిస్తూ వచ్చాయి. కానీ మోదీ గారి ప్రభుత్వం ఇజ్రాయెల్‌తో దోస్తీ పెంచుకుంది. ఇజ్రాయెల్ రాజ్యహింసను, దాన్ని ఎదు ర్కొనే తిరుగుబాటు గ్రూపులు హమాస్, హిజ్బుల్లా దాడులను ఒకే గాటన కడుతూ చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని హితబోధలు చేస్తున్నది. గాజాలో ఇప్పటికే 50 వేల మందికి పైగా పాలస్తీనియన్‌లను హతమార్చిన, నిత్యం మారణకాండ కొనసాగిస్తున్న ఇజ్రా యెల్‌ను ఖండించే ధైర్యం కోల్పోయింది. ఉక్రేన్–రష్యా యుద్ధంలో 'విశ్వగురు'ది తటస్థ వైఖరే. అంతర్జాతీయ వ్యవహారాల్లో ప్రబలమైన శక్తిగా ఎదిగి, భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం పరితపిస్తున్న మోదీ ప్రభుత్వం ఈ అస్పష్టమైన, తటపటాయింపులతో గమ్యాన్ని చేరుకోలేదు. వాణిజ్యం ఎరవేసి భారత్– పాకిస్తాన్‌ల మధ్య కాల్పుల విరమణ సాధించానని ట్రంప్ ఇప్పటికే డజనుసార్లు చెప్పినా దాన్ని నిరాకరించే ధైర్యం మోదీకి లేదు. తాజాగా ఇరాన్ అణు కార్యక్రమాన్ని ధ్వంసం చేసేందుకై ఇజ్రాయెల్ బాంబుదాడులను ప్రోత్సహించిన ట్రంప్, భారత్–పాకిస్తాన్‌లను ఆదర్శంగా తీసుకొని కాల్పుల విరమణ ఒప్పందానికి రావాలని ఇజ్రాయెల్, ఇరాన్‌లకు సలహా ఇస్తున్నాడు.

పాలస్తీనా న్యాయమైన సమస్యపై దిగజారుడు కారణంగా మోదీ ప్రభుత్వం ''గాజాలో తక్షణం, బేషరతుగా కాల్పుల విరమణ పాటించాలని'' కోరిన ఐరాస జనరల్ అసెంబ్లీ తీర్మానంపై ఓటింగ్‌లో పాల్గొనకుండా నవ్వులపాలైంది. జూన్ 12న జరిగిన ఓటింగ్‌లో 193 సభ్య దేశాల్లో 149 దేశాలు తీర్మానానికి అనుకూలంగా ఓటు చేయగా, 12 వ్యతిరేకించాయి. భారత్ సహా 19 దేశాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు. గాజాలో ఇజ్రాయెల్ ఆకలిగొన్న ప్రజ లను, రోగులను, ఆహారం, మందుల కేంద్రాలకు వెళుతున్న వారిని చంపుతున్న తరుణంలో భారత్ తీసుకున్న ఈ వైఖరి దానిని బ్రిక్స్ దేశాల నుంచి , దక్షిణగోళ దేశాల నుంచి ఏకాకిని చేసింది. దేశ ఆర్థిక విధానాల కొనసాగింపుగానే విదేశాంగ విధానం ఉంటుందని మరువ రాదు. విదేశాంగ విధానం మార్పు చెందాలంటే మోదీ ఆర్థిక విధానాలపై దేశంలో పోరా టాలు ముమ్మరం చేయాలి.

# ఆపరేషన్ స్పైడర్ వెబ్ విఫలం : పర్యవసానం

**ఎంకె.భద్ర కుమార్**
**(మాజీ దౌత్యవేత్త)**

జూన్ 1న రష్యా లోపలి ప్రాంతాలకు చేరుకున్న ఉక్రేన్ డ్రోన్లు రష్యా అణ్వస్త్ర వసతులపై దాడి చేశాయి. దాని పేరే ఆపరేషన్ స్పైడర్ వెబ్. అందులో నాటో జాడలను రష్యా కనుగొన్నది. ఆ దాడి ఉక్రేన్ యుద్ధానికి ఆజ్యం పోసే చర్య. దీనిలో శాంతి చర్చలను భగ్నం చేసే, అధ్యక్షుడు వ్లాదీమిర్ పుతిన్‌తో అధ్యక్షుడు ట్రంప్ సంభాషణలను నిలుపు చేసే, అమెరికా–రష్యా సంబంధాల సాధారణీకరణ ప్రయత్నా లకు విఘాతం కలిగించే లక్ష్యాలున్నాయి. అయితే ఆ తదుపరి రోజుల్లో అటువంటిదేమి జరగలేదు. దౌత్యం కొనసాగుతోంది. ట్రంప్ పుతిన్‌తో సంబంధాలు కొనసాగిస్తున్నాడు. 'బైడెన్ యుద్ధం' (మాజీ అధ్యక్షుడు జో బైడెన్ ప్రేరేపించిన ఉక్రేన్ –రష్యా యుద్ధం) పట్ల ఆయనేమి ఉత్సాహం చూపలేదు. ట్రంప్, జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ మధ్య ఓవల్ ఆఫీసులో జరిగిన ముఖాముఖి చర్చలు తమ మధ్య ఉన్న భేదాభిప్రాయాలను దాటవేశాయి. మెర్జ్ ఆ తర్వాత ప్రైవేటుగా ట్రంప్‌కు తానిలా చెప్పినట్లు తెలిపారు : ''రష్యాపై ఒత్తిడి తేవటం ద్వారా ఆ పని (శాంతి సాధన) చేయగల శక్తిమంతుడైన వ్యక్తి ప్రపంచంలో మీరొక్కరే''. అయినా ట్రంప్ చలించలేదు.

> **క్షేత్రస్థాయిలో సంభవించే నూతన వాస్తవాలు దౌత్యాన్ని తీర్చిదిద్దుతూ ఉంటాయి. ప్రధానమైన యుద్ధాల్లో (ఉదా. కొరియా లేదా వియత్నాం) కనిపించిన లక్షణం అదే. గత వారాంతంలో రష్యన్ టాంకు డివిజన్ ఈ యుద్ధంలో తొలిసారి డినీపర్ నది దిశలో ద్నిప్రోపెట్రోవ్‌స్క్ రాష్ట్రంలో ప్రవేశించాయి. ఉత్తర దిక్కున వ్యూహాత్మక నగరమైన సుమీ దిశగా రష్యన్ సైన్యాలు వేగంగా ముందుకెళ్తున్నాయి–ఆ నగరం ఇప్పుడు పోరాట అగ్ర భాగానికి 25 కిలోమీటర్లలో కీవ్ నుంచి 200 కిలోమీటర్లు ఉంది.**

రష్యా ఆయుధాలు, కాల్పుల శక్తితో పోల్చినప్పుడు తమకున్న అసమానతను, రష్యా పెద్ద ఎత్తున మిస్సైల్ దాడులు చేసేగా తమకు జరిగే నష్టాన్ని, తమకున్న సుశిక్షితమైన యోధుల కొరతను ఉక్రేన్, దాని పశ్చిమ దేశాల మద్దతుదారులు గ్రహించినప్పుడు త్వరలోనో, కాస్త ఆలస్యంగానో మొదటి ప్రపంచ యుద్ధంలో జ్వలితమైన పరిస్థితిని వారు ఎదుర్కొంటారు. ఈ నిరాశాజనక పరిస్థితి అసమయుద్ధంలో బరితెగించిన చర్యలకు హేతువవుతుంది. వాషింగ్టన్ పోస్టు కాలమిస్ట్ డేవిడ్ ఇగ్నొటియస్ అమెరికా సెక్యూరిటీ ఎస్టాబ్లిష్‌మెంట్‌కు ఇలా వైర్ చేశాడు: ''ఉక్రెన్ ఇంతకుముందుకన్నా హెచ్చుగా మీ గూఢాచారి సర్వీసులపై ఆధారపడుతుంది... దొంగచాటు సైనిక చర్యలు పోరాట రంగంలో కన్నా 'నీచమైన యుద్ధం'గా విస్తరిస్తాయి. కొందరిని లక్ష్యంగా ఎంచుకుని చంపటం, విద్రోహ చర్యలు, దాడులు వంటివి చోటుచేసుకుంటాయి. చర్చల ఎజెండాను ఆదేశించటానికి ఉక్రేన్ చేబట్టిన సాహసోపేత చర్య ఆపరేషన్ స్పైడర్‌వెబ్. ఇతర సున్నితమైన సైనిక చర్యలేమన్నా జరపబోతున్నారా గూఢచారి వర్గాల్లారా, నాకు చెప్పండి''.

ఆపరేషన్ స్పైడర్‌వెబ్ ఏమి సాధించింది ? సైనిక పరంగా ఏమిలేదు. స్ట్రాటజిక్ బాంబర్ ఏది నష్టపోలేదని, అరడజను విమానాలు మాత్రమే దెబ్బతిన్నాయని రష్యన్‌లు ప్రకటించారు. ప్రపంచ వ్యూహాత్మక సమతౌల్యం ఇంకనూ రష్యాకు వ్యతిరేకంగా మొగ్గలేదు. అమెరికా, రష్యా ఎంతో శ్రమించి చర్చోపచర్చల ద్వారా కుదుర్చుకున్న స్టార్ట్(ఎస్‌టిఎఆర్‌టి) ఒడంబడికను ఉక్రేన్ ఉల్లంఘించటం పట్ల అమెరికాలోని వారితోసహా యుద్ధతంత్ర నిపుణులు ఆశ్చర్యపోయారు, దిగ్భ్రాంతి చెందారు, అణ్వస్త్ర త్రికోణంపై జరిపిన ఈ దాడి ఆ ఒడంబడికను ఉల్లంఘించింది.



అణ్వాస్త్రాలను మోసుకెళ్లే బాంబర్లను రెండు అగ్రరాజ్యాలు ఎల్లప్పుడు ఉపగ్రహాలకు కనిపించే రీతిలో బహిరంగ జాగాలో ఉంచాలన్న పరస్పర అవగాహననే అది దెబ్బతీసింది.

పశ్చిమ దేశాల గూఢచారి రియల్‌టైమ్ ఉపగ్రహ డేటా నైపుణ్యం లేకుండా ఉక్రెన్ అతి సున్నితమైన దాడి చేయగలిగిందంటే నమ్మశక్యం కాదు. 11 కాలనిర్ణయ మండలాలకు విస్తరించిన రష్యాపై గణాంకసహిత కచ్చితత్వంతో ఉక్రేన్ దాడులు చేసింది.

ఇవి వినాశభూయిష్టమైన కాలాలు. ప్రచ్ఛన్న యుద్ధ కాలంనాటి ఆయుధ నియంత్రణ ఒడంబడికల నుంచి ముఖ్యంగా అత్యంత కీలకమైన మధ్యంతర శ్రేణి అణ్వస్త్రాల ఒడంబడిక నుంచి 1987లో అమెరికా ఉపసంహరించుకుంది. ఉక్రెన్‌పై పరిష్కారం జరగకుండా కొత్తగా సంప్రదింపులు ప్రారంభం కావటం అసాధ్యం. ఇది లావుండగా, యూరప్ పునర్‌ఆయుధీకరణ ఆవిర్భవిస్తున్న వాస్త వం. బైడెన్ ప్రభుత్వం అదిరించి బెదిరించి ఫిన్‌లాండ్ నాటో కూటమిలో చేరేటట్లు చేశాక నాటోతో రష్యా సరిహద్దు రెట్టింపు అయింది. నోర్డిక్ బాల్టిక్ యాక్సిస్ వంటి నాటో ఉప గ్రూపింగ్‌లు రష్యా ఉత్తర ఆర్కిటిక్ ప్రాంతంలో పుట్టుకొస్తున్నాయి. వాటి మిలటరీ సామర్థ్యం చాలా ఎక్కువ. మాస్కోపట్ల శత్రుపూరిత దృక్పథాలు కూడా గాఢంగా ఉన్నాయి.

> **అమెరికా వచ్చే సంవత్సరం జర్మనీలో మధ్యంతర శ్రేణి మిస్సైళ్లను కొత్తగా పెట్టబోతుంది. అణ్వస్త్ర మారణహోమం అవకాశాలు, వెంద్రుకవాసి తేడాతో హెచ్చరికల కాలాలు తిరిగివస్తున్నాయనడానికి ఇవి దృష్టాంతాలు. ఆ మిస్సిలీలపై అణు శీర్షాలను ఉంచాలన్న రాజకీయ ఒత్తిడి అపారం. జర్మనీలోని కొత్త మితవాద నాయకత్వం తమ సొంత అణ్వాయుధాల గూర్చి ఆలోచిస్తున్నది! ఫ్రాన్స్, బ్రిటన్‌ల నుంచి అణ్వాస్త్రాలు తెచ్చుకునే విషయమై వారితో చర్చలు జరపాలని అనుకుంటున్నామని ఛాన్సలర్ మెర్జ్ అధికారింగానే చెప్పారు.**

యూరోపియన్/యురాసియన్ భద్రత విషయంలో అటువంటి జటిలమైన నేపథ్యంలో, ఆపరేషన్ స్పైడర్‌వెబ్‌కు పుతిన్ పూర్తి స్థాయి ప్రతిస్పందన ఆవిష్కృతమవుతుంది. దౌత్య చక్రభ్రమణంలో రష్యాకు ఎంతో ప్రాధాన్యం ఉంది. జూన్ 1న ఆపరేషన్‌లో ఎం16(బ్రిటన్ సీక్రెట్ ఇంటెలిజెన్స్ సర్వీస్ – ఎస్ఐఎస్) పాత్ర ఉందని మాస్కో నిర్ధారణకు వచ్చింది. అది రష్యా అణ్వస్త్ర నిరోధక సామర్థ్యాన్ని ఇసుమంతైన తగ్గించలేదు. యుద్ధంలో మిలటరీ సమతౌల్యంపై ప్రభావం చూపలేదు. అందువల్ల పుతిన్ ఒత్తిడి కిందలేదు. రష్యా గతంలో కూడా స్ట్రాటజిక్ బాంబర్లను రిపేరు చేసుకుంది. అయితే శాంతి చర్చలను దెబ్బతీయడానికి పశ్చిమ గూఢచారి సంస్థ చేసిన అటువంటి నీచమైన ప్రయత్నం పట్ల ఆయన రగిలిపోతున్నాడు.

రష్యన్ అగ్రశేణి పండితుడు ఫ్యోదోర్ లుఖ్యానోవ్ ప్రభుత్వ దినపత్రిక రూసియాస్కయ గజెటాలో విశ్లేషణ సందేహానికి తావులేనిది. ''ఆదివారం నాటి దాడులకు రష్యా నుంచి ప్రతిస్పందన అనివార్యం. దాని మోతాదు ఉక్రేన్ దాడుల స్థాయికి సమానంగా ఉంటుంది. ముఖ్యంగా, ఈ ప్రతిస్పందన కేవలం కీవ్(ఉక్రేన్ రాజధాని)పైన ఎక్కుపెట్టబడదు. అందుకు సంబంధించిన పక్షాలన్నిటికీ అమెరికా, పశ్చిమ యూరప్ సహా సందేశంగా ఉంటుంది. రష్యా ప్రతిస్పందన ఉక్రేన్‌తో వివాదం బహుముఖ స్వభావాన్ని ప్రతిబింబిస్తుంది.''

అంతిమ విశ్లేషణలో, భవిష్యత్ పరిష్కారం నియమాలపై ప్రాథమిక ఒప్పందం లేకుండా పోరాట విరమణ సాధ్యం కాదని పుతిన్ వైఖరి సరైనదని తేలింది. ఈలోపు, మిలటరీ శక్తి క్షేత్రస్థాయిలో సృష్టించే నూతన వాస్తవికతలు కీలకమైన సంప్రదింపుల పరికరాలుగా ఉం టాయి. 'అల్టిమేటమ్ కూడదు, కృతిమమైన గడువులు వద్దు, సంభాషణను జాగ్రత్తగా రూపొందించిన దృక్పథం అవసరం' అన్న రష్యా షరతుల ప్రకారం ఇంతవరకు చర్చలు జరిగాయి. అందువల్ల ఈ క్రమం కొనసాగాలి. ఇందులో కీలకపాత్రధారి అయిన ట్రంప్ కూడా చర్చలు కోరుకుంటున్నారు. యూరోపియన్ భద్రత స్వరూపాన్ని రూపొందించే సంభాషణలు ఇంకనూ ప్రారంభం కావలసి ఉంది. ''వివాదం మూల కారణాలను కూడా పరిష్కరించాలి.'' పరస్పర నిభాయింపు శక్తిని పరీక్షించుకునే యుద్ధం క్షేత్రస్థాయిలో మార్పు చెందే పరిస్థితులు ఎంతటి మొండివైఖరులనైనా మెత్తబరుస్తాయి.

ఇరాన్‌తో అణుశక్తి ఒప్పందం ట్రంప్‌కు విదేశాంగ విధాన ప్రాధాన్యత. దానిపై ఇరాన్‌తో మధ్యవర్తిత్వం నెరపటానికి పుతిన్‌ను ఆహ్వానించటం ద్వారా ట్రంప్ ఆయనతో సంబంధాలు కలిగి ఉండాలన్న తన అభిప్రాయాన్ని సంకేతప్రాయంగా తెలియజేశారు. పుతిన్ అందుకు అంగీకరించాడు. వచ్చే వారాల్లో టెహరాన్ వెళ్లనున్నాడు.

ఇతర సంకేతాలు కూడా ఉన్నాయి. రష్యా వెన్నువిరిచే ఆంక్షలు విధించాలని కోరుతున్న సెనేటర్ లిండ్సే గ్రహం బిల్లుపై నెమ్మది పాటించాలని ట్రంప్ తమ శాసనకర్తలకు సంకేతాలిస్తున్నట్లు తెలుస్తున్నది. జూన్ 15–17 తేదీల్లో కెనడాలో జి.7 అగ్రనాయక సమావేశం తదుపరి ప్రకటన తీవ్రతను ట్రంప్ తగ్గించే అవకాశం ఉంది. హేగ్‌లో నాటో అగ్రనాయక సమావేశం (జులై 24–25) తమ ఎజెండాలో ఉక్రేన్ సంబంధ భాగాన్ని కుదిస్తున్నది.

యూరోపియన్‌లు రగిలిపోతున్నారు. ఫ్రెంచి అధ్యక్షుడు ఇమ్మాన్యూల్ మాక్రాన్ జి.7 సమావేశానికి వెళుతూ జూన్ 15న గ్రీన్‌లాండ్‌ను సందర్శించి తన ఆగ్రహాన్ని వెళ్లగక్కనున్నారు. గ్రీన్‌లాండ్‌ను కొనుగోలు చేస్తామన్న ట్రంప్ వైఖరికి నిరసనగా మాక్రాన్ ఆ భూ ఖండానికి తోడ్పాటు ప్రకటిస్తారన్నమాట!

**(ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సౌజన్యంతో)**

# డిజిటల్ బజార్...
# అబద్ధాల పుట్ట, మోసాలలో దిట్ట!

మన అరచేతిలో ఇమిడిపోయిన డిజిటల్ ప్రపంచం అపారమైన సౌలభ్యాన్ని అందిస్తున్నది. ఇంటిపట్టునే కూర్చుని, వర్చువల్ దుకాణాలను పలకరించవచ్చు, ధరలు పోల్చవచ్చు, వస్తువులు క్షణాల్లో గుమ్మం ముందుకు వచ్చి వాలిపోతాయి. ఈకామర్స్ మన జీవితాలను ఊహించనంతగా మార్చేసింది. అయితే, ఈ తక్షణ సంతృప్తి, అనంతమైన ఎంపికల వెనుక ఒక క్లిష్టమైన కథనం దాగి ఉంది. ఇక్కడ నిజమైన విలువకు, మోసపూరిత వంచనకు మధ్య తేడా అస్పష్టంగా మారుతుంది. ఈ సవాలును దృష్టిలో ఉంచుకునే సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సిసిపిఎ) ఇటీవల ఒక ముఖ్యమైన ఆదేశాన్ని జారీ చేసింది. అన్ని ఈకామర్స్ ప్లాట్ ఫామ్‌లు మూడు నెలల్లోపు తమ ప్రకటనలను, వెబ్‌సైట్ డిజైన్‌లను స్వయంగా తనిఖీ చేసుకుని, అందులో ఉన్న మోసపూరిత 'డార్క్ ప్యాటర్న్‌లను' తొలగించాలని సూచించింది. మన డిజిటల్ కొనుగోలు అనుభవంలో పారదర్శకత, విశ్వసనీయత ఎంత అవసరమో ఈ చర్య కళ్ళకు కట్టినట్లు చూపిస్తుంది.




మన తెరలపై మెరిసే వ్యక్తిగతీకరించిన ప్రకటనలు మొదట చూసినప్పుడు ఏదో మాయలా అనిపిస్తాయి. 'నేను ఇప్పుడే కొత్త గ్యాడ్జెట్ గురించి ఆలోచిస్తున్నానని వీళ్లకెలా తెలిసింది?' అనిపిస్తుంది. ఈ ఖచ్చితత్వం వెనుక, మన బ్రౌజింగ్ అలవాట్లను, కొనుగోళ్ళను, కనీసం మనం వెతికిన పదాలను కూడా నిశితంగా విశ్లేషించే అధునాతన అల్గారిథమ్‌ల శ్రమ దాగి ఉంది. ఈ వ్యక్తిగతీకరణ నిజంగా పారదర్శకంగా, నైతికంగా జరిగినప్పుడు, ఇది మన కొనుగోలు అనుభవాన్ని మెరుగుపరుస్తుంది, మనకు కావాల్సిన వస్తువులను మన ముందుకు తీసుకువచ్చి, సమయాన్ని ఆదా చేస్తుంది. ఇది డిజిటల్ యుగం అందించిన నిజమైన సౌలభ్యం. అంతేకాదు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు ధరలను పోల్చడం సులభతరం చేస్తాయి, ఆకర్షణీయమైన ఆఫర్‌లు, డిస్కౌంట్‌లు అందిస్తాయి. ఇవి నిజంగా వినియోగదారులకు ప్రయోజనకరంగా ఉంటాయి. అయితే, ఈ అల్గారిథమ్‌ల నృత్యం ఒక్కోసారి మోసపూరిత వ్యూహాల లోతులకు నెట్టివేయగలదు. ఉదాహరణకు, మనం చూసే 'పరిమిత కాల ఆఫర్‌లు' ఎప్పటికీ ముగియవు, లేదా ఐదు నక్షత్రాల రేటింగ్‌లతో మెరిసిపోయే వస్తువులు సహజత్వం లేకుండా కనిపిస్తాయి. ఇక్కడే డిజిటల్ దుకాణ వీధి తన మోసపూరిత కోణాన్ని బయటపెడుతుంది. నిపుణులు 'డార్క్ ప్యాటర్న్‌లు' అని పిలిచే సూక్ష్మమైన, తరచుగా నమ్మశక్యం కాని డిజైన్ ఎంపికలను ఉపయోగించి మనల్ని తెలియకుండానే కొన్ని చర్యలు తీసుకునేలా ప్రోత్సహిస్తాయి.

డిజిటల్ ప్రపంచం ఎంత గొప్పదైనప్పటికీ, అది అబద్ధాలకు, మోసపూరిత పద్ధతులకు నిలయం. ఇవి తరచుగా 'డార్క్ ప్యాటర్న్‌లు' లేదా తప్పుదోవ పట్టించే ప్రకటనల రూపంలో వస్తుంటాయి. ఉదాహరణకు, మీరు చూడకుండానే కార్ట్‌లో అదనపు వస్తువులు చేర్చడం (బాస్కెట్ స్నీకింగ్), లేదా మీ నిర్ణయాన్ని మార్చడానికి అపరాధభావంతో కూడిన భాషను ఉపయోగించడం (కన్ఫర్మ్ షేమింగ్) వంటివి సర్వసాధారణం. ఉత్పత్తుల లక్షణాలను అతిశయోక్తిగా చెప్పడం లేదా మార్చిన చిత్రాలను ఉపయోగించి తప్పుదోవ పట్టించే ఉత్పత్తి క్లెయిమ్‌లు కూడా మనం తరచుగా చూస్తుంటాం. అలాగే, కృత్రిమంగా సానుకూల అభిప్రాయాలను సృష్టించి, నకిలీ సమీక్షలు, టెస్టిమోనియల్స్ ద్వారా కొనుగోలుదారులను మోసగించడం జరుగుతుంది.

మరో సాధారణ పద్ధతి దాగి ఉన్న రుసుములు లేదా డ్రిప్ ప్రైసింగ్, ఇక్కడ ప్రారంభ ధర తక్కువగా చూపించి చెల్లింపు దశలో షిప్పింగ్ లేదా ప్రాసెసింగ్ ఛార్జీలు వంటి అదనపు రుసుములు జోడిస్తారు. 'చివరికి 2 వస్తువులు మాత్రమే!'లేదా పరిమిత కాల ఆఫర్!' వంటి ప్రకటనలతో తప్పుడు ఆవశ్యకత లేదా కొరతను సృష్టించి వినియోగదారులను తొందరపాటు కొనుగోళ్లకు ప్రేరేపిస్తారు. సబ్స్క్రిప్షన్ ట్రాప్‌లు కూడా ఒక పెద్ద సమస్య. ఇక్కడ ఉచిత ట్రయల్ తర్వాత సబ్స్క్రిప్షన్‌లను రద్దు చేయడం కష్టం. కొన్నిసార్లు తక్కువ ధర వస్తువును ప్రకటించి అది అందుబాటులో లేదని చెప్పి ఖరీదైన ప్రత్యామ్నాయాన్ని అంటగట్టే బైట్‌అండ్‌స్విచ్ పద్ధతులు కూడా ఉన్నాయి. చివరగా డబ్బు తీసుకుని చేసే ప్రమోషన్లను నిజమైన సిఫార్సులుగా చూపించే ప్రకటించని ఎండార్స్‌మెంట్లు కూడా వినియోగదారుల నమ్మకాన్ని దెబ్బతీస్తాయి.

**మన జాగరూకతే మన బలమైన కవచం:**

ఈకామర్స్ ప్రకటనల ప్రపంచం ఒక రెండు అంచుల కత్తి లాంటిది. ఇది అపారమైన ప్రయోజనాలు, సౌలభ్యాన్ని అందిస్తున్నప్పటికీ, మోసపూరిత పద్ధతులకు కూడా ఒక నిలయం. సిసిపిఎ క్రియాశీల వైఖరి, ఇటీవలి సలహా వంటి వాటితో భారతదేశంలోని నియంత్రణ సంస్థలు సమగ్రమైన నిబంధనలను ఏర్పాటు చేయడానికి, కఠినమైన చర్యలు తీసుకోవడానికి చురుకుగా కృషి చేస్తున్నాయి. వారి లక్ష్యం మరింత పారదర్శకమైన, నమ్మదగిన డిజిటల్ మార్కెట్ ప్లేస్‌ను ప్రోత్సహించడం, ప్లాట్‌ఫామ్‌లను జవాబుదారీగా చేయడం, స్వీయనియంత్రణను ప్రోత్సహించడంపై దృష్టి ఎక్కువగా ఉంది. వినియోగదారులుగా, ఈ నిరంతరం మారుతున్న డిజిటల్ దుకాణ వీధిలో మన జాగరూకతే మన బలమైన కవచం.

**– జనక మోహన రావు దుంగ**
**8247045230**

# అమెరికా – చైనా వాణిజ్య ఒప్పందం దిశగా..

**నిత్యా చక్రవర్తి**

యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా – పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా ఉన్నతస్థాయి ప్రతినిధులు లండన్‌లో రెండు రోజుల పాటు జరిగిన చర్చల్లో ఇరుదేశాలమధ్య ఆర్థిక, వాణిజ్య సంబంధాలను నిలకడగా మరింత ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించటం మంచి పరిణామం. అధ్యక్షుడు ట్రంప్, అధ్యక్షుడు షి జిన్‌పింగ్ మధ్య జూన్ 5న జరిగిన టెలిఫోన్ సంభాషణల్లో అంగీకరించిన మార్గదర్శకాలు ప్రాతిపదికన ఈ లండన్ చర్చలు జరిగాయి. తొలిదఫా చర్చలు క్రితం నెలలో జెనీవాలో జరిగాయి. జెనీవా సమావేశం తర్వాత అక్కడ అంగీకరించిన అనేక అంశాలను అమెరికా ఏజెన్సీలు ఉల్లంఘిస్తున్నాయని, జెనీవా అవగాహనను అమలుచేయటానికి అది ప్రతిబంధకమవుతోందని చైనా అధ్యక్షుని కార్యాలయం అమెరికా అధ్యక్షుని కార్యాలయానికి అనేక ఫిర్యాదులు చేసింది. చివరకు ట్రంప్ నేరుగా జిన్‌పింగ్‌కు ఫోన్ చేసి జూన్ 9,10 తేదీల్లో లండన్ చర్చలకు మార్గాలు నిర్దేశించారు. ఆ ప్రకారం జరిగిన లండన్ చర్చలు త్వరలో జరిగే తదుపరి దఫా చర్చలకు మార్గం సుగమం చేశాయి. చర్చించే రంగాలు విస్త్రతంగా ఉన్నాయి. అంశాలు ఇంకా ఎంతో ఎక్కువ. పరిపూర్ణ ఒప్పందానికి రావటానికి మరెన్నో దఫాలు చర్చలు అవసరమవుతాయని అమెరికా వర్గాలు చెబుతున్నాయి. ట్రంప్ ప్రభు త్వం సాధ్యమైనంత త్వరగా వాణిజ్య ఒప్పందం కోరుకుంటున్నది. సుంకాల సమస్య చైనాలోని అమెరికా కంపెనీలకు సవాళ్లు విసురుతున్నప్పటికీ, అత్యధిక కంపెనీలు చైనా నుండి వెళ్లిపోవాలని గానీ, తమ ఉత్పత్తి కేంద్రాలను అమెరికాకు మార్చాలని గానీ, కోరుకోవడంలేదని చైనాలోని అమెరికన్ చాంబర్ ఆఫ్ కామర్స్ విడుదల చేసిన తాజా సర్వే తెలుపుతున్నది. 2025లో తొలి మాసాల వాణిజ్య డేటాను చైనా సోమవారం విడుదల చేసింది. చైనా మొత్తం సరుకుల దిగుమతులు, ఎగుమతులు యువాన్ లెక్కల్లో 17.94 ట్రిలియన్ యువాన్ (డాలర్లలో 2.5 ట్రిలియన్) (ట్రిలియన్ = లక్షల కోట్లు)లకు చేరుకుంది. ఇది గత సంవత్సరం కన్నా 2.5శాతం ఎక్కువ. ప్రపంచ వాణిజ్యంలో




ఏకపక్ష ఆధిక్య ధోరణి (ట్రంప్) వల్ల ప్రతికూలతలు ఎదురైనప్పటికీ, సరఫరాలు, పరిశ్రమ గొలుసుల్లో చైనా నిభాయింపుశక్తిని విదేశీ వాణిజ్యంలో వృద్ధి కొనసాగుతూ వుండటం వక్కాణిస్తున్నది. ఈ ఐదు మాసాల్లో చైనా–అమెరికా వాణిజ్యం అంతకు ముందు సంవత్సరంతో పోల్చితే 8.1 శాతం అనగా 1.72 ట్రిలియన్ యువాన్‌లకు తగ్గింది. పరస్పర సుంకాలను గణనీయంగా తగ్గించుకోవాలని జెనీవా చర్చల్లో అంగీకరించినప్పటికీ చైనా సరుకులపై అమెరికా విధిస్తున్న సుంకాలు హెచ్చుగా ఉన్నా యి. దాంతో చైనా విదేశీ వాణిజ్య కంపెనీలు అమెరికాపై ఆధారపడటం తగ్గించుకుని ప్రత్యామ్నాయ మార్కెట్లను అన్వేషిస్తున్నాయి. అమెరికా–చైనా మధ్య వాణిజ్య సంబంధం గణనీయం. అమెరికాకు చైనా ఒక ప్రధాన వాణిజ్య భాగస్వామి. 2024లో, ఇరుదేశాల మధ్య వాణిజ్యం 582.4 బిలియన్ డాలర్లకు చేరింది. అందులో చైనాకు అమెరికా నుంచి దిగుమతులు 143.5 బిలియన్ డాలర్లు, కాగా చైనా నుంచి దిగుమతుల విలువ 438.9 బిలియన్ డాలర్లు. అంటే అమెరికా వాణిజ్యలోటు 295.4 బిలియన్ డాలర్లు. యుఎస్–ఇయు సంబంధాల్లో ప్రస్తుత ఘర్షణలను ఉపయోగించుకుని చైనా యూరోపియన్ యూనియన్‌ను ఆకర్షించటానికి ప్రత్యేకించి ప్రయత్నాలు చేయటం ఆసక్తిదాయకం. అధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న ఏకపక్ష ఆదేశిక ధోరణికి వ్యతిరేకంగా, బహుళపక్ష వాణిజ్య సమర్థకురాలిగా, డబ్ల్యుటిఒ నియమాలను పాటించే దేశంగా చైనాను ముందుకు తేవటం దీని ఉద్దేశం.

అయితే చైనా–యూరప్ సంబంధాల్లో కూడా అనేక ఎదురుదెబ్బలున్నాయి. తమ పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్‌లో చైనా వైద్య పరికరాల సంస్థలు పాల్గొనటాన్ని ఇయు ఈ నెలలోనే పరిమితంచేసింది. యూరప్‌లో ఇటీవల చైనా వ్యతిరేక ప్రచారం పెరిగింది. 'చైనా గూఢచర్యం' కేసు, హ్యాయిలాబీయింగ్ ఆరోపణలు, చైనా తమపై సైబర్ దాడి చేస్తోందని చెక్‌రిపబ్లిక్ బహిరంగంగా ఆరోపించటం, ఇయు, నాటో కూడా అటువంటి ఆరోపణలే చేయటం వంటి ఘటనలు జరిగాయి. యూరప్‌లో పెద్దఎత్తున కరెంటు కోతల తదుపరి చైనాలో ఉత్పత్తి అయిన సోలార్ ఇన్వర్టర్‌లను ఉపయోగించటాన్ని సైబర్ సెక్యూరిటీ రిస్క్ కాదా అని కొందరు ప్రశ్నించారు.

> **కాగా, ఇటీవలకాలంలో చైనా, యూరప్ మధ్య దౌత్యసంభాషణలు ముమ్మరమైనాయి. అధ్యక్షుడు షి జిన్‌పింగ్ ఫ్రెంచి అధ్యక్షుడు ఇమ్మాన్యుల్ మాక్రాన్, జర్మన్ చాన్సలర్ మెర్జ్‌తో సంభాషించారు. మంత్రులు, అధికారుల స్థాయిలో కూడా సంభాషణలు జరిగాయి. పరస్పర ఆదానప్రదానాలపై ఆంక్షలను ఇరుపక్షాలు ఏకకాలంలో, సంపూర్ణంగా ఎత్తివేయాలని యూరోపియన్ పార్లమెంట్, చైనా నిర్ణయించాయి. యురోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సుల వెన్ డెర్ లెయెన్ జులైలో చైనా సందర్శించనున్నారు.**

అనూహ్యమైన ఆటుపోటులున్నప్పటికీ సహకారం, పరస్పర భాగస్వామ్యాలు సాధ్యమేనని చైనా భావిస్తున్నది. దౌత్యసంబంధాలు ఏర్పరుచుకున్న గత 50 ఏళ్లలో చైనా, ఇయుల మధ్య వాణిజ్యం 2.4 బిలియన్‌ల నుంచి 785.8 బిలియన్ డాలర్లకు వృద్ధి చెందింది. జటిలమైన ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల్లో చైనా–ఇయు సంబంధాలకు ఇతోధిక వ్యూహాత్మక ప్రాముఖ్యత, ప్రపంచంపై ప్రభావం ఉన్నాయి.



# రైల్వే ఆధునీకతతో పాటుగా కొత్త రైళ్లను ప్రవేశపెట్టాలి

మన రైల్వేలు దేశ పౌరుల ఇంద్ర వాహనం కానీ తరచుగా ఇటీవల ప్రమాదాలు జరుగుతుండడం వలన రైల్వే ప్రయాణం అంటే భయభ్రాంతులను కలుగుచున్నవి. మొన్న ముంబైలో జరిగిన లోకల్ రైళ్ల ప్రమాదంలో ప్రయాణికులు చనిపోవడం అత్యంత విషాదకరమైన సంఘటన. రెండు రైళ్ల ప్రయాణికుల సంచులు ఒకదానికి ఒకటి తగిలి ప్రయాణికులు కింద పడి దుర్మరణం చెందడం భారత రైల్వే చరిత్రలో బహుశా మొదటిసారి కావచ్చు! గతంలో ప్రమాదాలు రైళ్ల పట్టాలు తప్పడం ఒకదానికి ఒకటి ఎదురెదురుగా/వెనుక నుండి వచ్చి ఢీకొనడం వరదల వలన పట్టాలు కొట్టుకొని పోవడం వలన విద్రోహ చర్యల ద్వారా జరిగేవి. కానీ ఇటీవల జరిగిన న్యూ ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల తొక్కిసలాట ముంబయి లోకల్ ట్రైన్‌లలో ప్రమాదాలు రైల్వే శాఖ నిర్లక్ష్యం ముందస్తు ప్రణాళికలు లేకపోవడం అవగాహన రాహిత్యం వలన జరిగినవి. ప్రయాణికుల రైళ్ళు పెరుగుతున్న జనాభా అవసరాలకు తగ్గట్టు విస్తరించడం లేదు. ప్యాసింజర్ రైళ్లను ఎక్స్‌ప్రెస్‌లుగా మార్చడం కొన్ని స్టేషన్లలో ఉన్న హాల్ట్‌లను ఎత్తి వేయడం జరుగుతున్న కథ రైల్వేశాఖలోని ప్రతి రంగంలో కూడా అధునాతన సాంకేతికతో ఆధునికరిస్తున్నారు. చాలావరకు రైల్వేస్టేషన్లను సుందరంగా మనోహరంగా తీర్చిదిద్దుతున్నారు. మౌలిక వసతులు ఆకర్షణీయమైన రీతిలో అంతర్జాతీయ సాంకేతిక ప్రమాణాలతో ఏర్పాటు చేస్తున్నారు. ఇది చాలా హర్షించదగ్గ విషయం కానీ వీటిని ఉపయోగించే ప్రయాణికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. అత్యంత శరవేగంతో నడిచే రైళ్లు ప్రవేశపెట్టుటపై చూపించే శ్రద్ధ ఆసక్తి సామాన్య ప్యాసింజర్ రైళ్ల విషయంలో నిర్లిప్తత కనబరుస్తారు. చార్జీలు కూడా విపరీతంగా పెంచినారు. ఒక్క మాటలో చెప్పాలంటే రైల్వే ప్రయాణం అంటే కరెంట్ షాక్ కలిగించే రీతిలో ఉంటున్నది. టాయిలెట్స్ శుభ్రంగా ఉండడం లేదు. స్లీపర్ బోగిల సంఖ్య తక్కువగా ఉంటుంది. జనరల్ బోగిల సీట్లు సంఖ్యల సామర్థ్యం మించి టికెట్లు జారీ చేస్తున్నారు. ఫలితంగా ప్రయాణికులు కిక్కిరిసి అతి కష్టంతో ప్రయాణం సాగించవలసి వస్తున్నది. అధునాతన సాంకేతికతో కూడిన పట్టాలను సంబంధిత వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నారు.

లేఖ

అందువలన ప్రస్తుతం నడుస్తున్న రైళ్లకు అదనపు బోగీలు ఏర్పాటు చేయాలి. ప్రపంచ స్థాయిలో రైల్వే స్టేషన్లను తీర్చిదిద్దుతున్నారు. కానీ రిజర్వేషన్ బోగీలో మిడిల్ బెర్తలను ఇంకా కొనసాగించడం విస్మయం కలిగిస్తున్నది. ఆధునీకరించిన స్టేషన్ల సముదాయాల వలన రైల్వేశాఖకు ఆదాయం విస్తృత స్థాయిలో లభిస్తుంది. ఇదే స్థాయిలో సగటు ప్రజల జీవన సామర్థ్యం దృష్టిలో ఉంచుకొని అన్ని రైళ్ల తరగతుల టికెట్ ధరలు నిర్ణయించాలి. కొత్త ప్యాసింజర్/ఎక్స్‌ప్రెస్ రైళ్లు ప్రవేశపెట్టి ప్రజలకు అవసరం ఉన్న స్టేషన్లలో హాల్ట్‌లను కొనసాగించాలి, కొత్తగా ఏర్పరచాలి. ప్రజలు సుఖసంతోషాలతో రైలు ప్రయాణం చేయుటకు వీలు కల్పించి భారతీయ రైల్వేను ప్రపంచ పటంలో ఆదర్శవంతమైన వ్యవస్థగా నిలపాలి.

**– దండంరాజు రాంచందర్ రావు**
**9849592958**



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## నిలకడగా సోనియాగాంధీ ఆరోగ్యం



**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ ఆరోగ్యం మెరుగుపడుతోంది. అనారోగ్య సమస్యలతో ఆదివారం ఆమె ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు ఆస్పత్రివర్గాలు తెలిపాయి. ఉదర సంబంధిత సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రిలోని గ్యాస్ట్రో విభాగంలో చేరినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యపరిస్థితిని వైద్యులు నిశితంగా పరిశీలిస్తున్నట్లు ఆస్పత్రి చైర్మన్ అజయ్ స్వరూప్ వెల్లడించారు. ఈనెల 9న సోనియా ఇదే ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కొన్నిరోజుల క్రితం సిమ్లా పర్యటనలో ఉన్న ఆమెకు రక్తపోటు ఎక్కువకావడంతో అక్కడ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్న విషయం తెలిసిందే.

# పర్యాటకులు తెలియక వెళ్లారు

### వంతెన కూలిన ఘటనపై మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్



**ముంబయి :** మహారాష్ట్రలోని ఇంద్రాయణి నదిపై వంతెన కూలిపోయిన ఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. ఆ వంతెన ప్రమాదకరమని కలెక్టర్ ముందే హెచ్చరించారని తెలిపారు. ఆ హెచ్చరికల తీవ్రత తెలియక పర్యాటకులు వంతెనపైకి వెళ్లి ఉంటారని అన్నారు. సోమవారం ముంబైలో జరిగిన విలేకరుల సమావేశంలో ఫడ్నవీస్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఘటన జరగకముందే ఆ వంతెన ప్రమాదకరమని కలెక్టర్ ప్రకటించారు. అక్కడ బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. కానీ ఆ హెచ్చరికల తీవ్రత తెలియక అధిక సంఖ్యలో పర్యాటకులు వంతెన పైకి వెళ్లారు. తుప్పుపట్టిన వంతెన బరువు ఆపలేక కూలిపోయింది.' అని తెలిపారు. అయితే అక్కడ కొత్త బ్రిడ్జి నిర్మాణం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది ఫడ్నవీస్ చెప్పారు. ఆ దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. పర్యాటక ప్రాంతాల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉండగా, ఇంద్రాయణి నదిపై ఇనుప వంతెన కూలిపోయిన ప్రదేశంలో సోమవారం పోలీసులు గాలింపు చర్యలు కొనసాగించారు, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్‌డిఆర్‌ఎఫ్) సహాయక చర్యలను నిలిపివేసింది. మావల్ తహసీల్‌లోని ఇంద్రాయణి నదిపై 32 ఏళ్ల వంతెన ఆదివారం మధ్యాహ్నం కూలిపోవడంతో నలుగురు మరణించగా, 18 మంది తీవ్రంగా గాయపడ్డారు. అయితే జిల్లా పరిపాలన ఆదేశాల ప్రకారం అదృశ్యమైన వారందరినీ లెక్కించినందున, గాలింపు చర్యను నిలిపివేస్తున్నట్లు ఎన్‌డిఆర్‌ఎఫ్ అధికారి తెలిపారు. హెచ్చరిక బోర్డును పట్టించుకోని పర్యాటకుల రద్దీ కారణంగా ఇనుప నిర్మాణం కూలిపోయిందని అధికారుల తెలిపారు. పర్యాటకులు, పిక్నిక్‌లకు ప్రసిద్ధి చెందిన కుండమలలో మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో వంతెన కూలిపోయినప్పుడు 100 మందికి పైగా ప్రజలు ఉన్నారు. రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి, దీని వలన నదికి స్థిరమైన ప్రవాహం లభిస్తుందని అధికారులు తెలిపారు. ఎవరూ ఇంకా తప్పిపోయే అవకాశం లేనప్పటికీ, ముందు జాగ్రత్త చర్యగా, ఎవరైనా ఎక్కడైనా చిక్కుకున్నారా అని స్థానిక రెస్క్యూ గ్రూపులు వన్యజీవ్ రక్షక్ మావల్ సంస్థ, శివదుర్గ్ ట్రెక్కర్ల సహాయంతో గాలింపు చర్యను కొనసాగిస్తున్నామని తలేగావ్ దభాడే పోలీస్ స్టేషన్‌కు చెందిన సీనియర్ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ రాయన్నవర్ అన్నారు. వంతెన కూలిపోయిన తర్వాత ఐదు మోటార్ సైకిళ్ళు నదిలో పడిపోయాయని, వాహన యజమానులను గుర్తించామని, వారిలో ఎక్కువ మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని ఆయన చెప్పారు. ఆదివారం కూడా వంతెన సమీపంలో పోలీసు సిబ్బందిని మోహరించామని అధికారి పేర్కొన్నారు.

# 64 మృతదేహాలు కుటుంబ సభ్యులకు అప్పగింత

### 99 మృతదేహాల గుర్తింపు



**అహ్మదాబాద్ :** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మరణించిన వారి మృతదేహాల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో డిఎన్‌ఎ పరీక్ష ద్వారా ఇప్పటి వరకూ 99 మృతదేహాలను అధికారులు గుర్తించారు. 64 మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. వారంతా ఖేడా, అహ్మదాబాద్, కోట, మహేసానా, భరూచ్, వడోదర, అరవల్లి, ఆనంద్, జునాగఢ్, భావ్‌నగర్, అమ్రేలి, మహిసాగర్, భావ్‌నగర్‌కు చెందిన వారిగా అహ్మదాబాద్ సివిల్ హాస్పిటల్ అదనపు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రజనీష్ పటేల్ తెలిపారు. గతవారం ఎయిర్ ఇండియాకు చెందిన డ్రీమ్‌లైనర్ ఫ్లైట్ అహ్మదాబాద్‌లో కుప్పకూలిన విషయం తెలిసిందే. లండన్ బయల్దేరిన విమానం విమానం అయిన నిమిషాల వ్యవధిలోనే ఓ బిల్డింగ్‌పై కుప్పకూలిపోయింది. ఈ ఘటనలో దాదాపు 270 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు. క్షతగాత్రులు అహ్మదాబాద్‌లోని సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మరోవైపు విమాన ప్రమాద ఘటనపై అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

**రూపానీ మృతదేహం అప్పగింత**


గత వారం అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మరణించిన గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ భౌతికకాయాన్ని సోమవారం ఇక్కడి సివిల్ హాస్పిటల్ అధికారులు ఆయన కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆగస్టు 2016 నుండి సెప్టెంబర్ 2021 వరకు ముఖ్యమంత్రిగా ఉన్న 68 ఏళ్ల రూపానీ, కొవిడ్ తర్వాత గుజరాత్‌ను క్లిష్టమైన కోలుకునే దశలో నడిపించారు. ఈనెల 12న అహ్మదాబాద్‌లో కూలిపోయిన లండన్‌కు చెందిన ఎయిర్ ఇండియా విమానం ఎఐ 171లో ఉన్న 242 మంది ప్రయాణికులు, సిబ్బందిలో ఆయన కూడా ఉన్నారు. రూపానీ మృతదేహం గుర్తుపట్టలేనంతగా కాలిపోవడంతో డిఎన్‌ఎ నమూనాలను అతని బంధువుల నమూనాలతో సరిపోల్చిన తర్వాత ఆదివారం ఆయన మృతదేహాన్ని గుర్తించారు. సోమవారం ఆయన భౌతికకాయాన్ని వారికి అప్పగించిన సమయంలో ఆయన భార్య అంజలి రూపానీ, ఇతర కుటుంబ సభ్యులతో పాటు గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, ఇతర మంత్రులు కూడా సిటీ సివిల్ ఆసుపత్రికి విచ్చేశారు.

### 14 నెలల కనిష్ఠస్థాయికి
## టోకు ధరల ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ :** దేశంలో టోకు ధరల ద్రవ్యోల్బణం (డబ్ల్యుపిఐ) 14 నెలల కనిష్ఠస్థాయికి క్షీణించింది. మే నెలలో ఆహార వస్తువులు, ఇంధనం ధరలు ప్రజలకు ఊరట కలిగించడంతో టోకు ధరల ద్రవ్యోల్బణం 0.3 శాతానికి తగ్గిపోయిందని డబ్ల్యుపిఐ గణాంకాలు తెలియజేశాయి. టోకుధరల ఆధారిత ద్రవ్యోల్బణం ఈ ఏడాది ఏప్రిల్ నెలలో 0.85 శాతంగా నమోదైంది. గత ఏడాది మే నెలలో మాత్రం 2.74 శాతంగా ఉండేది. ఏడాది తర్వాత ఇప్పుడు ఈ ద్రవ్యోల్బణం కనిష్ఠస్థాయికి చేరింది. కేంద్ర పరిశ్రమల మంత్రిత్వ శాఖ సోమవారంనాడు ఒక ప్రకటన విడుదల చేస్తూ, మే నెలలో ద్రవ్యోల్బణం సానుకూల పరిస్థితుల్లో తిరుగాడిందని చెప్పారు. డబ్ల్యుపిఐ డేటా ప్రకారం, ఆహార వస్తువులు మే నెలలో 1.56 శాతం మేరకు ప్రతిద్రవ్యోణాన్ని చవిచూశాయి. అంతకుముందునెలలో మాత్రం ఈ ప్రతిద్రవ్యోల్బణం 0.86 శాతంగా నమోదైంది. కూరగాయలు, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, పప్పు ధాన్యాలు ప్రతికూల ద్రవ్యోల్బణాన్ని చవిచూశాయి. కూరగాయల ప్రతిద్రవ్యోల్బణం మే నెలలో 21.62 శాతంగా నమోదుకాగా, ఏప్రిల్ నెలలో ఇదే ప్రతిద్రవ్యోల్బణం 18.26 శాతంగా నమోదైంది. మే నెలలో ఇంధనం, విద్యుత్ కూడా 2.27 శాతం మేరకు ప్రతి ద్రవ్యోల్బణాన్ని చవిచూశాయి. రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధానంగా వినియోగదారుల ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుంటుంది.

# ఉపాధి హామీ కోతలపై ఖర్గే ధ్వజం

### రోజుకు రూ.400, 150 పనిదినాలు కల్పించాలని డిమాండ్



**న్యూఢిల్లీ :** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మోదీ ప్రభుత్వం నాశనం చేయడానికి ప్రయత్నిస్తోందని, ఈ పథకం అమలులో కోతలు విధించడం 'రాజ్యాంగానికి వ్యతిరేక నేరం' అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. ఆయన తన ఎక్స్ ఖాతాలో సోమవారం ఒక నివేదికను పోస్ట్ చేశారు. అందులో 2025–26 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఖర్చును, దాని వార్షిక కేటాయింపులో తొలిసారి 60 శాతం వద్ద ప్రభుత్వం పరిమితం చేసిందని పేర్కొంది. 'మోదీ ప్రభుత్వం పేదల జీవనాడి అయిన ఉపాధి హామీ పథకాన్ని నాశనం చేయడానికి ప్రయత్నిస్తోంది. ఈ ఏడాది మొదటి 6 నెలలకు ఆ పథకాన్ని ఖర్చు పరిమితిని మోదీ ప్రభుత్వం ఇప్పుడు 60శాతంగా నిర్ణయించింది' అని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం పేదల జేబుల నుండి సుమారు రూ. 25,000 కోట్లను లాక్కోవాలని కోరుకుంటున్నందువల్లే ఇలా చేస్తుందా, ఆ సొమ్మును సంవత్సరం చివరిలో డిమాండ్ ఎక్కువగా ఉన్నప్పుడు తదుపరి ఆర్థిక సంవత్సరంలో విడిగా ఖర్చు చేయాల్సి ఉంటుంది కదా' అని ఖర్గే ప్రశ్నించారు. ఇటీవలి నివేదిక ప్రకారం, కేవలం 7 శాతం కుటుంబాలు మాత్రమే వాగ్దానం చేసిన 100 రోజుల పనిని పొందాయని, ఇది నిజం కాదా అని ఖర్గే నిలదీశారు.'ఆధార్ ఆధారిత చెల్లింపు నిబంధన కారణంగా దాదాపు 7 కోట్ల మంది నమోదిత కార్మికులను ఉపాధి హామీ నుండి ఎందుకు మినహాయించారు? 10 సంవత్సరాలలో మొత్తం బడ్జెట్లో ఈ పథకానికి ఎందుకు తక్కువ కేటాయింపులు జరిగాయి? పేద వ్యతిరేక మోదీ ప్రభుత్వం ఉపాధి హామీ పనివారిని ఎందుకు అణచివేయడానికి కట్టుబడి ఉంది?' అని ఆయన అన్నారు. జాతీయ ఉపాధి హామీపథకం పనివారికి రోజుకు కనీసం రూ. 400 వేతనం నిర్ణయించాలని, సంవత్సరానికి కనీసం 150 రోజులు ఉపాధి ఉండాలనే రెండు డిమాండ్‌లకు తాము కట్టుబడి ఉన్నట్లు ఖర్గే వెల్లడించారు.

# మరో ఎఐ విమానంలో సాంకేతిక లోపం

**ముంబయి :** దేశీయ విమానయాన సంస్థ ఎయిరిండియాలో వరుస ఘటనలు ఆందోళన రేకెత్తిస్తున్నాయి. ఈ సంస్థకు చెందిన బోయింగ్ డ్రీమ్ లైనర్ విమానం అహ్మదాబాద్‌లో కుప్పకూలిన ఘటన మరవకముందే.. మరో విమానంలో సాంకేతికలోపం ప్రయాణికులను కలవరపాటుకు గురిచేసింది. హాంకాంగ్ నుంచి ఢిల్లీ వస్తోన్న ఎయిరిండియా విమానంలో ఈ సమస్యను గుర్తించడంతో దాన్ని వెనక్కి మళ్లించారు. ఎయిరిండియా బోయింగ్ 787–8 డ్రీమ్ లైనర్ విమానం ఎఐ 315 విమానం సోమవారం ఉదయం హాంకాంగ్ విమానాశ్రయం నుంచి బయల్దేరింది. మధ్యాహ్నం 12.20 గంటలకు ఇది ఢిల్లీలో ల్యాండ్ అవ్వాల్సి ఉండగా.. మార్గమధ్యంలో విమానంలో సాంకేతిక లోపం తలెత్తినట్లు పైలట్ ఇన్ కమాండ్ గుర్తించారు. దీంతో అప్రమత్తమైన పైలట్లు ముందుజాగ్రత్త చర్యగా విమానాన్ని వెనక్కి మళ్లించారు. అదృష్టవశాత్తూ ఈ విమానం హాంకాంగ్ ఎయిర్ పోర్టులోనే సురక్షితంగా దిగింది. ప్రయాణికులందరినీ దించేసి విమానంలో అధికారులు తనిఖీలు చేపట్టారు. గతవారం అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కూలిపోయి 270 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఆ ప్రమాదంతో ప్రయాణికులు హడలెత్తిపోతుండగా శని, ఆదివారాల్లో అదే సంస్థకు చెందిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానాల్లో సమస్యలు తలెత్తి ప్రయాణికుల సహనాన్ని పరీక్షించాయి. గువహటి అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి కోల్‌కతాకు వెళ్లాల్సిన విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఏకంగా 18 గంటలు ఆలస్యమైంది. ఇక, ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఘజియాబాద్ నుంచి కోల్‌కతాకు వెళ్లాల్సిన విమానంలో విమానంలో ముందే సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో కొన్ని గంటలు ఆలస్యంగా ఈ విమానం గమ్యస్థానాన్ని చేరింది.

# యువతిపై ర్యాపిడో డ్రైవర్ దాడి



**బెంగళూరు :** అనుకున్న సమయానికి గమ్యం చేరేందుకు చాలా మంది ఉబర్, ఓలా, ర్యాపిడో రైడ్ సేవలను వినియోగించుకుంటున్నారు. అయితే.. ర్యాపిడో బైక్ బుక్ చేసుకున్న ఓ యువతికి డ్రైవర్‌కు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో కోపోద్రికుడైన డ్రైవర్ ఆమెపై దాడికి దిగాడు. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

బెంగళూరులోని ఒక బంగారు ఆభరణాల దుకాణంలో సేల్స్ ఉమెన్‌గా పని చేస్తున్న ఓ యువతి జయనగర్ నుంచి తన గమ్యానికి ర్యాపిడో బైక్ బుక్ చేసింది. ఆమెను బైక్ ఎక్కించుకున్న డ్రైవర్.. యువతిని లొకేషన్‌లో దించాడు. అనంతరం ర్యాష్ డ్రైవింగ్ చేశారంటూ యువతి ఆ వ్యక్తితో వాగ్వాదానికి దిగింది. డబ్బు చెల్లించేందుకు, హెల్మెట్‌ను తిరిగి ఇచ్చేందుకు ఆమె నిరాకరించింది. దీంతో ఇరువురు మధ్య వాగ్వాదం ముదిరింది. అక్కడున్న వారు గొడవను ఆపేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఈ క్రమంలోనే డ్రైవర్ ఆమె పట్ల దారుణంగా వ్యవహరించాడు. యువతిపై చేయి చేసుకోవడంతో ఆమె నేలపై పడిపోయింది. దీనికి సంబంధించిన దృశ్యాలు నెట్టింట వైరల్‌గా మారింది. ఒక మహిళపై చేయి చేసుకోవడం తప్పు అని కొందరు యూజర్లు ఆమెకు మద్దతుగా నిలిచారు. కాగా, ఆ మహిళ ఆ రైడర్ అతివేగంగా వాహనం నడుపుతున్నాడని, సిగ్నల్స్ దాటవేస్తున్నాడని ఆ మహిళ ఆరోపించింది. ఆమె అతన్ని ప్రశ్నించినప్పుడు, వారి మధ్య వాగ్వాదం చెలరేగిందని, అతను ఆమెను చెంపదెబ్బ కొట్టాడని ఒక సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. ఆ మహిళను ఒప్పించినప్పటికీ, ఆమె ఫిర్యాదు ఇవ్వడానికి నిరాకరించింది. అయితే, ఈ విషయంలో పోలీసులు నాన్‌కాగ్నిజబుల్ రిపోర్ట్ (ఎన్‌సిఆర్) దాఖలు చేశారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేపట్టడానికి వీలుగా ఫిర్యాదు ఇవ్వాలని ఆమెకు నోటీసు కూడా పంపామని ఆయన అన్నారు. 'ఈ విషయంలో ఆ మహిళ ఎటువంటి ఫిర్యాదు చేయలేదు. కాబట్టి, ఈ విషయంలో మేము నాన్‌కాగ్నిజబుల్ రిపోర్ట్ దాఖలు చేశాము. ఈ విషయంలో రైడర్‌ను విచారించారు. చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటాము''అని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (సౌత్) లోకేష్ బి జగలసర్ అన్నారు.

# కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుంది

### కేంద్రం జనాభా గణన నోటిఫికేషన్‌పై జైరాం రమేశ్ వ్యాఖ్యలు..!



**న్యూఢిల్లీ :** జనాభా లెక్కలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ పేలవంగా ఉందని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. జనాభా లెక్కల్లో కుల గణన చేర్చడంలో కేంద్రం మౌనంగా ఉందని విమర్శించింది. ఇది ప్రభుత్వం మరో యూటర్న్ కాదా? అని ప్రశ్నించింది. కుల గణను మాత్రమే కాకుండా కులాల వారీగా సామాజిక, ఆర్థిక పారామితులపై వివరణాత్మక డేటా తెలిసేలా తెలంగాణ మోడల్‌ను అనుసరించాలని సూచించింది. 2026–27లో జరుగనున్న జనాభా లెక్కలకు సంబంధించి గతంలో జారీ చేసిన నోటిఫికేషన్ తరహాలోనే ఉందని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ విమర్శించారు. జనాభా లెక్కల కోసం నోటిఫికేషన్‌ను జారీ చేశారని, కానీ, ఇది కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుందని విమర్శించారు. 2025 ఏప్రిల్ 30న జారీ చేసిన నోటిఫికేషన్‌ను పునరుద్ఘాటించిందన్నారు. జాతీయ కాంగ్రెస్ డిమాండ్, ఒత్తిడి కారణంగా ప్రధానమంత్రి కుల గణన డిమాండ్‌కు తలొగ్గారని.. డిమాండ్ చేసిన కాంగ్రెస్ నేతలను అర్బన్ నక్సల్స్‌గా పిలిచారని విమర్శించారు. కేంద్రమే కుల గణన చేస్తామని ప్రకటించిందని.. తాజా నోటిఫికేషన్‌లో కుల గణన గురించి ప్రస్తావించలేదన్నారు. జనాభా లెక్కల్లో తెలంగాణ నమూనాను స్వీకరించాలని జాతీయ కాంగ్రెస్ స్పష్టమైన అభిప్రాయంతో ఉందన్నారు. కుల గణన మాత్రమే కాకుండా.. కులాల వారీగా సామాజిక, ఆర్థిక పరిస్థితికి సంబంధించి వివరణాత్మక సమాచారం సేకరించాలన్నారు. తెలంగాణలో జరిగిన కుల గణనలో 56 ప్రశ్నలు అడిగారని జైరాం రమేశ్ పేర్కొన్నారు. 56 అంగుళాల ఛాతీ ఉందని చెప్పుకునే వ్యక్తికి 16వ జనాభా లెక్కల్లో 56 ప్రశ్నలు అడిగేంత అవగాహన.. ధైర్యం ఉందా? అనేది ప్రశ్న అన్నారు. కేంద్రం ఈ రోజు జారీ చేసిన నోటిఫికేషన్‌లో కొత్తగా ఏముందని ప్రశ్నించారు. జమ్ముకశ్మీర్, హిమాచల్, ఉత్తరాఖండ్‌లలో 2026 అక్టోబర్‌లో, భారతదేశంలోని ఇతర రాష్ట్రాల్లో 2027 మార్చిలో జనాభా లెక్కలు జరుగుతాయని అందులో ఉందని.. జనాభాలెక్కల గురించి మాత్రమే ఉందని.. కులం గురించి ఎందుకు ప్రస్తావించలేదు.. దానిలో కులం గురించి ఎలాంటి సమాచారం ఇవ్వలేదు.. ఎన్ని ప్రశ్నలు ఉంటాయి.. అది కేవలం లెక్కింపు అవుతుందా? లేదంటే సామాజిక, ఆర్థిక పరిస్థితిపై ప్రశ్నలు ఉంటాయా? అన్నదానిపై ఏమీ సమాచారం లేదన్నారు. ముఖ్యాంశాల్లో నిలిచేందుకే నోటిఫికేషన్ జారీ చేశారని.. కుల గణనలో తెలంగాణ మోడల్‌ను జాతీయ స్థాయిలో అనుసరించాలని ఒత్తిడి తెస్తామన్నారు.

### ఇరాన్‌లో భారత విద్యార్థుల భద్రతపై
## దౌత్యకార్యాలయం పర్యవేక్షణ

న్యూఢిల్లీ : ఇరాన్‌లో చదువుకుంటున్న భారత విద్యార్థుల భద్రత విషయంపై మనదేశ దౌత్యకార్యాలయం నిరంతరం పర్యవేక్షణ చేస్తోంది. కొన్ని సందర్భాలలో వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే విషయాన్ని కూడా జాగ్రత్తగా పరిశీలిస్తున్నది. ''టెహ్రాన్‌లో ఉన్న భారతదేశ దౌత్యకార్యాలయం అక్కడ చదువుకుంటున్న మనదేశ విద్యార్థుల భద్రత గురించి చాలా నిశితంగా పరిశీలన చేస్తోంది.
అక్కడి పరిస్థితులను, భారత విద్యార్థులను సురక్షిత ప్రదేశానికి చేర్చే విషయంపైన పరిశీలన చేస్తున్నది'' అని విదేశాంగమంత్రిత్వశాఖ సోమవారంనాడు ఒక ప్రకటన చేసింది. ఇరాన్‌లోనే ఏదైనా సురక్షిత ప్రదేశం ఉంటే అక్కడకు భారత విద్యార్థులను తరలించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొంది. ప్రతికూల పరిస్థితులు ఎదురైతే భారత విద్యార్థులు చాలా అప్రమత్తంగా వ్యవహరించాలని, అవసరం లేకుండా బయటకు రావొద్దని ఇళ్ళల్లోనే ఉండాలని కోరింది.


**BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM**

**DISPUTE NO. 768 OF 2024**

**M/S.SMemu Unnamu Chit Funds Private Limited**, D.No. 6-6-98, 6-8-98/1,2, 2nd Floor, Beside HDFC Bank, Ganesh Basthi Kothagudem, Bhadradri Kothagudem Dist. Represented by its Branch Manager Cum Foreman, .........**DISPUTANT**

VERSUS

**Mr. Lalu Maloth & Others**

To
1. Lalu Maloth, S/o.Ragya, HNo. 5-61, Harilal Thanda, Sarvaram, Sujathanagar Mandal, Bhadradri Kothagudem District - 507120, Mobile No. 9010086197
2. Ashok, s/o. Balu, HNo. 3-42, Line Thanda, Kalavarigudem, Sujathanagar Mandal, Bhadradri Kothagudem District - 507120, Mobile No. 8008109089
3. Guguloth Madhu, s/o. Balu, H No. 3-42, Line Thanda, Kalavarigudem, Sujathanagar Mandal, Bhadradri Kothagudem District - 507120, Mobile No. 9701740588
4. Maloth Gopi, s/o. Ramdas, H No. 740/2, Gopa Thanda, Sarvaram, Sujathanagar Mandal, Bhadradri Kothagudem District - 507120, Mobile No. 772660868
5. Banoth Rama Krishna, s/o. Hariya, H No. 2-47, Giddavarigudem Thanda, Kothagudem, Bhadradri Kothagudem District - 507112, Mobile No. 9908773684

........**OPPONENTS**

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of **Rs. 11,99,600/-** against you and others and where as the above Arbitration / Dispute is posted to **15.07.2025** for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits / Arbitrator, Khammam on the above said date at **11:00 AM** the matter will be determined setting you exparte.

**Chit Arbitrator, Deputy Registrar of Chits, Khammam.**



**BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM**

**DISPUTE NO. 769 OF 2024**

**M/S.SMemu Unnamu Chit Funds Private Limited**, D.No. 6-6-98, 6-8-98/1,2, 2nd Floor, Beside HDFC Bank, Ganesh Basthi Kothagudem, Bhadradri Kothagudem Dist. Represented by its Branch Manager Cum Foreman, .........**DISPUTANT**

VERSUS

**Mr. Devaraj Lavudya & Others**

To
1. Devaraj Lavudya, s/o. Ramesh, Age: 24 years, KTPS Employee, r/o. H No. Muthyalampadu,Tekulapalli, Bhadradri Kothagudem District - 507101, Mobile No. 9658553758
2. Jilla Prasanth, S/o. Venbkateswarlu, Age: 30 years, Occ: ELS, South Central Railway, r/o. HNo. 6-1-34, Sai Nagar, Domakal, Mahabubabad District - 506381, Mobile No. 9676102787
3. Amgoth Bhaskar, s/o. Somla, Age: 33 years, Business, r/o. H No. 3-72, Ayodhya Nagar, Mahabubabad Town, Mahabubabad District 506101, Mobile No. 9010742549.

........**OPPONENTS**

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of **Rs. 92,710/-** against you and others and where as the above Arbitration / Dispute is posted to **15.07.2025** for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits / Arbitrator, Khammam on the above said date at **11:00 AM** the matter will be determined setting you exparte.

**Chit Arbitrator, Deputy Registrar of Chits, Khammam.**



**BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM**

**DISPUTE NO. 761 OF 2024**

**M/S.SMemu Unnamu Chit Funds Private Limited**, D.No. 6-6-98, 6-8-98/1,2, 2nd Floor, Beside HDFC Bank, Ganesh Basthi Kothagudem, Bhadradri Kothagudem Dist. Represented by its Branch Manager Cum Foreman, ........**DISPUTANT**

VERSUS

**Mr. David Raju Gaddam & Others**

To
1. David Raju Gaddam, s/o. Sammuel, age: 66 Years, Occ: Business, r/o. Q No. D/332, Rudrampur, Chunchupalli Mandal, Bhadradri Kothagudem District - 507119
2. Ramilla Hanok Raju, s/o. Mallaiah, Age: 54 years, Occ: Sc Company Emplyee, r/o. Q No. D/337, NALA Area, Rudrampur, Chunchupalli Mandal, Bhadradri Kothagudem District - 507119
3. Ramilla David Raju, s/o. Mallaiah, age: 55 Years, Occ: SCCL Employee, r/o. Q No. C/361, Near Park, Rudrampur, Chunchupalli Mandal, Bhadradri Kothagudem District - 507119
4. Mallu Pulla Reddy, s/o. Venkata Rami Reddy, Age: 62 years, Occ: SC Company Employee, r/o. H No. 15-6-8/2, SCB Nagar, Raavara, Chunchupalli Mandal, Bhadradri Kothagudem District 507119
5. Bum Bhaskar, s/o. Laxmaiah, Age: 57 years, Occ: SC Company Employee, r/o. Q No. D/325, NALA Area, Rudrampur, Chunchupalli Mandal, Bhadradri Kothagudem District - 507119
6. Vanga Maneswara Rao, s/o. Rajeeru, Age: 50 years, Occ: SC Company Employee, r/o. QNo. D/147, Club Area, Rudrampur, Chunchupalli Mandal, Bhadradri Kothagudem District - 507119
7. GK Swapna Latha, w/o. David Raju, Age: 41 years, Occ: ITC Employee, r/o. B- Block 2002, ITC Colony, Sarapaka, Bhurgampahad Mandal, Bhadradri Kothagudem District - 507111

........**OPPONENTS**

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of **Rs. 4,28,015/-** against you and others and where as the above Arbitration / Dispute is posted to **15.07.2025** for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits / Arbitrator, Khammam on the above said date at **11:00 AM** the matter will be determined setting you exparte.

**Chit Arbitrator, Deputy Registrar of Chits, Khammam.**



**BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM**

**DISPUTE NO. 762 OF 2024**

**M/S.SMemu Unnamu Chit Funds Private Limited**, D.No. 6-6-98, 6-8-98/1,2, 2nd Floor, Beside HDFC Bank, Ganesh Basthi Kothagudem, Bhadradri Kothagudem Dist. Represented by its Branch Manager Cum Foreman, ........**DISPUTANT**

VERSUS

**Mr. Ravi Kiran Kura & Others**

To
1. Ravi Kiran Kura, s/o. Rajasekharam, Age: 41 years, Occ: Private Employee, r/o. H No. 3-2-8,Old Municipality Road, Paloncha Town & Mandal, Bhadradri Kothagudem District - 507115, Mobile No. 8074861717
2. Kancharla Venkateswarlu, S/o. Nagaiah, Age: 53 years, Occ: PA, KTPS, Paloncha, r/o. HNo. 2-2-61, Intermediate Colony, KTPS, Paloncha Town & Mandal, Bhadradri Kothagudem District - 507115, Mobile No. 9014803548
3. Vallapu Yakaiah, S/o. Bakkaiah, Q No, Age: 55 years, Occ: Pa, KTPS, Paloncha, r/o. Q No.BH-61, Intermediate Colony, KTPS, Paloncha Town & Mandal, Bhadradri Kothagudem District 507115, Mobile No. 9502444299
4. Gaddam Venkata Ramaiah, S/o. Ramulu, Age: 47 years, Occ: Sanitary Jawan, Paloncha Municipality, r/o. H No. 3-1-11, Ramananda Theerdha Colony, Old Paloncha, Paloncha Town & Mandal, Bhadradri Kothagudem District - 507115, Mobile No. 9849327683
5. Charla Suresh Babu, s/o. Adaiah, Age: 39 years, Occ: JPA, KTPS, Paloncha, r/o. Q No. H-239, Intermediate Colony, KTPS, Paloncha Town & Mandal, Bhadradri Kothagudem District-507115, Mobile No. 9501432522
6. Settipalli Sree Ramachandar Rao, S/o. Satyam, Age: 54 years, Occ: ADK/Shift/CHP, KTPS, Paloncha, r/o. 606, TS GENCO Colony, Paloncha Town & Mandal, Bhadradri Kothagudem District - 507115, Mobile No. 9491289765

........**OPPONENTS**

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of **Rs.5,24,155/-** against you and others and where as the above Arbitration / Dispute is posted to **15.07.2025** for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits / Arbitrator, Khammam on the above said date at **11:00 AM** the matter will be determined setting you exparte.

**Chit Arbitrator, Deputy Registrar of Chits, Khammam.**



**BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM**

**DISPUTE NO. 763 OF 2024**

**M/S.SMemu Unnamu Chit Funds Private Limited**, D.No. 6-6-98, 6-8-98/1,2, 2nd Floor, Beside HDFC Bank, Ganesh Basthi Kothagudem, Bhadradri Kothagudem Dist. Represented by its Branch Manager Cum Foreman, .........**DISPUTANT**

VERSUS

**Mr. Jaleel Khan Mohammad & Others**

To
1. Jaleel Khan Mohammad, S/o. Jani Khan Mohammad, Age: 37 years, occ: Private Employee, r/o. Q No. Spl-D, PV Colony, Manuguru Town & Mandal, Bhadradri Kothagudem District -507123.
2. Sayed Shakir Mohiuddin, S/o. Abdul Jabbar Syed, Age: 52 years, occ: Deputy Manager, SC Company Limited, Kothagudem, r/o. H No. 4-2-103/1, Ram Nagar, Chunchupalli Mandal, Bhadradri Kothagudem District - 507101.
3. Mohammd Mujaahid Khan, S/o. Mahaboob Khan Mohammad, Age: 55 years, occ: JPA, KTPS, Paloncha, r/o. H No. 2-2-92/1, Housing Boardc Colony, Chunchupalli Mandal, Bhadradari Kothagudem District - 507101.
4. Yadha Madhu Babu, S/o. Nagabhushanam, Age: 57 years, Occ: General Mazdoor, SC Company, Manuguru, r/o. H No. 7-1-333/78, Adarsh Nagar Colony, Manuguru Town & Mandal, Bhadradri Kothagudem District - 507117.

.......**OPPONENTS**

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of **Rs. 2,53,256/-** against you and others and where as the above Arbitration / Dispute is posted to **15.07.2025** for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits / Arbitrator, Khammam on the above said date at **11:00 AM** the matter will be determined setting you exparte.

**Chit Arbitrator, Deputy Registrar of Chits, Khammam.**



**BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM**

**DISPUTE NO. 764 OF 2024**

**M/S.SMemu Unnamu Chit Funds Private Limited**, D.No. 6-6-98, 6-8-98/1,2, 2nd Floor, Beside HDFC Bank, Ganesh Basthi Kothagudem, Bhadradri Kothagudem Dist. Represented by its Branch Manager Cum Foreman, ........**DISPUTANT**

VERSUS

**Mr. Pavan Kumar Yerabolu & Others**

To
1. Pavan Kumar Yerabolu, s/o. Omkar, H No. 9-2-86, Teachers Colony, Bhadrachalam, Bhadradri Kothagudem -507111
2. Neelapu Guru Murthy, s/o. Murthy, I No. 2-92, Mandalapalli, Khammam Mandal, Khammam District-507306, Mobile No. 9573294502
3. Machavarapu Vara Prasad Rao, s/o. Rama Rao, H No. 7-61, Gandhi Nagar, Peraigudem, Bhadradri Kothagudem District - 507301, Mobile No. 9705665614
4. Teki Venkata Narayana Rao, s/o. Venkaiah, H No. 7-28/1, Bhagath Singh Center, Aswaraopeta, Bhadradri Kothagudem District-507306, Mobile No. 7659995555
5. Shaik Lalbee, w/o. Shaik Babji, H No. 2-47, Peraigudem, Aswaraopeta, Bhadradri Kothagudem District-507301, Mobile No. 9502149613
6. Manyam Ramesh, s/o. Satyanarayana, H No. 1-145, Main Road, Dammapeta, Dammapeta Mandal, Bhadradri Kothagudem District- 507306, Mobile No. 9490145800.

........**OPPONENTS**

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of **Rs. 4,85,357/-** against you and others and where as the above Arbitration / Dispute is posted to **15.07.2025** for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits / Arbitrator, Khammam on the above said date at **11:00 AM** the matter will be determined setting you exparte.

**Chit Arbitrator, Deputy Registrar of Chits, Khammam.**



**BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM**

**DISPUTE NO. 765 OF 2024**

**M/S.SMemu Unnamu Chit Funds Private Limited**, D.No. 6-6-98, 6-8-98/1,2, 2nd Floor, Beside HDFC Bank, Ganesh Basthi Kothagudem, Bhadradri Kothagudem Dist. Represented by its Branch Manager Cum Foreman, ........**DISPUTANT**

VERSUS

**Mr. Ramesh Babu S & Others**

To
1. Ramesh Babu S, S/o.Venkata Ratnam, Age: 66 years, Occ: Nil, r/o. HNo. 14-1-71, Venkateswara Colony, Bhadrarchalam, Bhadradri Kothagudem District - 507111.
2. Vemulapalli Mani Kumar, s/o. Srinivas, Age: 38 years, Occ: E- A& P, OS, TS GENCO, KTPS, Paloncha, r/o. H No. 53/A Colony, KTPS, Paloncha, Bhadradri Kothaugdem District - 507115.
3. Dharmarjula Srinivasa Rao, s/o. Chandraiah,, Age: 59 years, Occ: FM-IV, TS GENCO< KTPS, Paloncha, r/o. H No. 1-3-92, Old Paloncha, Paloncha Bhadradri Kothaugdem District - 507115.
4. Bavandla Ramesh, s/o. Anjaneyulu, Age: 52 years, Occ: FM-I, TS GENCO, KTPS, Paloncha, R/o. F-572, B Colony, Opp KTPS Hospital, Paloncha Bhadradri Kothaugdem District - 507115
5. Sunnam Mallaiah, s/o. Laxmaiah, Age: 54 years, Occ: Lab Assistant, TTWR College, Dammapeta, r/o. H No. 19-113, Thallagomuru, Sarapaka, Burgampahad, Bhadradri Kothagudem District - 507114
6. Yalagandula Venkateswarlu, s/o. Lingaiah, Age: 56 years, Occ: Accounts Officer, APGVB, Bhadrachalam, r/o. 1-1, Ganesh Street, Majid Road, Sarapaka Bhadradri Kothaugdem District - 507128.

........**OPPONENTS**

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of **Rs.1,47,161/-** against you and others and where as the above Arbitration / Dispute is posted to **15.07.2025** for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits / Arbitrator, Khammam on the above said date at **11:00 AM** the matter will be determined setting you exparte.

**Chit Arbitrator, Deputy Registrar of Chits, Khammam.**



**BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM**

**DISPUTE NO. 766 OF 2024**

**M/S.SMemu Unnamu Chit Funds Private Limited**, D.No. 6-6-98, 6-8-98/1,2, 2nd Floor, Beside HDFC Bank, Ganesh Basthi Kothagudem, Bhadradri Kothagudem Dist. Represented by its Branch Manager Cum Foreman, ........**DISPUTANT**

VERSUS

**Mr. Ravi Kumar Nimmala & Others**

To
1. Ravi Kumar Nimmala, s/o. Laxmipathi, Age: 48 yaers, Occ: Private Employee, r/o. H No. 1-6-25, Guunuru Street, Mahabubabad.
2. SK Nazeer Pasha, S/o. Saleem, H No. 6-2-116, Age: 33 years, Occ: Mechanic, Tech-III, Railway Department, Domakal, r/o. H No. 6-2-116, Ambedkar Nagar, Domakal, Mahabubabad District - 506381
3. Alugubelli Amrutha Reddy, S/o. Somi Reddy, Age: 53 years, Occ: Record Assistant, ZPHS, Pathallapadu, Atthamakur, r/o. H No. 3-113/2/1/A, Nayanagar Back side, Vennela High School, Kodad - 508206.
4. Rayaudi Srinivasa Rao, S/o. Satyanarayana, Age: 43 years, Occ: Ration Shop, r/o. H No. 7-2-326/B, Addankivari Veedi, Ambavani Tempul, Khammam - 507001
5. Gollapudi Sudhakar, S/o. Venkanna, Age: 44 years, Occ: Driver, DM & HO, Kothagudem, HNo. 15-1-42/6, Seetharam Nagar Colony, Bhadrachala, Bhadradri Kothagudem District
6. Kattukoju Srinivasa Rao, S/o. Krishnama Chary, Age: 48 years, Occ: Driver, DM & HO, Kothagudem, r/o. H No. 4-199, M P Banjar, Pandurangapuram, Ballipalli, Khammam District -507002

........**OPPONENTS**

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of **Rs.5,40,160/-** against you and others and where as the above Arbitration / Dispute is posted to **15.07.2025** for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits / Arbitrator, Khammam on the above said date at **11:00 AM** the matter will be determined setting you exparte.

**Chit Arbitrator, Deputy Registrar of Chits, Khammam.**



**BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM**

**DISPUTE NO. 767 OF 2024**

**M/S.SMemu Unnamu Chit Funds Private Limited**, D.No. 6-6-98, 6-8-98/1,2, 2nd Floor, Beside HDFC Bank, Ganesh Basthi Kothagudem, Bhadradri Kothagudem Dist. Represented by its Branch Manager Cum Foreman, ........**DISPUTANT**

VERSUS

**Mr. Susheel Kumar Shah & Others**

To
1. Susheel Kumar Shah, S/o. Baldev, Age: 39 years, Occ: E3, ITC Employee, Sarapaka, r/o. HNo. 2-233, Basappa Camp, Sarapaka, Bhdarachala, Bhadradri Kothaugdem District - 507111.
2. Sampally Hanumantha Rao, s/o. Linganna, Age: 35 years, Occ: E3 ITC Employee, Sarapaka, r/o. H No. 5-49/115, Rajiv Nagar, Sarapaka, Bhdarachala, Bhadradri Kothaugdem District -507111.
3. Gollapalli Bramhanandam, s/o. Tharalsa Bhahadoor, Age: 63 years, Occ: Retired Employee, r/o. H No. 11-41, Usha Fancy Right Side, Sarapaka, Bhdarachala, Bhadradri Kothaugdem District 507111.
4. Gonthakori Mahesh, S/o. Appa Rao, Age: 40 years, Occ: E4 ITC Employee, Sarapaka, r/o. HNo. 2-256, Basappa Camp, Sarapaka, Bhdarachala, Bhadradri Kothaugdem District - 507111.

.......**OPPONENTS**

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of **Rs.4,72,602/-** against you and others and where as the above Arbitration / Dispute is posted to **15.07.2025** for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits / Arbitrator, Khammam on the above said date at **11:00 AM** the matter will be determined setting you exparte.

**Chit Arbitrator, Deputy Registrar of Chits, Khammam.**



# జనరల్
STATE & REGIONAL NEWS

## జూలై 14నుంచి 7 నవోదయ విద్యాలయాల్లో తరగతులు ప్రారంభం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం,జగిత్యాల, మహబూబ్‌నగర్, మెద్చల్‌మల్కాజిగిరి, నిజామాబాద్, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో కొత్తగా ఏర్పాటు చేసిన ఏడు నవోదయ విద్యాలయాలు ప్రణాళిక ప్రకారమే ప్రారంభం కానున్నాయని విద్యాశాఖ తెలిపింది. జూలై 14 నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయన్నారు. ఈ మేరకు రాష్ట్రంలో కొత్తగా ఆమోదించిన ఏడు జవహర్ నవోదయ విద్యాలయాల (జెఎన్‌వి) ప్రారంభానికి అవసరమైన ఏర్పాట్లపై హైదరాబాద్‌లో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో నవోదయ విద్యాలయ సమితి హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ టి.గోపాల్ కృష్ణ,అసిస్టెంట్ కమిషనర్లు టి. సూర్య ప్రకాశ్, బి. చక్రపాణి, పాఠశాల విద్యా సంచాలకుడు డాక్టర్ నవీన్ నికోలస్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.ఈ సమీక్షలో మౌలికవసతుల కల్పన, జిల్లా అధికారులతో సమన్వయం, సిబ్బంది నియామకం, విద్యా ప్రణాళికలు తదితర ప్రధాన అంశాలపై చర్చించారు.

## మంగళా భట్ మృతి పట్ల మంత్రి జూపల్లి సంతాపం



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత, ప్రముఖ కథక్ నృత్య కళాకారిణి మంగళా భట్ (మంగళా కులకర్ణి) సోమవారం హైదరాబాద్‌లో అనారోగ్యంతో మరణించారు. ఆమె మృతి పట్ల పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సంతాపం తెలిపారు. హైదరాబాద్‌లో ఆకృతి కళా కేంద్రం ఏర్పాటు చేసి దశాబ్దాలుగా ఎందరో నృత్య కళాకారులను ఆమె తీర్చిదిద్ది, నిజమైన మార్గదర్శకురాలిగా నిలిచారని పేర్కొన్నారు. భర్త రాఘవరాజ్ భట్తో కలిసి భారతీయ నృత్య కళకు ప్రపంచ వ్యాప్తంగా అద్వితీయమైన గుర్తింపును అందించారని, కథక్ కళకు ఆమె ఎనలేని సేవ చేశారని కొనియాడారు. మంగళా భట్ మరణం యావత్ కళాప్రపంచానికి తీరని లోటని అన్నారు. ఆమె కుటుంబ సభ్యులకు, శిష్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మంగళా ఆత్మకు సద్గతులు కలగాలని ప్రార్థించారు.

## కెటిఆర్‌ను ఎందుకు మాటి మాటికీ విచారణకు పిలుస్తున్నారు : శ్రీనివాస్‌గౌడ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రభుత్వంలో ఒక పద్ధతి ఉందా?, పాలన ఉందా?, కెటిఆర్‌ను మాటి మాటికీ ఎందుకు విచారణకు పిలుస్తున్నారని బిఆర్ఎస్ మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వానికి దమ్ముంటే ఫార్ములా ఈ కారు రేసింగ్ కోసం విదేశీ సంస్థకు ఇచ్చిన డబ్బులను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రూ. 40 కోట్లు ఎక్కడికి పోలేదని, భద్రంగా ఉన్నాయని,కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. భవిష్యత్ ఎలక్ట్రికల్ వెహికిల్‌దేనని, ఫార్మూల ఈ కార్ రేస్‌ను కెటిఆర్ తీసుకొచ్చారన్నారు.

## కెసిఆర్,హరీశ్, కెటిఆర్‌పై బూరదజల్లే ప్రయత్నం : సబితాఇంద్రారెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఫార్ములా ఈ కార్ రేసింగ్‌తో తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు వచ్చిందని, కక్షపూరితంగా కాంగ్రెస్ ప్రభుత్వం కెటిఆర్‌పైన బూరదజల్లే ప్రయత్నం చేస్తోందని బిఆర్ఎస్ మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి ఆరోపించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంఎల్ఏలు సునీతా లక్ష్మారెడ్డి,కోవా లక్ష్మి తో కలిసి సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ కెసిఆర్, హరీశ్‌రావు, కెటిఆర్‌పైన ప్రభుత్వం బురద జల్లే ప్రయత్నాలు సఫలం కాబోవన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కేవలం రాజకీయ కక్షతోనే కెటిఆర్‌ను విచారించడం సబబు కాదని సూచించారు.

**హరీశ్ రావుకు అస్వస్థత ...కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స**

మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు స్వల్ప అస్వస్థత గురవ్వడంతో ఆయనను చికిత్స నిమ్మితం బేగంపేటలోని కిమ్స్ ఆస్పత్రిలో చేరిపించారు. హరీశ్‌రావు వైరల్ ఫీవర్‌తో బాధ పడుతున్నారు. ఫార్మూలా ఈ కార్ రేసు కేసులో విచారణ నిమ్మితం హరీశ్‌రావు సోమవారం ఉదయమే తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. కాగా సాయంత్రం 7 గంటలకు ఆయన అస్వస్థతకు గురికావడంతో వెంటనే ఆయనను కిమ్స్ ఆసుపత్రిలో చేరిపించారు.

## యోగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంచుతుంది

ప్రభుత్వ హోమియో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.లక్ష్మీ దేవి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రతిరోజు యోగా తో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంచుతుందని చార్మినార్ ప్రభుత్వ హోమియో ఆసుపత్రి, సూపరింటెండెం,ట్ డాక్టర్ పి. లక్ష్మి దేవి అన్నారు. యోగా ఒత్తిడి నిర్వహణ, మానసిక ఆరోగ్యం, మైండ్ఫుల్నెస్, బరువు తగ్గడం, నాణ్యమైన నిద్రకు మద్దతు ఇస్తుందని శాస్త్రీయ ఆధారాలు చూపిస్తున్నాయని చెప్పారు. చార్మినార్ కోట్ల అలీజాలోని గవర్నమెంట్ సిటీ బాలికల హై స్కూల్లో విద్యార్థుల కోసం యోగా ఓరియంటేషన్ సెషన్ ను డాక్టర్ పి. లక్ష్మి దేవి సోమవారం ప్రారంభించారు. దాదాపు 300 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ యోగా సెషన్లో వివిధ యోగా ఆసన పద్ధతులు, వాటి ప్రయోజనాల గురించి విద్యార్థులకు అవగాహన ఆమె కల్పించారు. యోగా పిల్లల పెరుగుతున్న శరీరాలను బలోపేతం చేయడానికి వారి వశ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుందని, యోగా క్రమశిక్షణను నేర్పుతుందని మరియు కోపాన్ని తగ్గిస్తుందని తెలిపారు. పిల్లలు తమను తాము వ్యక్తీకరించుకోవడానికి శారీరక మార్గాన్ని అందించడం ద్వారా తరగతి గదిలో సవాలుతో కూడిన ప్రవర్తనలను యోగా తగ్గిస్తుందని డాక్టర్ పి. లక్ష్మి దేవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్.గోపాలి, ఎం. గీతాంజలి, కె. సాయి ప్రియ, రచనా బిస్వాస్, ఎస్. స్వర్ణ లత. మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పహల్గామ్ ఉగ్రవాదులకు ధనసహాయం
### గుట్టుపై త్వరలో ఎఫ్ఎటిఎఫ్ నివేదిక

**న్యూఢిల్లీ :** తగినంత ధనసహాయం లేకుండా జమ్మూ కశ్మీరు పహల్గామ్ సమీపంలో పాకిస్థాన్ ఉగ్రవాదులు పర్యాటకులను కాల్చిచంపే మారణహోమం సృష్టించలేరని, వారికి ధనసహాయం ఎటునుండి అందిందో తెలియజేసే సమాచారాన్ని త్వరలోనే ఒక నివేదిక ద్వారా బయటపెడతామని ఫైనాన్సియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఆర్థిక కార్యాచరణ చేసే కర్తవ్య నిర్వహణా బృందం) ప్రకటించింది. ఈ ఏడాది ఏప్రిల్ 22వ తేదీన పహల్గామ్‌లో ఉగ్రవాదులు గట్టి పథకం ప్రకారం పర్యాటకులపై కాల్పుల దాడులు చేశారు. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలకు చెందిన 26 మంది పర్యాటకులు ఉగ్రవాదుల కాల్పుల్లో మరణించారు. చాలా అరుదైన పద్ధతులలో ఎఫ్ఎటిఎఫ్ పహల్గామ్ ఘటనపై బహిరంగంగా స్పందించింది. ఈ దాడి ఘటనను ఖండించింది. ఇకమీదట అనేక దేశాల్లో ఉగ్రవాదులకు ధనసహాయం అందే మార్గాలపై చాలా కఠినమైన పర్యవేక్షణ చర్యలను మరింత ముమ్మరం చేస్తామని ఎఫ్ఎటిఎఫ్ ప్రకటించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 24 దేశాలు ఎఫ్ఎటిఎఫ్ జాబితాలో ఉన్నాయి. ఈ దేశాలలో ఏ ఏ సంస్థలు ఇలాంటి అక్రమ చర్యలకు పాల్పడి ధనాన్ని ఉగ్రవాదులకు తరలిస్తున్నాయో తెలుసుకునేందుకు పర్యవేక్షణను ఇకమీదట మరింత ముమ్మరం చేస్తారు. ధనాన్ని తప్పుడు మార్గాల్లో అక్రమంగా తరలించే పద్ధతులను కనిపెట్టి ప్రతి చర్యలు తీకోవడానికి వ్యూహాత్మక పరిష్కారాలను పెంచుతారు. రాబోయే ఆగస్టు నెల 25వ తేదీన ఎఫ్ఎటిఎఫ్ ఆసియా పసిఫిక్ గ్రూపు సమావేశం జరుగుతుంది. ఆ తర్వాత అక్టోబరు 20వ తేదీన ఎఫ్ఎటిఎఫ్ ప్లీనరీ, వర్కింగ్ గ్రూప్ సమావేశాలు జరుగుతాయి. ఈ సమావేశాలలో చర్చించడానికి వీలుగా అక్రమ మార్గాలలో ధనాన్ని తరలించేందుకు పర్యవేక్షణను తప్పుతోవ పట్టించే పాకిస్థాన్ చర్యలకు సంబంధించిన సాక్ష్యాలతో కూడిన పత్రాలను సేకరించి ఆ వివరాలను భారత ప్రభుత్వం సన్నద్ధం చేస్తున్నది. పాకిస్థాన్‌లో ఏ సంస్థలు ఇలాంటి చర్యలు చేస్తున్నాయో జాబితాను భారత్ తయారు చేస్తున్నది.

### 42 శాతం బిసి రిజర్వేషన్లతో
## స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** దేశంలో జనగణనతో పాటే కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నాంపల్లి బిజెపి రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 16 ఏళ్ల తర్వాత జరగనున్న ఈ జనగణన 2027 మార్చి 1 నాటికి పూర్తవనుందన్నారు. ఈ తేదీ నూతన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు నూతన ఒరవడి తెస్తుందన్నారు. జనగణన కోసం 34 లక్షల గణకులు, సూపర్‌వైజర్లు, 1.34 లక్ష మంది సిబ్బంది పనిచేస్తారని కిషన్ రెడ్డి చెప్పారు. ఈసారి జనాభా లెక్కల సేకరణ పూర్తిగా డిజిటల్ విధానంలో ఉంటుందన్నారు. ప్రతి వ్యక్తి వివరాలు భద్రంగా ఉండేలా అనువైన యాప్ రూపకల్పన జరుగుతోందని వెల్లడించారు. స్వాతంత్ర్యం వచ్చాక మొదటిసారి, బిసి జనాభా లెక్కల సేకరణ జరుగుతోందన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం బిసి రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్ని-కలు నిర్వహించాలి..**

తెలంగాణలో స్థానిక సంస్థల (పంచాయతీరాజ్, మున్సిపల్) ఎన్నికలు త్వరలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యంతో 42 శాతం బిసి రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహిస్తామని గతంలో హామీ ఇచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం బిసి రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. మహిళలు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి రిజర్వేషన్లను ముందుగానే ప్రకటించి, పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు సరైన అవగాహనతో ఎన్నికల్లో పాల్గొనేలా రాష్ట్ర ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలన్నారు. బిజెపి స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వతంత్రంగా, సంపూర్ణంగా పాల్గొంటుందన్నారు. అన్ని స్థానాల్లో కూడా స్వతంత్రంగా పోటీ చేస్తుందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నూతన యువతను ప్రోత్సహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ల ప్రకటించిన తర్వాత, దానిపై బిజెపి పోలింగ్ బూత్ కమిటీల నుంచి మొదలు రాష్ట్ర పార్టీ వరకు అన్ని రకాల నిర్ణయం తీసుకుంటుందన్నారు.

**ఫోన్ ట్యాపింగ్‌పై సిబిఐ విచారణ ఎందుకు కోరడంలేదు?**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బిజెపి తరఫున రాష్ట్ర హైకోర్టుకు కూడా వెళ్లామని కిషన్ రెడ్డి అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై సిబిఐ విచారణ ఎందుకు అడగటం లేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సమగ్ర విచారణ జరిగేలా, దోషులకు శిక్షపడేలా సిబిఐ దర్యాప్తునకు రాష్ట్ర న్యాయస్థానం ఆదేశించాలని కోరుతూ బిజెపి తరఫున పిటిషన్ వేశామని, అందుకు అనుగుణంగా హైకోర్టు తీర్పు వస్తుందని ఆశిస్తున్నామని కిషన్ రెడ్డి తెలిపారు.

**బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కేంద్రం ఎటు-వంటి నిర్ణయం తీసుకోలేదు..**

బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. పిఎఫ్ఆర్ (ప్రీఫీజిబిలిటీ రిపోర్ట్)ను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా అధ్యయనం చేయాల్సి ఉందన్నారు. బనకచర్లపై తెలంగాణ నుంచి లేవనెత్తిన అంశంపై ఇప్పటికే ఏపి ప్రభుత్వం ఒక నివేదిక కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖకు, సెంట్రల్ వాటర్ కమిషన్‌కు ఇచ్చిందన్నారు. జల ఒప్పందాలపై విధానాలు, నిబంధనలు, నదులపై ఉన్న మార్గదర్శకాలు, అనేక రాష్ట్రాల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకున్న తర్వాతే సెంట్రల్ వాటర్ కమిషన్ సమగ్రంగా పరిశీలన జరుపుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం తరఫున రాష్ట్ర ప్రభుత్వం సరైన వాదనలు వినిపించాలన్నారు. రెండు రాష్ట్రాలు నీటి పంపకాలు, వరద జలాల విషయంలో ఏమైనా సమస్యలు వచ్చినప్పుడు తప్పకుండా ఆ రాష్ట్రాలతో సంప్రదింపులు జరిపి పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. ఇద్దరు ముఖ్యమంత్రులు చర్చించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కావున ఈ విషయంలో ఉత్తరం రాయడంతో పాటు కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ద్వారా ఏపి ముఖ్యమంత్రిని తెలంగాణ ముఖ్యమంత్రి పిలిచి మాట్లాడేలా చొరవ తీసుకొని, సమస్యలను పరిష్కరించుకోవాలని కిషన్ రెడ్డి సూచించారు.



## నైపుణ్యాభివృద్ధికి కేంద్రంతో కలిసి పనిచేసేందుకు సిద్ధం

మంత్రి శ్రీధర్ బాబు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణను 'స్కిల్ కేపిటల్ ఆఫ్ ది గ్లోబల్'గా మార్చాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ అభివృద్ధికి సహకరించాలని కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి జయంత్ చౌదరిని మంత్రి శ్రీధర్ బాబు కోరారు. సోమవారం మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ , ఎంటర్ప్రెన్యూర్షిప్ (కేంద్ర ప్రభుత్వం), డిప్టారెంట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్(తెలంగాణ) సంయుక్తాధ్వర్యంలో బషీర్ బాగ్ లోని పిజి లా కళాశాలలో ఏర్పాటు చేసిన 'మెగా జాబ్–స్కిల్– లోన్ మేళా'ను కేంద్రమంత్రి జయంత్ చౌదరితో కలిసి ఆయన లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. 'తెలంగాణ యువత ప్రతిభే మా రాష్ట్రానికి ఉన్న అతి పెద్ద ఆస్తి. కానీ.. చాలా మందిలో పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యాలు ఉంటడం లేదు. పరిశ్రమలు, విద్యా సంస్థలు మధ్య నెలకొన్న అంతరాన్ని రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మా ప్రభుత్వం గుర్తించింది' అని వివరించారు. 'అందర్నీ కలుపుకొని పోయే ప్రభుత్వం మాది. నైపుణ్యాభివృద్ధిలోనూ పరిశ్రమలు, నిపుణులను భాగస్వామ్యం చేస్తున్నాం. వారి సహకారంతోనే స్కిల్ యూనివర్సిటీ లో కోర్సులకు రూపకల్పన చేస్తున్నాం. ఇక్కడ శిక్షణ తీసుకున్న యువతలో 80 శాతం మందికి ఉద్యోగాలు లభించాయి' అని వివరించారు. 'మీలో ఎంతో ప్రతిభ ఉంది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మీరు మారాలి. టెక్నాలజీ సాయంతో కొత్త నైపుణ్యాలను నేర్చుకునేందుకు ప్రయత్నించండి. ఓటమికి నిరుత్సాహం చెందకుండా ప్రయత్నం చేస్తూనే ఉండండి. తప్పకుండా మీరు అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారు' అని యువతకు సూచించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని సందర్శించాలని కేంద్ర మంత్రి జయంత్ చౌదరిని ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపి ఆర్.కృష్ణయ్య, ఎంఎల్‌సి అంజి రెడ్డి, తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ అనిల్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

## రైల్వేలో విప్లవాత్మక మార్పులు

దక్షిణ మధ్య రైల్వే జిఎం అరుణ్‌కుమార్ జైన్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు రైల్వే శాఖలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ తెలిపారు. రైల్ నిలయంలో సోమవారం ఆయన యూనిఫైడ్ కమాండ్– కంట్రోల్ సెంటర్, జోనల్ ఇంటర్చేంజ్ మానిటరింగ్ సిస్టమ్ (జెడ్.ఐ.ఎం.ఎస్.), స్టేషన్ ఇన్ఫర్మేషన్ మానిటరింగ్ సిస్టమ్ (ఎస్.ఐ.ఎం.ఎస్)తో పాటు సోలార్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాలకు దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగర్వాల్‌తో పాటు ఇతర ప్రధాన విభాగాల అధిపతులు, సీనియర్ అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

అనంతరం జరిగిన మావేశంలో అరుణ్‌కుమార్ జైన్ మాట్లాడుతూ..రైల్వేలో తాము పర్యావరణ హిత కార్యక్రమాలను ప్రారంభిస్తున్నందుకు ఘర్వంగా ఉందన్నారు. ప్రకృతి వైపరీత్యాల వలన కలిగే ఆటంకాలు, కార్యాచరణ ఆవశ్యకతలు వంటి అత్యవసర పరిస్థితులలో పర్యవేక్షణ , సమన్వయాన్ని మెరుగుపరచడానికి రైల్వే మంత్రిత్వ శాఖ ఆదేశాలకు అనుగుణంగా విపత్తు నిర్వహణ కోసం యూ.సి.సి.సి స్థాపించబడిందన్నారు. ఈ సౌకర్యం హైఎండ్ డిజిటల్ డిస్ప్లేలతో పాటు ఇవి డేటా లాగర్ల నుండి రియల్‌టైమ్ సమాచార సేకరణను అందించే డాష్బోర్డ్, స్టేషన్లు, లోకోలు , సి.సి. టీ. వి నిఘా, ఎఫో. ఓ. ఐ. ఎస్ (ఫ్రైట్ ఆపరేషన్స్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్), సి.ఓ.ఎ(కంట్రోల్ ఆఫీస్ అప్లికేషన్) వంటి వ్యవస్థలతో అనుసంధానించబడిందన్నారు. స్టేషన్ ఇన్ఫర్మేషన్ మానిటరింగ్ సిస్టమ్ (ఎస్.ఐ.ఎం.ఎస్), జోన్ అంతటా కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచడానికి రూపొందించబడిన సెంట్రల్ డేటాబేస్ అని పేర్కొన్నారు. ఈ ప్లాట్ఫామ్ ప్రతి స్టేషన్కు సంబంధించిన కీలకమైన సమాచారాన్ని త్వరితంగా , సక్రమమైన యాక్సెస్ను నిర్ధారిస్తుందన్నారు. ఏటా సుమారు 320,760 యూనిట్ల సౌరశక్తిని ఉత్పత్తి చేయడానికి రూపొందించబడిన ఈ ప్లాంట్ ప్రతి సంవత్సరం దాదాపు 259.8 టన్నుల కార్బన్ ఉద్గారాలను తగ్గిస్తుందని భావిస్తున్నామని తెలిపారు.. 198 కె.డబ్ల్యూ.పి సామర్థ్యం కలిగిన సౌర విద్యుత్ ప్లాంట్ రోజుకు 4.5 యూనిట్ల చొప్పున వర్క్‌షాప్ వార్షిక శక్తి వినియోగ అవసరాలను పూర్తిగా తీరుస్తూ , దీనిని సమర్థవంతంగా 'ఎనర్జీ న్యూట్రల్' వర్క్‌షాప్‌గా మారుస్తుందన్నారు.

### బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు తర్వాతనే
## స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలి

జాజుల శ్రీనివాస్ గౌడ్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బిసి మేధావుల ఫోరం కన్వీనర్ చిరంజీవులు డిమాండ్ చేశారు. సచివాలయం మీడియా పాయింట్ వద్ద సోమవారం వారు మీడియాతో మాట్లాడుతూ రిజర్వేషన్లు అమలు చేయకుండా జూన్ చివరి వారంలో స్థానిక ఎన్నికల నిర్వహిస్తామన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యాఖ్యనించడానికి తాము తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామనడానికి మంత్రి పొంగులేటి ఎవరు ? ఏ హోదాతో ఎన్నికలకు వెళ్తామని అన్నారో వివరణ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. బిసి రిజర్వేషన్ల బిల్లుపై తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి ప్రధానినీ కలవాలని విజ్ఞప్తి చేశారు. బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం బిసి మేధావులు, అఖిలపక్ష పార్టీలు,బిసి సంఘాలతో చర్చించిన తర్వాతనే ఎన్నికలపై నిర్ణయం తీసుకోవాలన్నారు. బిసి రిజర్వేషన్లు 42 శాతం అమలు చేయకుండా ఎన్నికలు నిర్వహించాలని చూస్తే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపటడంతో పాటు ఢిల్లీకి వెళ్లి రాహుల్ గాంధీని కలుస్తామన్నారు. బిసి రిజర్వేషన్లకు సంబంధించి సిఎం రేవంత్‌రెడ్డి,పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్‌లుఅనుకూలంగా ఉన్నప్పటికి కొంతమంది మంత్రులు, అధికారులు వారిని తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారు. నేడు హైదరాబాదులో బిసి సంఘాలు, మేధావులు, కుల సంఘాలతో అత్యవసర సమావేశం ఏర్పాటుచేసి భవిష్యత్ ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని శ్రీనివాస్‌గౌడ్, చీరంజీవులు తెలిపారు.

## ఇంజనీర్ల విశ్వసనీయతకు 'ఆర్‌డిఎస్‌ఎస్' శిక్షణ

(ఆస్కీ) డైరక్టర్ డాక్టర్ జి.రామేశ్వర్ రావు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఆర్‌డిఎస్ఎస్ అనేది డిస్కమ్‌ల సామర్థ్యాన్ని పెంచి ఆర్థిక స్థిరత్వాన్ని మెరుగు పరిచే ఒక అద్భుతమైన మైలురాయి అని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కీ ) డైరక్టర్ డాక్టర్ జి.రామేశ్వర్ రావు అన్నారు. విద్యుత్ సరఫరాలో నాణ్యతను పెంచి ప్రజల్లో విశ్వసనీయతను పెంచడమే కాకుండా వాణిజ్య నష్టాలను తగ్గించడం, సగటు సరఫరా ఖర్చును తగ్గించి ఆదాయాన్ని పెంచడం తదితర విషయాలపై విద్యుత్ శాఖ డిస్కమ్‌లో సూపరింటెండెంట్ ఇంజనీరు స్థాయి వరకు వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న ఇంజనీర్లకు, అధికారులకు ఇచ్చే శిక్షణ కార్యక్రమం గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో సోమవారం ప్రారంభమయింది. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ సహకారంతో కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ పవర్ నిర్వహిస్తున్న రీ వ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (ఆర్.డి.ఎస్.ఎస్) కింద నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమంలో దేశంలోని వివిధ రాష్ట్రాల డిస్కమ్‌లో పనిచేస్తున్న సుమారు 2500 మంది ఇంజనీర్లు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా రామేశ్వర్ రావు మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఉద్యోగుల్లో నైపుణ్యాన్ని పెంచడం వలన అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో పనిచేస్తున్న విద్యుత్ డిస్కమ్ ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చే ఒక అద్భుతమైన అవకాశాన్ని భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ పవర్ , పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌లు సంయుక్తంగా హైదరాబాద్‌లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాకు ఇంతటి బృహత్కరమైన అవకాశాన్ని ఇచ్చినందుకు వారికి కాలేజ్ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ చీఫ్ మేనేజర్, హెచ్ ఆర్ డి బెండపూడి రాజా రమేష్ రీ వ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ ఆశయాలను లక్ష్యాలను వివరించారు.

ఎస్కీ కి ఇచ్చిన ఈ అవకాశాన్ని బాగా ఉపయోగించుకుంటే రాబోయే రోజుల్లో కూడా వారికి మరిన్ని అవకాశాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. పవర్ అండ్ ఎనర్జీ హెడ్ ఉబ్బ విద్యాసాగర్ మాట్లాడుతూ బ్యాచ్‌కు సుమారు 25, 30 మంది ఇంజనీర్లు పాల్గొనే ఈ శిక్షణా కార్యక్రమం వచ్చే ఆరు నెలల వరకు ఉంటుందని, సుమారు ఒక వంద బ్యాచుల్లో సుమారు 2500 మంది ఇంజనీర్లు పాల్గొనే ఈ శిక్షణా కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ, రెనెవబుల్ ఎనర్జీ ట్రాన్స్ మిషన్ విత్ క్లైమేట్ చేంజ్ తదితర విషయాలపై దేశంలోని వివిధ ప్రాంతాల్లో పనిచేసే విషయ నిపుణుల, గొప్ప ఫ్యాకల్టీ ల ద్వారా శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణ నిమిత్తం వచ్చిన సీనియర్ ఇంజనీర్లలో లడఖ్ పవర్ డెవలప్మెంట్ , గోవా డిస్ట్రిబ్యూషన్ కంపెనీ, జమ్ము డిస్ట్రిబ్యూషన్ కంపెనీ, తమిళ నాడు, తిరుపతి, ముంబాయి, హర్యానా విద్యుత్ శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్కీ పవర్ అండ్ ఎనర్జీ విభాగం అధికారులు డాక్టర్ విద్యాసాగర్, శ్రీకాంత్, సరస్వతితో పాటు వివిధ విభాగాల హెడ్స్ పాల్గొన్నారు.

### దేశంలో ఇక నూరుశాతం పోలింగ్ కేంద్రాల్లో
## వెబ్ క్యాస్టింగ్ పర్యవేక్షణ
### బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో ప్రారంభం

**న్యూఢిల్లీ :** దేశంలో ఉన్న అని పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ జరిగే రోజున సంబంధిత తీరుతెన్నులను పర్యవేక్షించేందుకు నూటికి నూరుశాతం వెబ్ క్యాస్టింగ్ అమలు చేయాలని భారత ఎన్నికల సంఘం నిర్ణయించింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అమలులోకి తీసుకురావడం ద్వారా ఇది ప్రారంభం అవుతుంది. దేశంలోని అన్ని రాష్ట్రాలలో ఎన్నికల సంఘం ప్రధానాధికారులకు ఈ మేరకు ఆదేశాలు వెళ్ళాయి. ఇంటర్నెట్ కనెక్టివిటీ ద్వారా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ జరుగుతుందన్న సమాచారాన్ని వారికి చేరవేశారు. ఐతే ఇంటర్నెట్ కనెక్టివిటీ సిగ్నల్స్ అందుబాటులో లేని ప్రాంతాలలో తగనవిధంగా వీడియోగ్రఫీ, ఫోటోగ్రఫీ తదితర ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తారు. బీహార్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ద్వారా మొదటిసారి నూటికి నూరు శాతం వెబ్‌క్యాస్టింగ్‌ను ఎన్నికల సంఘం అమలు చేయనున్నది. పోలింగ్ జరిగే తేదీలలో ఇప్పటివరకూ దేశంలో యాభైశాతం పోలింగ్ కేంద్రాలను మాత్రమే ఆన్‌లైన్ ద్వారా అనుసంధానం చేసి ఓటింగ్ ప్రక్రియను ఎన్నికల సంఘం పర్యవేక్షించేది. కానీ ఇకమీదట పోలింగ్ తేదీలనాడు దేశవ్యాప్తంగా అన్నిచోట్లా పోలింగ్ కేంద్రాలన్నీ వెబ్‌క్యాస్టింగ్ ద్వారాఎన్నికల సంఘం పర్యవేక్షణలోకి వస్తాయి. ఎన్నికల అధికార యంత్రాంగం తమ అంతర్గత అవసరాల నిమిత్తం ఈ వెబ్‌క్యాస్టింగ్ డేటాను ఉపయోగించుకుంటుంది. ఈ ఏడాది చివరిలోపు బీహార్ రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతాయి. ఈ వెబ్‌క్యాస్టింగ్ ప్రక్రియలో పోలింగ్ కేంద్రాలలో పరిస్థితులన్నీ రికార్డు అవుతాయి. ఇప్పటివరకూ యాభై శాతం మేరకు అంటే కేవలం కీలకమైన, సమస్యాత్మకంగా భావించే పోలింగ్ కేంద్రాలలో ప్రక్రియను మాత్రమే రికార్డింగ్ ద్వారా పర్యవేక్షణ చేసేవారు. సిసిటివి కెమెరా, వీడియో రికార్డింగ్ వెబ్‌క్యాస్టింగ్ ఫుటేజ్ వంటి రికార్డింగ్ లేదా ఇతర ఎన్నికల పోలింగ్‌కు సంబంధించిన పత్రాలు,సాక్ష్యాలను బాహటంగా అందరూ పరిశీలించే విధానాన్ని రద్దుచేస్తూ గత ఏడాది డిసెంబరులో ప్రభుత్వ ఎన్నికల నిబంధనలలో మార్పులు తీసుకువచ్చింది. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ఈ పోలింగ్ ప్రక్రియ రికార్డింగ్ వీడియోలను దుర్వినియోగం చేయకుండా అడ్డుకునేందుకే ఈ నిబంధనల్లో మార్పులు తీసుకువచ్చామని ప్రభుత్వం పార్లమెంటులో ప్రకటించింది. భారత ఎన్నికల సంఘం సిఫార్సు మేరకు కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ 1961 నాటి ఎన్నికల ప్రవర్తనా నియమావళిలోని 93వ నిబంధనను సవరించింది. ఈ సవరణ ద్వారా బహిరంగంగా ఇక ఈ విధమైన వెబ్‌క్యాస్టింగ్, ఇతర ఎన్నికల పత్రాలను అందరూ పరిశీలించేందుకు అర్హత ఉండదు. రాష్ట్రస్థాయిలో, జిల్లాస్థాయిలో, అసెంబ్లీ నియోజకవర్గాలస్థాయిలో ఇకమీదట దేశమంతటా వెబ్‌క్యాస్టింగ్ పర్యవేక్షణ–నియంత్రణ కార్యాలయాలను ఏర్పాటు చేస్తారు.వీటిని పర్యవేక్షించడానికి ప్రతిస్థాయిలోనూ నోడల్ అధికారులను ఏర్పాటు చేస్తారు. దీనివల్ల దేశంలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలూ ఆన్‌లైన్ ద్వారా అనేకసార్లు పరిశీలన చేసేందుకు అవకాశం కలుగుతుంది. ఎన్నికల ప్రక్రియను చాలా సన్నిహితంగా, నిశితంగా పరిశీలించడానికి ఈ వెబ్‌క్యాస్టింగ్ ఉపయోగపడుతుంది.

### అక్రమ నిర్మాణ సమయంలో
## కళ్లు మూసుకుంటారా?
### మున్సిపల్ అధికారుల తీరుపై హైకోర్టు ఆగ్రహం

**హైదరాబాద్ :** నగరంలోని అక్రమ నిర్మాణాల విషయంలో మున్సిపల్ అధికారుల తీరుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. భవన నిర్మాణం పూర్తయ్యేవరకు మున్సిపల్ అధికారులు ఏం చేస్తారని ప్రశ్నించింది. నిర్మాణ సమయంలో అధికారులు కళ్లు మూసుకొని తిరుగుతుంటారా? అని మండిపడింది. కోర్టు ఆదేశాలు జారీ చేసిన తర్వాత స్పీకింగ్ ఆర్డర్ ఇస్తారు. ఈలోగా అక్కడ భవన నిర్మాణం పూర్తవుతుంది. ఇక కూల్చివేత పేరుతో డ్రామా ప్రారంభిస్తారు. ప్రాంతాల వారీగా అధికారులున్నా.. అక్రమ నిర్మాణాలు ఎలా జరుగుతున్నాయి? పన్నులు వసూలు చేసేటప్పుడు మాత్రం ఆ భవనం వివరాలన్నీ తెలుస్తాయి అని హైకోర్టు వ్యాఖ్యానించింది. శేరిలింగంపల్లి గుట్టల బేగంపేటలో ఓ భవన నిర్మాణదారుడి పిటిషన్‌పై విచారణ సందర్భంగా హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఆ పిటిషన్‌కు సంబంధించి బిల్డింగ్ రెగ్యులరైజేషన్ స్కీమ్‌పై నిర్ణయం తీసుకునేవరకు యథాతథ స్థితి విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/నారాయణపేట్ :** నారాయణపేట పట్టణంలోని వార్డ్ లకు చెందిన సిఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాసు చేసుకొన్న లబ్ధిదారులకు సోమవారం నారాయణపేటలోని సివిఆర్ భవన్‌లో నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి సలీం, మాజీ మార్కెట్ చైర్మన్ బండి. వేణుగోపాల్, సీనియర్ నాయకులు వకీల్ సంతోష్, సతీష్‌గౌడ్, బోయ శరణప్ప, పట్టణ మహిళా అధ్యక్షురాలు శారద, నాయకులు కర్వ మనోజ్, యూసఫ్ తాజ్, వెంకుగౌడ్, బండి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు మెడికల్ కిట్లు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని 211 అంగన్‌వాడీ కేంద్రాలకు మెడికల్ కిట్లను రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమశాఖ కేటాయించిందని సీడీపీవో రేఖల మమత అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ మెడికల్ కిట్‌లో 16 రకాల వ్యాదలకు మందులు ఉన్నాయని తెలిపారు. అంగన్‌వాడి కేంద్రం పిల్లలకే కాకుండా అంగన్‌వాడి పరిధిలోని పెద్దల కోసం కిట్‌లోని మందులు వాడవచ్చని తెలిపారు. మందులను అంగన్‌వాడి పిల్లలకు, పిల్లల తల్లిదండ్రులకు, సామాన్య ప్రజలకు మందులు ఇస్తామని తెలిపారు. ఇందుకు సెక్టార్ సమావేశాల్లో అంగన్‌వాడి టీచర్లకు ముందులు ఎలా ఇవ్వాలో తెలిపామని, ప్రతి కిట్‌లో ఒక బుక్‌లెట్‌లో వివరాలు ఉన్నాయని ఆమె తెలిపారు. త్వరలో మండలం, పట్టణంలోని అంగన్‌వాడి కేంద్రాలకు అందిస్తామని ఆమె తెలిపారు. ఆమె వెంట బ్లాక్ కోఆర్డినేటర్ కవిత ఉన్నారు.

## సిపిఐ మండల మహాసభల కరపత్రం ఆవిష్కరణ



**ప్రజాపక్షం/వలిగొండ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వలిగొండ మండల 14వ మహాసభలు జయప్రదం చేయాలని మండల కేంద్రంలోని కరపత్రం ఆవిష్కరణ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ సంయుక్తంగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ నిర్మాణ సంస్థగతంగా ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి మహాసభలు జరుపుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, మండల సమితి సభ్యులు ఎలగందుల అంజయ్య, బాలగోని సత్యనారాయణ, సలిగంజి వీరస్వామి, యాస జనార్దన్ రెడ్డి, సల్వాద్రి రవీందర్, కట్ల యాదగిరి, నార్కట్పల్లి మచ్చగిరి, సుద్దాల సాయికుమార్, సలిగంజి కృష్ణ కుమార్, మచ్చ లక్ష్మీనారాయణ, పోషణపోయిన బొందేయ, పులి పలుకుల మల్లేశం, అంబటి అంజయ్య, నరిగె యాదయ్య, బత్తుల బిక్షపతి, తాల్క యాదగిరి పాల్గొన్నారు.



## రైతులు దళారీలను నమ్మొద్దు

రైతు నేస్తంలో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**ప్రజాపక్షం/మునుగోడు:** వ్యవసాయ రంగలో అధిక దిగుబడులు వచ్చేలా రైతులకు వ్యవసాయ అధికారులు సూచనలు చేయాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం వ్యవసాయ అధికారులకు సూచించారు. సోమవారం మునుగోడు నియోజకవర్గ రైతు నేస్తం కార్యక్రమం మునుగోడు మండలం కొంపల్లి గ్రామంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని అనంతరం ఆయన మాట్లాడారు. రైతులు దళారీలను నమ్మకుండా వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు తీసుకొని శాస్త్రీయ విధంగా వ్యవసాయం చేసి అదిక దిగుబడులను సాధించాలన్నారు రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడి కోసం రాష్ట్ర ప్రభుత్వం త్వరగా రైతుల అకౌంట్లో రైతుబంధు జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పద్మజ వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మండలం జూలూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారులు మూటపురం అండాలు ఇంటి నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సోమవారం జిబ్లాక్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో భాగంగా గాయపడిన లబ్దిదారుడు సిర్పంగి సురేష్ ను కొత్తపేట సాయి సంజీవిని హాస్పిటల్‌లో పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిఇంద్రియాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చింతల శ్రీశైలం కుమారుడు కీ,శే, చింతల శ్రావణ్ కుమార్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. కప్రాయిపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి రేణుకుంట లాలయ్య తండ్రి కీ,శే, రామయ్య దశదిన కర్మ సందర్భంగా చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి కుటుంభాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో డిసిసి వైస్ ప్రెసిడెంట్ కళ్లెం రాఘవరెడ్డి, మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు తమ మధుసూదన్ రెడ్డి, గోరంటి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు కాసుల అంజయ్య గౌడ్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సిపిఐ పోరాటాలు

నేడు సిపిఐ మండల మహాసభను జయప్రదం చేయాలి

పార్టీ మండల కార్యదర్శి సిలువేరు దుర్గయ్య

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేదవారికి అందాలనేదే భారత కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతమని, ప్రజా సమస్యల పరిష్కారానికి నేడు తుర్కపల్లి మండల కేంద్రంలోని జెఎం ఫంక్షన్ హాల్లో నిర్వహించే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 18వ మహాసభను జయప్రదం చేయాలని తుర్కపల్లి సిపిఐ పార్టీ మండల కార్యదర్శి సిల్వేరు దుర్గయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుర్కపల్లి మండలంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని, పోడు భూముల రైతులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా దెబ్బతిన్న రోడ్డు మరమ్మతులు పనులు వెంటనే చేపట్టాలని, తుర్కపల్లి నుంచి యాదగిరిగుట్టకి వెళ్లే అసంపూర్తి డబుల్ రోడ్డు నిర్మాణం పనులను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. తుర్కపల్లి జరిగే మహాసభకు సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ, మండల సహాయ కార్యదర్శి కలకుంట్ల సత్యనారాయణ తదితరులు హాజరవుతున్నారని, మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు.

## డంపింగ్ యార్డ్ తొలగించాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నల్లగొండ మండలం చదనపల్లి గ్రామ శివారులో ఏర్పాటుచేసిన నల్లగొండ పట్టణ మున్సిపాలిటి డంపింగ్ యార్డు ను తక్షణమే తొలగించి వేరే ప్రాంతానికి తరలించాలని కోరుతూ సోమవారం చదనపల్లి, ఖాజీరామారం, పెద్ద సూరారం, తానేదార్ పల్లి తదితర గ్రామాల ప్రజలు సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చందనపల్లి గ్రామ శివారులో నల్లగొండ మున్సిపాలిటి వారు చెత్త డంపింగ్ ను ఏర్పాటు చేయడంతో దుర్గంధ వాసన వెదజల్లడంతో ఈ వాసన భరించలే క ప్రజలు అనారోగ్య పాలవుతున్నారన్నారు. అదేవిధంగా ఈ పొగ వలన గత కొద్ది సంవత్సరాలుగా చందనపల్లి, ఖాజీరామారం, పెద్దసూరారం, తానేదార్‌పల్లి ప్రజలు రోడ్డుపై వచ్చే వాహదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనపడకపోవడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని దీంతోపాటు కుళ్ళిన మాంసపు కళేబరాలకై కుక్కలు సైన్య విహారం చేస్తూ వచ్చిపోయే పాదచారుల వాహనదారులపై దాడి చేస్తున్నాయని వెంటనే అధికారులు స్పందించి ఈ డంపింగ్ యార్డు ను వేరే ప్రాంతానికి తరలించగలరని జిల్లా కలెక్టర్ ను కోరారు. కలెక్టర్‌కు వివిధ గ్రామాల ప్రజలు వినతిపత్రం అందించారు.

## రైలుకిందపడి ప్రేమజంట ఆత్మహత్య

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** రైలు కింద పడి ప్రేమ జంట ఆత్మహత్య చేసుకున్న ఘటన భువనగిరి పట్టణ శివారులో రైల్వే ట్రాక్ పై సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జనగాం జిల్లా స్టేషన్ ఘన్పూర్ మండలం నెమలి కొండకు చెందిన మచ్చ శృతి(23), కే.వినయ్ కుమార్(25)గా పోలీసులు గుర్తించారు. ఒకే గ్రామానికి చెందిన వీరివి పక్కపక్క ఇల్లు కావడంతో గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ప్రేమ విషయం వీరి పెద్దలకు తెలియడంతో ప్రేమ వివాహానికి నిరాకరిస్తారని అనుమానంతో ఆదివారం అర్ధరాత్రి తర్వాత భువనగిరి శివారులో అనంతారం ఫ్లైఓవర్ కింద సికింద్రాబాద్ నుంచి వైజాగ్ వైపు వెళ్తున్న రైలు కిందపడి ఆత్మహత్య చేసుకొన్నట్లు తెలుస్తోంది. రైల్వే పోలీసులకు తెలియడంతో పంచనామ నిర్వహించారు. పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు.

# రైతుల పంట పండుతోంది

ఆయిల్‌పామ్ సాగు బహుబాగు

సూర్యాపేట జిల్లాలో ఐదువేల ఎకరాలలో సాగు

ప్రభుత్వం భారీగా ప్రోత్సాహం

సాగుకు ఆసక్తి చూపుతున్న రైతులు

**సూర్యాపేట జిల్లాలో ఆయిల్‌పామ్ పంటను సాగు చేసిన రైతుల పంట పండుతోంది. సాగు బహుబాగుగా ఉందని రైతులు చెబుతున్నారు. జిల్లాలో ఐదువేల ఎకరాల్లో పంట సాగవుతుంది. ప్రభుత్వం రైతులకు భారీ ప్రోత్సాహం అందిస్తుండంతో పంట సాగుకు ఆసక్తి చూపుతున్నారు.**



**ప్రజాపక్షం/సూర్యాపేట:** సూర్యాపేట జిల్లాలో నాలుగేండ్ల క్రితం సాగుచేసిన ఆయిల్‌పామ్ పంట చేతికి వస్తుండడం.. మరో వైపు గెలల ధర భారీగా పెరగడంతో రైతుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. ఇన్నాళ్లు సాగు చేయాలనుకున్న రైతులు కూడా ఇప్పుడు ఆయిల్‌ఫామ్ ను సాగు చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. దీంతో జిల్లాలో సాగు పెరుగుతుంది. జిల్లాలో ప్రస్తుతం 4885 ఎకరాల్లో ఆయిల్‌ఫామ్ సాగు ఉందని, ఆయిల్‌ఫామ్ పథకంలో పెట్టిన టార్గెట్‌లో ఇప్పటి వరకు 450 ఎకరాలు ఎకరాల్లో తాజాగా పంట చేతికి వస్తుండటంతో పంటను చూసిన ఇతర రైతులు ఆయిల్‌ఫామ్ సాగుకు ఆకర్షితులవుతున్నారు.

**ఏటా పెరుగుతున్న సాగు :** రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు పలు చర్యలు తీసుకుంటోంది. దిగుబడి వచ్చేంత వరకు అంతర పంటల సాగుతో అదనపు ఆదాయం పొందవచ్చు. వరి, పత్తి, పంటలతో పోల్చితే రైతులు తక్కువ పెట్టుబడి, తక్కువ శ్రమతో మంచి లాభాలు సాధించే అవకాశం ఉంది. దీంతో గత నాలుగేండ్లుగా జిల్లాలో ఆయిల్‌పామ్ గణనీయంగా పెరుగుతుంది.

**ఒక్కసారి నాటితే 30 ఏళ్లదాక దిగుబడి :** ఆయిల్‌పామ్ మొక్కలను ఒకసారి నాటితే 30 ఏండ్ల వరకు దిగుబడి వస్తుంది. నాటిన నాలుగోయేడు నుండి పంట చేతికి వస్తుంది. మొదటి నాలుగేండ్ల వరకు ప్రభుత్వమే నిర్వహణ ఖర్చులు భరిస్తున్నది. మొదటి మూడేండ్లు మొక్కజొన్న, పత్తి, వేరుశనగా లాంటి పంటలను అంతర పంటగా సాగు చేసుకోవచ్చు. నాలుగోయేడు నుంచి పంట దిగుబడి వస్తుంది. ఎకరాకు కనీసం 10 టన్నులకు తక్కువ కాకుండా దిగుబడి వస్తుంది. చెట్టు పెరిగే కొద్ది మెలకువలు పాటిస్తూ 15 నుంచి 20 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. ఇటీవల సూర్యాపేట జిల్లాలో మొదటి కాతలోనే 10 టన్నుల దిగుబడి రావడం గమనార్హం.

**ఆయిల్‌ఫామ్‌కు ప్రోత్సాహం:** వరి, ఇతర సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా రైతులకు లాభాలు తెచ్చి పెట్టే ఆయిల్‌పామ్ సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది. నూనె వినియోగానికి తగినట్టు పంట లేకపోవడంతో ఏటా దిగుమతి చేసుకోవాల్సి వస్తుంది. ఫలితంగా దాయం కోల్పోవడంతో పాటు అధిక ధరలకు నూనెలను కొనుగోలు చేయాల్సి వస్తుంది. దీనిని నివారించేందుకు ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగుకు సబ్సిడీలు, ప్రోత్సాహకాలు అందిస్తుంది. రాష్ట్రంలో గత 202021 నుంచి ఆయిల్‌పామ్ సాగుచేసే రైతులకు మొదటి నాలుగేండ్లలో అంతర పంటల సాగుకు కలుపు తీయడానికి ఇతర నిర్వాహణ ఖర్చుల కోసం ఎకరానికి రూ. 2400 ఆర్థిక సాయం అందిస్తోంది. మార్కెట్ లో రూ.193 నుండి రూ.200 ఉండే ఆయిల్‌ఫామ్ మొక్కలను సబ్సీడీతో రూ.20 కే రైతులకు అందిస్తోంది. డ్రీప్ సౌకర్యం కల్పించేందుకు యూనిట్ ఖర్చులో ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం, బిసిలకు 90శాతం, ఇతరులకు 80శాతం సబ్సిడీగా అందిస్తోంది.

**ఆయిల్‌పామ్ సాగుపై రైతుల్లో ఆసక్తి :** గతంలో వేసిన ఆయిల్‌ఫామ్ పంట నేడు చేతికి వస్తుండటం... మరో వైపు గెలల భారీగాధర పలుకుతుండంతో రైతులు ఆయిల్‌ఫామ్ సాగుకు ముందుకు వస్తున్నారని జిల్లా ఉద్యానవన తీగల నాగయ్య అన్నారు. రైతుల అనుమానాలు నివృత్తి అవుతుండడంతో సాగుకు ఉత్సాహం చూపిస్తున్నారు. ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తోంది. పండించిన గెలలను మండలంలోని కలెక్షన్ పాయింట్ లను ఏర్పాటు చేసి రైతుల నుండి నేరుగా కొనుగోలు చేస్తుంది. దీంతో ఆయిల్‌పామ్ పండించే రైతుల పంట అమ్ముకోవడం చాల సులభంగా ఉందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ ఉండొద్దు

యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

వివిధ ప్రాంతాల ప్రజల నుండి 59 అర్జీలు



**ప్రజాపక్షం/యాదాద్రి :** వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 59 అర్జీలను,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 37, జిల్లా పంచాయతీ శాఖ 8, ట్రాన్స్కో 3, జిల్లా పరిషత్ 2, జిల్లా సంక్షేమ శాఖ 2, ఆర్.టి.సి, మున్సిపాలిటీ, ఈ.డి. యం, సర్వే ల్యాండ్స్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎస్సీ కార్పొరేషన్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, శానిటేషన్, సీజనల్ వ్యాధులు, మిషన్ భగీరథ, అంగన్వాడీ, భూ భారతి , విద్య సంస్థలు, సంబంధిత శాఖల అధికారులందరూ తమ శాఖల పనుల పై దృష్టి సారించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాలలో ఉన్న మంచి నీటి ట్యాంకర్లను ఎప్పటికపుడు శుభ్రపరచలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాల తరగతి గదులలో ప్రతి రోజు శానిటేషన్ కొనసాగించాలన్నారు. డ్రైనేజ్ పైపులు లీకేజీ కాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. పాఠశాలలో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూడాలన్నారు. మండలాల్లో జరుగుతున్న రెవెన్యూ భూ భారతి సదస్సులు ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలలో రైతు భరోసా జమ

**ప్రజా పక్షం/నల్లగొండ :** రైతు భరోసా కింద 9 రోజుల్లో రాష్ట్రంలోని రైతాంగం అందరికీ 9వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన రాజేంద్రనగర్ లోని ప్రొఫసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతు వేదికల ద్వారా నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో రైతులతో ముఖాముఖి మాట్లాడారు. రైతు నేస్తం కార్యక్రమానికి రాష్ట్ర స్థాయిలో పలువురు మంత్రులు, కార్పొరేషన్ల చైర్మన్లు ఎంపీలు ఎమ్మెల్సీలు, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ జానయ్య వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొనగా, నల్లగొండ జిల్లా నుండి ఇలా త్రిపాఠి, దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ , దేవరకొండ ఆర్డీవో రమానారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, మండల వ్యవసాయ అధికారి, ఇతర అధికారులు హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు రైతు వేదిక పక్కనే గతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. ఇక్కడ 20 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉండగా, అవన్నీ శిథిలావస్థకు రాగా రాగా వాటిని మరమ్మత్తు చేయించి లబ్ధిదారులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని శాసన సభ్యులు కోరగా, ప్రభుత్వానికి ప్రతిపాదిస్తామని కలెక్టర్ తెలిపారు.



## ప్రజావాణి దరఖాస్తులకు వెంటనే పరిష్కారం

జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్



**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:** ప్రజాభవన్, హైద్రాబాద్ లాగే సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అదేశించారు. సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను కూలంకషంగా పరిశీలించి, పెండింగ్ ఉంచకుండా, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాభవన్ హైద్రాబాద్ నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి మూడు రోజులలో పరిష్కారం చూపాలని, తదుపరి నివేదికలు అందజేయాలని అదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యలు నిమిత్తం ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలో 102 దరఖాస్తులు వచ్చాయని, వాటిని సంబంధిత అధికారులకు ఎండార్స్‌మెంట్ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజావాణి ప్రధాన ఉద్దేశం ప్రజల ఫిర్యాదులను స్వీకరించి త్వరితగతిన పరిష్కారం చేయడమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.రాంబాబు, డిఆర్‌డివో అప్పారావు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## టోల్‌గేట్ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిని విడనాడాలి

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో

దూళిపాళ ధనుంజయనాయుడు



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** చిల్లేపల్లి దగ్గర ఉన్న టోల్‌గేట్ యాజమాన్యం మొండి వైఖరి విడనాడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. సోమవారం ప్రజా సంఘాల నాయకులతో కలిసి టోల్‌గేట్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టోల్‌గేట్ సెంటర్ పాయింట్ నుంచి చుట్టు 20 కిలోమీటర్ల వరకు ఉన్న గ్రామాలో ఉన్న వాహనదారులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాల్సి ఉన్నప్పటికీ గత యాజమాన్యం దశాబ్దకాలంగా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నప్పటికీ నేడు వచ్చిన నూతన కాంట్రాక్టర్ ఆ నిబంధనలను తుంగలో తొక్కి వాహనదారుల పట్ల కక్షసాధింపు దోరణి అవలంభించడం సరికాదని, నెల రోజుల క్రితవ వరకు ఉచిత ప్రయాణం కల్పించిన టోల్‌గేట్ యాజమాన్యం గత నెల రోజుల నుంచి స్థానికులు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ఎత్తివేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. కావున తక్షణమే తహసిల్దార్ జోక్యం చేసుకుని యాజమాన్యంతో చర్చలు జరిపి ఈ ప్రాంత వాహనదారులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. జిల్లా కలెక్టర్ టోల్‌గేట్ నిర్వహిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కావడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని రాస్తారోకో చేస్తున్న వారిని హామీ ఇచ్చి విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్, చిలక రాజు శ్రీను, ఏ లక్ష్మి , జిలకర్ర రామస్వామి, కొమర్రాజు వెంకట్, అరుణ్‌కుమార్, వడ్లమూడి ఉపేందర్, ఎడవల్లి నర్సిరెడ్డి, పోరెడ్డి బుచ్చిరెడ్డి, పరిక భరత్, పి.వివేక్, సంతోష్, చందమళ్ల నవీన్‌కుమార్, హుస్సేన్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాధామ్య పథకాల అమలులో జాప్యం వద్దు

ప్రజావాణి దరఖాస్తులు తక్షణమే పరిష్కరించాలి

నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్:** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ మాత్రమే కాకుండా ,గ్రామాలలో అంగన్‌వాడీ, ఆయా, ఆశ వర్కర్ల ద్వారా గర్భిణీ)లు, బాలింతలు, చిన్న పిల్లలకు పౌష్టికాహార పంపిణీ, గర్భిణీ )లకు నిరంతర పరీక్షలు, చికిత్స , తదితర అంశాలను చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు.అనారోగ్యంతో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి వచ్చేవారు అనారోగ్యం ముదిరి చివరి నిమిషంలో రాకుండా ముందే వచ్చే విధంగా అవగాహన కల్పించాలని డి ఎం హెచ్ ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ మాతృ, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి డాక్టర్ చంద్రశేఖర్ లకు సూచించారు. త్వరలోనే రాష్ట్ర రవాణా,బి సి శాఖ మంత్రి ఉమ్మడి జిల్లా సమీక్ష నిర్వహించనున్నందున సంబంధిత అధికారులు సమాచారంతో సమీక్షకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు .అంతకుముందు ఉదయం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ భవిత కేంద్రాల పనులపై సమీక్షించారు.భవిత కేంద్రాల ఆధునీకరణలో భాగంగా చేపట్టిన మరమ్మతు పనులు, రైలింగ్ ,ర్యాంపు , ఆక్టివిటీ రూమ్ ఇతర సివిల్ పనులనువెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. భవిత కేంద్రాలకు సరఫరా చేసిన మెటీరియల్ ను భవిత కేంద్రాల ఇన్చార్జి అధికారులు జాగ్రత్తగా అన్ని ఉన్నాయో లేదో తనిఖీ చేసుకొని తీసుకోవాలని, అన్ని సక్రమంగా ఉన్నట్లు సంతకం చేయాలని చెప్పారు. భవిత కేంద్రం సామాగ్రిని ఎట్టి పరిస్థితులలో కేంద్రం బయట ఉంచకూడదని, భవిత కేంద్రంలోనే ఉంచాలని , మెటీరియల్ ను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఇదివరకే జారి చేసిన ఆదేశాల ప్రకారం అన్ని కేంద్రాలు సవ్యంగా నడిచేలా చూడాలని అన్నారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,ఇన్చార్జి డి ఆర్ ఓ వై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, గృహనిర్మాణ పిడి రాజ్ కుమార్ ,జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

## పొగాకు సాగు రైతులు మెళకువలు పాటించాలి

**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధి :** జిల్లాలో సాగు చేసే పూర్వక రైతులు సాగు విధానంలో మిరపలో పాటించడం ద్వారా అధిక దిగుబడును సాధించవచ్చు అని ఐటిఎస్ బయ్యర్ హరి సర్వోత్తమ రెడ్డి అన్నారు. ఇటిక్యాల మండలంలోని షాబాద, చాగాపురం గ్రామాలలో పొగాకు, సాగు చేస్తున్న రైతులతో సమావేశమయ్యారు. కంపెనీ, ఇచ్చిన విత్తనాలను వాడి అధిక దిగుబడులు సాధించాలన్నారు. నార నాటాక మొక్క, ఎదుగుదలకు కంపెనీ ప్రతినిధులు సూచించిన ఎరువులను వాడాలన్నారు. తద్వారా మొక్క ఏపుగా పెరిగి ఆకు నాణ్యతగా వస్తుందన్నారు. పంటకు నీరు పెట్టవద్దని అప్పుడే ఆకు మందంగా ఉండి తూకం వస్తుందన్నారు. పంటను కాపాడుకునేందుకు ఫలితాలు ఇతర సామాగ్రిని కంపెనీ అందజేస్తుందని వాటిని సద్వినియోగపర్చుకుని ఆకు నాణ్యతన కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హజరయ్యారు.



## ప్రజాపాలనతో పేదలజీవితాల్లో వెలుగులు



**ప్రజాపక్షం/వెల్దండ :** ప్రజాపాలనలో పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బైరాపూర్‌గ్రామంలో రూ.2కోట్ల వ్యయంతో పల్లె దవాఖాన, గొల్లనిపల్లినుంచి మర్రిగుంటతండావరకు రూ.2.5కోట్లతో చేపట్టే బిటిరోడ్డు రహదారినిర్మాణానికి రాష్ట్ర పిసిబిసభ్యుడు బాలాజిసింగ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రైతులు వ్యవసాయం చేసేందుకు ఆర్థిక ఇబ్బందులుపడకుండా పెట్టుబడి సాయం పెంచడం జరిగిందన్నారు. వెనకబడినవర్గాలకు నేరుగా ఖాతాలో రైతుభరోసాను జమచేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అధికారులు బాలు, బస్వలింగం, కిరణ్‌కుమార్, లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

## నూతన విద్యార్థులకు ఘన స్వాగతం



**ప్రజాపక్షం/మాగనూరు:** మండల పరిధిలోని కున్సీగ్రామంలోని అంగన్వాడీ కేంద్రం నుండి 1వ తరగతిలో చేరే విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాలలో మొదటి తరగతిలో చేరే నూతన విద్యార్థులను పూలు జల్లుతూ, బ్యాండ్ మేళంతో ఘనంగా స్వాగతం పలికి అందంగా ముస్తాబైన తరగతి గదిలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్, ఉపాధ్యాయులు అనిత, అశోక్, అంగన్వాడీ టీచర్ అనిత, పాఠశాల స్వీపర్ రేణుక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఆయుష్ డిపార్ట్‌మెంట్ ద్వారా యోగా వాక్

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి:** ఆయుష్ డిపార్ట్‌మెంట్ ద్వారా యోగా వాక్ జిల్లా ఆయుష్ శాఖ ప్రోగ్రాం అధికారి డా.సురేష్ చౌహాన్ ఆధ్వర్యంలో సోమవారం యోగావాక్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించిన యోగావాక్‌ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కె.కృష్ణ, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌పి వెంకటేశ్ లు జెండా ఊపి స్పోర్ట్స్ స్టేడియం నుండి తెలంగాణ చౌరస్తా స్పోర్ట్స్ స్టేడియం వరకు నిర్వహించిన యోగా వాక్‌లో ఆయుష్ శాఖ, రిటైర్డు ఉద్యోగులు, విద్యార్థులు యువజన సంఘాల సభ్యులు, సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ యోగా వాక్‌లో ఎల్‌డిఎం.కల్వ భాస్కర్, జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్, డిప్యూటి డిఎం హెచ్‌ఓ శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, ఐఎంఏ అధ్యక్షులు డా.రాం మోహన్, ఆయుష్, సీనియర్ మెడికల్ ఆఫీసర్‌లు డా.ఎం.చంద్రశేఖర్, డా.రూత్, డా.పహీం, డా.ఆదిశేషయ్య, పతంజలి యోగ సమితి అధ్యక్షులు కె.వెంకట రాముడు, ఎల్.గంగాధర్ తదితరులు ఉన్నారు.



## రైతు నేస్తంలో అన్నదాతలతో సిఎం

**ప్రజాపక్షం/పెబ్బేరు :** పెబ్బేరు మండల పరిధిలోని కంచిరావుపల్లి క్లస్టర్ లో గ్రామ రైతు వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృశ్య శ్రవణ మార్గం ద్వారా రైతులతో నేరుగా మాట్లాడే రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం జరిగింది. కంచిరావుపల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసినటువంటి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బత్తుల కవిత, రామన్ గౌడ్ , మోతే రాములు, మండల వ్యవసాయ అధికారి షేక్ మున్నా, ఆయా క్లస్టర్ ఏఈఓలు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## బడిఈడు పిల్లలను బడిలో చేర్పించండి

**ప్రజాపక్షం/వెల్దండ :** బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ఎంఈవో చంద్రుడు విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. సోమవారం మండలపరిధిలోని పెద్దాపూర్ కాంప్లెక్స్‌లోగల చెరుకూరు, బర్కత్‌పల్లి, కోనేటివాడతండాలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈఓ చంద్రుడు మాట్లాడుతూ బడిఈడు ఉన్నపిల్లలందరూ పాఠశాలల్లో ఉండాలని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి ప్రభుత్వం కల్పించినటువంటి వసతులను సద్వినియోగం చేసుకోవాలని, ప్రైవేట్ పాఠశాలలకంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రజనికాంత్, ఉపాధ్యాయులు లక్ష్మణ్, పావని, సిఆర్పి అంజ్యా, గానుగట్టు తండా గ్రామమాజీసర్పంచ్ పత్య, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** మండలపరిధిలోని బెక్కెర ప్రాథమిక పాఠశాలలో ప్రముఖ న్యాయవాది, మాజీ సర్పంచ్ పాండురంగారెడ్డి సతీమణి ఇందిర పాఠశాల విద్యార్థులకు అవసరమైన నోటుబుక్కులు, ప్లేట్లుగ్లాసులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం పర్వీన్, ఉపాధ్యాయురాలు అన్నపూర్ణ, ఎఏపిసిచైర్మన్ ధారపద్మ, గ్రామప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఉట్కూరు నూతన ఎస్సైగా వి.రమేష్

**ప్రజాపక్షం/నారాయణపేట్:** నారాయణపేట జిల్లా ఉట్కూరు పోలీసు స్టేషన్ నూతన ఎస్‌హెచ్‌ఓ గా ఎస్‌ఐ వి.రమేష్ సోమవారం పదవి బాధ్యతలు తీసుకోవడం జరిగింది. ఇతను ఇంతకుముందు నాగర్ కర్నూల్ జిల్లా విఆర్ లో పనిచేస్తూ బదిలీపై ఉట్కూరు పోలీసులు స్టేషన్కు రావడం జరిగింది. ఇంతకుముందు ఉట్కూరు ఎస్‌హెచ్‌ఓ గా పనిచేస్తున్న ఎస్సై కృష్ణంరాజు నారాయణపేట విఆర్ కు బదిలీ కావడం జరిగింది.

నూతన ఎస్సై వి.రమేష్ మాట్లాడుతూ ఉట్కూరు మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు పరిరక్షించడానికి కృషి చేస్తానని మండల ప్రజలు సహకరించాలని ఎస్సై తెలిపారు. అక్రమ వ్యాపారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, మండలంలో ఎలాంటి ఫిర్యాదులు ఉన్న నేరుగా పోలీసు స్టేషన్ లో సంప్రదించాలనే ఎస్‌ఐ కోరారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

### సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరిన కలెక్టర్

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి:** భూ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు. రెవెన్యూ సదస్సులలో భాగంగా సోమవారం ఆమె జడ్చర్ల మండలం పోలేపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ వారికున్న భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా భూ సమస్యలు ఉన్నట్లయితే రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. భూ సమస్యల పరిష్కారంలో భాగంగా చట్టప్రకారం వెసులుబాటు ఉంటే రైతులకు మేలు చేసేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజావాణి 112 ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో కార్యక్రమానికి 122 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావులకు అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



**జూన్ 16 నుండి జులై 31 వరకు అతిసార వ్యాధి నిరోధక అవగాహన కార్యక్రమం**

జూన్ 16 నుండి జులై 31 వరకు 45 రోజుల పాటు అతిసార వ్యాధి నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ 0 నుండి 5 సంవత్సరాల పిల్లలలో అతిసార వ్యాధి ప్రబలకుండా నివారణలో భాగంగా పి.హెచ్.సి.లు, సబ్ సెంటర్ ల ద్వారా ప్రతి ఇంటికి ఓ.ఆర్.ఎస్. పాకెట్ లు, జింక్ టాబ్లెట్ లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా వైద్య డాక్టర్ ॥ కె. కృష్ణ మాట్లాడుతూ అతిసార వ్యాధి కారణంగా దేశంలో 4.8 శాతం పిల్లలు చనిపోతున్నారని తెలిపా రు. మనదేశంలో ఇప్పుడున్న పరిస్థితిలో చిన్న పిల్లలలో డయేరియా సమస్య వచ్చే అవకాశాలు ఉన్నాయి. కనుక ఐదు సంవత్సరాలలోపు పిల్లలున్న ప్రతి ఇంటికి ఒఆర్ఎస్ ప్యాకెట్, జింక్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈనెల 16 నుంచి జులై 31వ తారీకు వరకు ఇంటింటికీ పంపిణీ, వీటిని వినియోగించడం గురించి ప్రచార కార్యక్రమాలు జరుగుతున్నాయి. వైద్యాధికారులు సిబ్బంది ఈ విషయంలో సరియైన సూచనలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఓఆర్ఎస్ వాడకం గురించి తెలిపారు. ఒక ప్యాకెట్‌ను లీటర్ నుంచి నీటిలో కలుపుకొని



నీళ్ళ విరచనాలు ఉన్న పిల్లలకి త్రాపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డా॥ భాస్కర్ నాయక్ జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్॥ పద్మజ, జిల్లా మాస్ మీడియా అధికారి మంజుల తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి:** ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పెండింగు వేతనాలు తక్షణమే చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగులో ఉన్న రెండు నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని, కాలపరిమితి ముగిసిన ఏజెన్సీలను రద్దుచేసి కనీస వేతనం 26 వేలకు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీల వ్యవస్థను తొలగించి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండు చేస్తూ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సంపత్‌కుమార్ సింగ్‌కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులు, ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నెలల తరబడి వేతనాలు చెల్లించకపోతే వారి జీవనం సాగేది ఎలా అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ వైద్యరంగ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు అందించే వివిధ ఏజెన్సీల కాలపరిమితి ముగిసి దాదాపు 3 నెలలు కావస్తుంది. అయినా ప్రభుత్వం కొత్త టెండర్ల నిర్వహణలో జాప్యం చేస్తుందని అన్నారు. దీని ఫలితంగా ఏజెన్సీల కాంట్రాక్టర్లు వేతనాలు చెల్లించకుండా వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనుక కాల పరిమితి ముగిసిన ఏజెన్సీలను రద్దు చేసి వాటిస్థానంలో కొత్త ఏజెన్సీలను ఎంపిక చేసి కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కనీసవేతనం 26 వేలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వేతనాలు చెల్లించకపోతే ఆందోళనకు సిద్ధమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ ఎఐటియుసి ఆసుపత్రి బ్రాంచ్ అధ్యక్షులు గోపాల్ నాయక్, నాయకులు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు కరుణాకర్, పాండు, అనిల్, లాల్‌పతి, తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది పనిచేస్తేనే వైద్య ఆరోగ్య శాఖకు గుర్తింపు



**ప్రజాపక్షం/నారాయణపేట్:** సోమవారం జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ నారాయణపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం సమావేశం గది ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయపు గదులను, పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు కార్యాలయాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని సమావేశపు గది నిర్వహణ చాలా చక్కగా చేశారని జిల్లా డీఎంహెచ్వోని ప్రశంసించడం జరిగింది. అలాగే ఈ జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ చాలా కీలకమైనదని అన్ని కార్యక్రమాలలో లక్ష్యాల పరంగా పురోగతి సాధించాలని కొత్తగా వచ్చిన ప్రోగ్రామ్ అధికారులు, సిబ్బంది అందరూ కలిసికట్టుగా పనిచేసి వైద్య ఆరోగ్య శాఖకు మంచి పేరు తీసుకుని రావాలని సూచించడం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.జయచంద్ర మోహన్ మాట్లాడుతూ ఈ సమావేశపు గది నిర్వహణకు ప్రేరణ కలెక్టర్ ని వారు అడిగిన వెంటనే స్పందించి జిల్లా పురోగతికి, వైద్యశాఖ అభివృద్ధికి, సమావేశపు గది నిర్వహణకు పాటుపడడం చాలా గర్వించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శైలజ మేడం, డిపిఓ బిక్షపతి, సబ్ యూనిట్ అధికారి అశోక్ కుమార్, ఆరోగ్య విస్తరణ అధికారులు విజయ్ కుమార్, గోవింద రాజు, ఫార్మసిస్ట్ సూర్య కాంత్ రెడ్డి, డి డి ఎం రాఘవేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

**వన మహోత్సవం పండగలా జరుపుకోవాలి:** మన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతి శాఖ వారి పరిధిలో మొక్కలు పెంచి కాపాడాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. సోమవారం వనమహోత్సవ కార్యక్రమంలో ఆయా శాఖలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో మొక్కలు పెంచాలన్నారు. అగ్రికల్చర్ 0.86 పశుసంవర్థక శాఖ 0.01 డిఆర్డిఓ 8.66 ఎలక్ట్రికల్ 0.01 ఎక్సైజ్ 0.25 ఫారెస్ట్ 043 హార్టికల్చర్ 1.23 మున్సిపాలిటీలు 3.87 మొత్తం15.41 టార్గెట్ నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## మద్దాలి వెంకటేశ్వరరావుకు సన్మానం

**ప్రజాపక్షం/కొత్తకోట:** కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామానికి చెందిన మద్దాలి వెంకటేశ్వరరావు నిర్మించిన 'చదువుకోవాలని' సినిమా నిర్మాతగా ప్రతిష్టాత్మకమైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ అవార్డును శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుంత రమణ మాట్లాడుతూ వనపర్తి జిల్లా వాసికి తొలిసారి ఈ అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కనిమెట్ట గ్రామానికి చెందిన మద్దాలి వెంకటేశ్వరరావు నిర్మించిన చదువుకోవాలని, సినిమా నిర్మాతగా ప్రతిష్టాత్మకమైన గద్దర్ అవార్డు అందుకున్న సందర్భంగా కనిమెట్ట గ్రామంలో ఘన సన్మానం చేసిన కొత్తకోట మండల ప్రధాన కార్యదర్శి గుంత రమణ, బాల్య మిత్రులు సంజీవచారి, రంగారెడ్డి సీనియర్ జర్నలిస్ట్ శ్రీధర్ రావు, మద్దెలి రామకృష్ణారావు, మద్దెల్లి నారాయణరావు, టైలర్ అంజి, బాబురెడ్డి, రాములు గౌడ్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఉదయ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ

### కలెక్టర్ ఆదర్శ్ సురభి

**ప్రజాపక్షం / వనపర్తి ప్రతినిధి :** ప్రభుత్వ పాలన లో పాఠశాలల్లో విద్యార్థులకు వెంటనే పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో విద్యా శాఖ అధికారులు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీపై సమీక్ష నిర్వహించారు. ఎంత మంది విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించారు. ఎంత మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించారు అనే వివరాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో అన్ని తరగతులకు కలిపి 1,25,983 పాఠ్య పుస్తకాలు వచ్చాయని, వాటిలో ఇప్పటి వరకు 48.011 మంది విద్యార్థులకు పంపిణీ చేసినట్లు తెలిపారు.

ఏకరూప దుస్తులు పిడి.డిఆర్డీఓ , మెప్మా నుండి 34,665 వచ్చాయని, మొదటి విడతగా ఒక జత దుస్తులు 12,737 మంది విద్యార్థులకు దుస్తులు అందించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి వివరించారు. విద్యార్థులు పాఠశాలకు హాజరు కాగానే పుస్తకాలు, దుస్తులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. స్పందించిన కలెక్టర్ పాఠశాల వారిగా నిర్ణిత ప్రొఫార్మలో పూర్తి నివేదికను ఇవ్వాలని విద్యా శాఖ అధికారిని ఆదేశించారు. పదవ తరగతిలో ప్రవేశించిన విద్యార్థులకు మ్యాథమాటిక్ సబ్జెక్టులో విద్యా సామర్థ్య పరీక్ష నిర్వహించేందుకు ప్రణాళికలు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ ఘని, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామ్స్ గణేష్ , పిడిఆర్ డిఓ ఉమాదేవి, సిఎంఓ యుగంధర్ , ఇతర అధికారులు పాల్గొన్నారు.



**ప్రజావాణి ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి**

ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రహ్మణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## విజయవంతమైన ఉచిత హెల్త్ క్యాంప్

**ప్రజాపక్షం/జడ్చర్ల:** కీ॥శే॥ చర్లకోల శ్వేతారెడ్డి జ్ఞాపకార్థం కోడుగల్ గ్రామంలో ఉచిత మెగా వైద్య చికిత్స శిబిరాని మాజీ మంత్రి డా॥ లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఎస్‌విఎస్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత చికిత్స శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇక్కడ జనరల్ సర్జరీ, గైనిక, ఆప్తమలో జి. పర్మాణలో జి. పెడియాట్రిక్స్, అర్థపెడిస్, దర్మాటలో జి. ఈఎన్‌టీ, సంబధించిన దాదాపు 450 మంది పరీక్షలు చేసుకొని ఉచితంగా మందులు తీసుకోవడం జరిగింది. ఇందులో దాదాపు 16 మందికి కంటికి సంబంధించిన. వారికి కంటికి శుక్లలకు సర్జరీ చేయడానికి గుర్తించడం జరిగింది. వీరికి ఎస్‌విఎస్ హాస్పిటలో సోమవారం నాడు నర్జరీ చేయడం జరుగును. గంగాపూర్ పిహెచ్‌సి డా॥ ప్రతాప్ చౌహన్, కోడుగల్ గ్రామంలో ఇటిగ్రేటెడ్ హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఇక్కడ దాదాపు 100 మంది పరీక్షలు క్షయ (టిబి) చేయడం జరిగింది.

# దరఖాస్తుదారులతో గౌరవంగా వ్యవహరించాలి

### కలెక్టర్ బదావత్‌సంతోష్

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** ప్రజలు తమ సమస్యల పరిష్కారానికై ప్రజావాణిలోనేకాకుండా ఎప్పుడైన అర్జీలు ఇవ్వడానికి వచ్చే దరఖాస్తుదారులతో గౌరవంగా వ్యవహరించి దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా అధికారులకు జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ సూచించారు. నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశమందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవసహాయంతో కలిసి అర్జీలు స్వీకరించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా అధికారులు జాప్యంలేకుండా దరఖాస్తులను పరిష్కరించి దరఖాస్తుదారునికి సమాచారం తెలియపర్చాలని జిల్లా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరిండెంట్లు, అన్నిశాఖల జిల్లా అధికారులు ఉన్నారు.

**రాష్ట్రస్థాయిలో ప్రథమంగా సమిష్టిగా కృషిచేద్దాం :**

జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ తన ఏడాదిపాలనలో తన దైనశైలితో ఉత్తమంగా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ సోమవారం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలుచేపట్టి ఏడాదికాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం కలెక్టర్ చాంబర్‌లో అదనపు కలెక్టర్లు అమరేదర్, దేవసహాయం, వివిధశాఖల జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా జిల్లా అధికారులు సమిష్టిగా కలిసి జిల్లా అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలందరికి పూర్తిస్థాయిలో చేరేలా అధికారులు కార్యక్రమంలో జిల్లా అధికారులు రాంమోహన్‌రావు, రమేష్‌కుమార్, సీతారాంనాయక్, స్వరాజ్యలక్ష్మి , రాజేశ్వరి, కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్ పాల్గొన్నారు.


**వైద్య విద్యార్థులతో కలెక్టర్ నృత్యం :**

వైద్య విద్యార్థినిలు నిర్వహించిన నృత్యాలతో జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ నృత్యాలుచేస్తూ విద్యార్థిని విద్యార్థులను ఉత్తేజపర్చారు. విద్యార్థులు విద్యతోపాటు మన సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ అన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడ సమీపంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వైద్య కళాశాల విద్యార్థులు నిర్వహించిన సాంప్రదాయ దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య విద్యార్థులు బాగా చదివి రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. రాష్ట్రప్రభుత్వం వైద్య విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు అనేక చర్యలు చేపట్టిందని వాటన్నింటిని సద్వినియోగం చేసుకొని, ఎంబిబిఎస్ పూర్తిచేసిన తర్వాత గ్రామీణప్రాంతప్రజలకు సేవచేయాల్సిన బాధ్యత ప్రతి వైద్య విద్యార్థిపై ఉంటుందని సూచించారు. పట్టణాలు, నగరాల్లో వైద్యసేవలు సులువుగా అందుబాటులో ఉన్నప్పటికి , గ్రామీణప్రాంతాల్లో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంటుందన్నారు. వైద్యవిద్య చాలా ఒత్తిడితోకూడిన విద్య అని అలాంటి వైద్య విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలకు చాలా అవసరపడతాయని అన్నారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమాదేవి, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘు, నాగర్‌కర్నూల్ డిఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి , వైద్యకళాశాల అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడ

## మహిళల వన్డే వరల్డ్ కప్.. షెడ్యూల్ ఖరారు

### సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 2 వరకు



ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ముగియడమే ఆలస్యం మరో మెగా టోర్నీ అభిమానులను అలరించనుంది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ సోమవారం మహిళల వన్డే వరల్డ్ కప్ షెడ్యూల్‌ను విడుదల చేసింది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న ఈ మెగా టోర్నీ సెప్టెంబర్ 30న షురూ కానుంది. రౌండ్ రాబిన్ పద్ధతిలో జరిగే ఈ టోర్నీ ఆరంభం రోజే టీమిండియా బెంగళూరులో శ్రీలంకతో తలపడనుంది. అయితే.. టీమిండియా, పాకిస్థాన్ మ్యాచ్ అక్టోబర్ 5న జరుగనుంది. పహల్గాం ఉగ్రదాడి.. ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాల నేపథ్యంలో పాక్ మ్యాచ్‌లకు లంక వేదిక కానుందని ఐసిసి పేర్కొంది. కొలంబోలో ఏకంగా 11 లీగ్ మ్యాచ్‌లకు ఐసిసి ఆమోదం తెలిపింది. వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియా డిఫెండింగ్ ఛాంపియన్‌గా అడుగుపెట్టనుంది. సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న భారత్, శ్రీలంకలు ఫేవరెట్లుగా బరిలోకి దిగనున్నాయి. సెప్టెంబర్ 30న లంక, టీమిండియా పోరుతో మెగా టోర్నీ షురూ కానుంది. అనంతరం అక్టోబర్ 1న న్యూజిలాండ్‌తో ఆసీస్ తలపడనుంది. మొత్తం కొలంబోలో 11 లీగ్ మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. అక్టోబర్ 29న కొలంబో లేదా బెంగళూరులో తొలి సెమీ ఫైనల్ జరుగనుండగా.. అక్టోబర్ 30న బెంగళూరులో రెండో సెమీ ఫైనల్ మ్యాచ్ ఉండనుంది. టైటిల్ విజేతను నిర్ణయించే ఫైనల్ పోరు నవంబర్ 2న జరుగనుంది. ఈ మ్యాచ్‌కు బెంగళూరు లేదా కొలంబో వేదిక కానుందని ఐసిసి వెల్లడించింది.

సెప్టెంబర్ 30 – భారత్ vs శ్రీలంక – బెంగళూరు
అక్టోబర్ 1 – ఆస్ట్రేలియా vs న్యూజిలాండ్ – ఇండోర్
అక్టోబర్ 2 – బంగ్లాదేశ్ vs పాకిస్థాన్ – కొలంబో
అక్టోబర్ 3 – ఇంగ్లాండ్ vs దక్షిణాఫ్రికా – బెంగళూరు
అక్టోబర్ 4 – ఆస్ట్రేలియా vs శ్రీలంక – కొలంబో
అక్టోబర్ 5 – భారత్ vs పాకిస్థాన్ – కొలంబో
అక్టోబర్ 6 – న్యూజిలాండ్ vs దక్షిణాఫ్రికా ఇండోర్
అక్టోబర్ 7 – ఇంగ్లాండ్ vs బంగ్లాదేశ్ – గువాహటి
అక్టోబర్ 8 – ఆస్ట్రేలియా vs పాకిస్థాన్ – కొలంబో
అక్టోబర్ 9 – భారత్ vs దక్షిణాఫ్రికా – వైజాగ్
అక్టోబర్ 10 – న్యూజిలాండ్ vs బంగ్లాదేశ్ – వైజాగ్
అక్టోబర్ 11 – ఇంగ్లాండ్ vs శ్రీలంక – గువాహటి
అక్టోబర్ 12 – భారత్ vs ఆస్ట్రేలియా – వైజాగ్
అక్టోబర్ 13 – దక్షిణాఫ్రికా vs బంగ్లాదేశ్ – వైజాగ్
అక్టోబర్ 14 – న్యూజిలాండ్ vs శ్రీలంక – కొలంబో
అక్టోబర్ 15 – ఇంగ్లాండ్ vs పాకిస్థాన్ – కొలంబో
అక్టోబర్ 16 – ఆస్ట్రేలియా vs బంగ్లాదేశ్ – వైజాగ్
అక్టోబర్ 17 – దక్షిణాఫ్రికా vs శ్రీలంక – కొలంబో
అక్టోబర్ 18 – న్యూజిలాండ్ vs పాకిస్థాన్ – కొలంబో
అక్టోబర్ 19 – భారత్ vs ఇంగ్లాండ్ – ఇండోర్
అక్టోబర్ 20 – శ్రీలంక vs బంగ్లాదేశ్ – కొలంబో
అక్టోబర్ 21 – దక్షిణాఫ్రికా vs పాకిస్థాన్ – కొలంబో
అక్టోబర్ 22 – ఆస్ట్రేలియా vs ఇంగ్లాండ్ – ఇండోర్
అక్టోబర్ 23 – భారత్ vs న్యూజిలాండ్ – గువాహటి
అక్టోబర్ 24 – పాకిస్థాన్ vs శ్రీలంక – కొలంబో
అక్టోబర్ 25 – ఆస్ట్రేలియా vs దక్షిణాఫ్రికా – ఇండోర్
అక్టోబర్ 26 – ఇంగ్లాండ్ vs న్యూజిలాండ్ – గువాహటి
అక్టోబర్ 26 – భారత్ vs బంగ్లాదేశ్ – బెంగళూరు
అక్టోబర్ 29 – సెమీ ఫైనల్ – గువాహటి /కొలంబో
**అక్టోబర్ 30 – సెమీ ఫైనల్ 2 –-బెంగళూరు**
**నవంబర్ 2 – ఫైనల్ – కొలంబో/ బెంగళూరు**

## శిక్షణ శిబిరంలో ఇద్దరికి గాయాలు

అండర్–19 స్క్వాడ్‌లో మార్పులు



ముందే అండర్–19 స్క్వాడ్‌లోని భారత యువ క్రికెటర్లు గాయపడ్డారు. దాంతో, 16 మందితో కూడిన స్క్వాడ్‌లో మార్పులు చేశారు సెలెక్టర్లు. ఇంగ్లాండ్ టూర్ సన్నద్ధతలో భాగంగా బెంగళూరులోని బిసిసిఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో నిర్వహిస్తున్న హై పర్ఫార్మెన్స్ క్యాంప్‌లో ఆదిత్య రానా, ఖిలాన్ పటేల్ గాయాలబారిన పడ్డారు. వీపు భాగంలో స్ట్రెస్ ఫ్రాక్చర్‌తో ఆదిత్య ఇబ్బందిపడగా.. ఖిలాన్ కుడి కాలి నొప్పితో బాధ పడుతున్నాడు. దాంతో, ఈ ఇద్దరి స్థానంలో డి.దీపేశ్, నమన్ పుష్పక్‌లను జూనియర్ క్రికెట్ కమిటీ ఎంపిక చేసింది. ఇంగ్లాండ్ గడ్డపై భారత కుర్రాళ్లు 50 ఓవర్ల వామప్ మ్యాచ్, నాలుగు మ్యాచ్‌ల యూత్ వన్డే కప్ సిరీస్, రెండు మల్టీ డే మ్యాచ్‌లు ఆడనున్నారు. జూన్ – జూలై.. అంటే దాదాపు నెలన్నర రోజుల పైనే భారత అండర్–19 జట్టు ఇంగ్లాండ్‌లో ఉండనుంది. ఐపిఎల్ 18వ సీజన్‌లో మెరుపు బ్యాటింగ్‌తో అలరించిన మాత్రే భారత అండర్–19 బృందానికి సారథ్యం వహించనున్నాడు. రాజస్థాన్ రాయల్స్ తరఫున అరంగేట్రం చేసి.. రికార్డు సెంచరీ (35 బంతుల్లోనే)తో ఆశ్చర్యపరిచిన వైభవ్ సూర్యవంశీ ఈ సిరీస్‌లో కీలకం కానున్నాడు.

**అండర్–19 స్క్వాడ్ :** ఆయుశ్ మాత్రే(కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, విహాన్ మల్హోత్రా, మౌల్యరాజ్ సింగ్ చవ్డా, రాహుల్ కుమార్, అభిజ్ఞాన్ కుందు( వైస్ కెప్టెన్, వికెట్ కీపర్), హర్వన్ష్ సింగ్(వికెట్ కీపర్), ఆర్.ఎస్. అంబ్రిష్, కనిష్క్ చౌహాన్, హెనిల్ పటేల్, యుధజిత్ గుహ, ప్రణవ్ రాఘవేంద్ర, మహ్మద్ ఇనాన్, అన్మోల్‌జిత్ సింగ్. డి.దీపేశ్, నమన్ పుష్పక్.

## ఇక రోహిత్ శర్మ సీటు నాదే : కుల్‌దీప్



ఇంగ్లాండ్ టెస్టు సిరీస్‌కు ముందే టీమ్ఇండియా స్టార్ క్రికెటర్ రోహిత్ శర్మ ఈ సుదీర్ఘ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. దీంతో టీమ్ బస్సులోనూ అతడి సీటు ఖాళీ అయ్యింది. అయితే, ఇప్పుడా సీటులో తాను కూర్చుంటున్నట్లు సీనియర్ స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ తెలిపాడు. అయితే, రోహిత్ స్థానాన్ని ఆక్రమించుకోవడం తన ఉద్దేశం కాదని, జడేజా పక్కన కూర్చోవడం కోసం ప్లేస్ మారినట్లు చెప్పాడు. జట్టులో రోహిత్ భాయ్ స్థానాన్ని నేను ఎప్పటికీ తీసుకోలేను. కేవలం బస్సులో అతడి సీట్లో మాత్రం నేను కూర్చుకుంటున్నా. జడ్డూ భాయ్ (రవీంద్ర జడేజా)తో మరింత ఎక్కువసేపు మాట్లాడేందుకే సీటు మారాను అని అన్నారు.

# యువతరంగం

## ఫోకస్




### మీకు తెలుసా?

- భారతదేశంలో 'యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ 1982 సంవత్సరంలో ప్రారంభమైంది.
- 'జాతీయ యువజన దినోత్సవం' ఏటా స్వామి వివేకానంద జన్మదినం సందర్భంగా, జనవరి 12న జరుపుకుంటారు. కాగా, 'అంతర్జాతీయ యువజన దినోత్సవం' ఏటా ఆగస్టు 12న జరుగుతుంది.
- యువత కోసం నిర్వహించే ప్రసిద్ధ అంతర్జాతీయ కార్యక్రమం 'వరల్డ్ యూత్ డే' వాటికన్‌లోని క్యాథలిక్ చర్చి ఆధ్వర్యంలో జరుగుతుంది.
- గ్రామీణ యువతను సామాజిక సేవ, నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ లక్షణాల అభివృద్ధి కోసం ప్రోత్సహించడం అనేవి 'నెహ్రూ యువ కేంద్ర సంస్థ' యొక్క ప్రధాన లక్ష్యాలు.
- భారతదేశ యువజన శక్తిని మెరుగుపరచడంలో భాగంగా ప్రారంభించిన 'స్కిల్ ఇండియా' మిషన్‌ను 2015లో ప్రారంభించారు.
- యునెస్కో ప్రకారం 15 నుండి 24 సంవత్సరాల మధ్య వయసు ఉన్నవారిని యువతగా పేర్కొంటారు. అయితే, మన దేశం అనుసరిస్తున్న జాతీయ యువజన విధానం ప్రకారం, 15–29 సంవత్సరాల మధ్య వయసుగల వారిని యువతగా లెక్కిస్తారు.
- యువతలో ఆత్మహత్యలు నివారించేందుకు 'వరల్డ్ సూసైడ్ ప్రివెన్షన్ డే'ను సెప్టెంబర్ 10న నిర్వహిస్తారు.
- 'ఉజ్జ్వల భారత్'లో భాగంగా యువత విద్యుత్ వినియోగం, విద్యా ప్రచారం, స్వచ్ఛత కార్యక్రమాలలో కీలక పాత్ర పోషించింది.

## స్వాధ్యాయం.. విజ్ఞానం వైపు ప్రయాణం

అత్యంత వేగంగా మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడానికి కేవలం విద్యా సంస్థలపై ఆధారపడితే సరిపోదు... సొంతంగా, తమంతట తామే కొత్త కొత్త విషయాలపై అధ్యయనం చేయాలి... అవగాహనను పెంచుకోవాలి... నైపుణ్యాన్ని సంపాదించుకోవాలి. ప్రత్యక్షంగా తరగతులకు హాజరు కాకుండా... ఎక్కడా శిక్షణ తీసుకోకుండా.. అందుబాటులో ఉన్న వనరుల సాయంతో ఏదైనా విషయాన్ని నేర్చుకోవడమే 'స్వాధ్యాయం'. ఒకప్పుడు అత్యంత కీలక పాత్ర పోషించిన పుస్తకాల ప్రాధాన్యత ఇటీవల కాలంలో కొంత తగ్గిందనేది వాస్తవం. అయితే, సోషల్ మీడియా రూపంలో ఎలాంటి విద్యనైనా నేర్చుకునే అవకాశాలు విస్తృతమయ్యాయి. వ్యక్తిగత అభివృద్ధికి.. స్వాతంత్ర్య అభ్యాసానికి స్వాధ్యాయం ఒక ప్రేరణ. సొంతంగా నేర్చుకోవడం అనేది ఎక్కువగా పుస్తకాల ద్వారానే జరుగుతుంది. ఆన్‌లైన్ వనరులు, ప్రాజెక్టు ఆధారిత విద్య వంటి మార్గాలు కూడా ఉన్నాయి. అన్వేషించే అలవాటు ఉంటే, స్వాధ్యాయం దానంతట అదే అలవడుతుంది. స్వాధ్యాయానికి స్వయం ప్రేరణ, సమయం నిర్వహణ, విశ్లేషణాత్మక ఆలోచన, డిజిటల్ పరిజ్ఞానం వంటివి అవసరమైన నైపుణ్యాలు. నేర్చుకోవలన్న ఆసక్తి ఉండాలేగానీ, యూట్యూబ్ నుంచి ఫేస్‌బుక్ వరకూ... కోర్సెరా నుంచి కహా అకాడమీ వరకూ అనేకానేక మాధ్యమాలు ఉందుబాటులో ఉన్నాయి. స్వాధ్యాయం ద్వారా స్వతంత్ర పరిశోధన అలవడుతుంది. కెరీర్ అభివృద్ధి, ఆత్మవిశ్వాసం పెరుగుదల వంటి సానుకూలతలు జీవితాన్ని




మార్చివేస్తాయి. ఎన్నో మంచి అవకాశాలు, మార్గాలు ఉన్నప్పటికీ, కొత్త విషయాలు, ప్రత్యేకించి జీవితానికి ఉపదయోగపడే అంశాలు నేర్చుకోవాలన్న కుతూహలం యువతలో చెప్పుకోదగిన స్థాయిలో లేకపోవడం ఆందోళన కలిగిస్తున్న అంశం. అంతేగాక, పాఠాలు... పరీక్షలు... మార్కులు తప్ప మరో ప్రపంచం నేటి విద్యార్థులకు లేదు. ఆ పరిధిలోనే కుదించుకుపోయిన వారి నుంచి అద్భుతాలు ఆశించలేం. విద్యావిధానంతోపాటు తల్లిదండ్రుల ఆలోచనల్లోనూ మార్పు వచ్చినప్పుడే, కొత్తకొత్త విషయాలు నేర్చుకునే అవకాశం పిల్లలకు దక్కుతుంది. అదే సమయంలో, నేర్చుకోవలన్న తపన కూడా వారికి ఉండాలి. ఉదాసీనతను విడిచిపెట్టి, స్వాధ్యాయనాన్ని జీవితంలో ఒక భాగంగా చేసుకుంటేనే ముందడుగు సాధ్యమవుతుంది.

## బాలికల విద్యకు నిరంతర కృషి..



ఆఫ్రికాలో బాలికల విద్యా వ్యాప్తికి ప్రముఖంగా కృషి చేస్తున్న యువ సామాజిక కార్యకర్త, డాక్యుమెంటరీ ఫిల్మ్ మేకర్ జూరియల్ ఒడువోల్ కేవలం ఒక వ్యక్తికాదు.. వ్యవస్థగా పదని చేస్తున్నది. చిన్నతనం నుంచే విద్యకు ఉన్న ప్రాధాన్యతను తెలుసుకోవడమేగాక, ప్రపంచానికి తెలియ చేయడానికి నడుం బిగించింది. ముఖ్యంగా ఆఫ్రికా ఖండంలో వెనుకబడిన బాలికల విద్యాభ్యాసాన్ని మెరుగుపరచాలన్న పట్టుదలతో వివిధ కార్యక్రమాలను చేపడుతున్నది. ఒడువోల్ కేవలం 10 ఏళ్ల వయసులోనే బాలికల విద్యా కోసం ప్రచారం ప్రారంభించడం విశేషం. ఆమె 2013లో 'డ్రీమ్ అప్... స్పీక్ అప్... స్టాండ్ అప్' అనే పేరుతో బాలికల విద్యపై డాక్యుమెంటరీ రూపొందించింది. ఇది అనేక దేశాల్లో ప్రదర్శితమై, విమర్శకుల ప్రశంసలు అందుకుంది. బాలికలు ఉన్నతమైన జీవితాలు... ఉజ్వల భవిష్యత్తుపై కలలుగనాలని, తమ అభిప్రాయాలను విస్పష్టంగా చెప్పాలని, తాము నిర్ణయించుకున్న పంథాలో ముందుకు సాగాలన్న సూత్రాలతో నిర్మించిన ఈ డాక్యుమెంటరీ లక్షలాది మంది బాలికల్లో స్ఫూర్తి నింపుతున్నది. ఒడువోల్ ఆఫ్రికాలోని అనేక దేశాలలో విద్యా కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు నిర్వహించి, వేలాది బాలికలకు ప్రోత్సాహమిచ్చింది. ఆమె 30కి పైగా దేశాధినేతలను కలసి బాలికల విద్యా ప్రాధాన్యతను వివరించింది. వారిని ఇంటర్వ్యూ చేసింది. బాలికలకు విద్యను అందించడంలో ఎదురయ్యే సవాళ్లపై అవగాహన పెంచడమే కాకుండా, వారికి నాయకత్వ నైపుణ్యాలు నేర్పించడంలోనూ ఆమె ముందుంది. ఒడువోల్ ప్రపంచంలో అత్యంత యువ డాక్యుమెంటరీ ఫిల్మ్ మేకర్‌గా గుర్తింపు పొందింది. ఆమె ఐక్య రాజ్య సమితి, యునెస్కో వంటి అంతర్జాతీయ వేదికల్లో బాలికల విద్యపై ప్రసంగించింది. ఆమె కృషికి అనేక అవార్డులు, గౌరవాలు లభించాయి. ఒడువోల్ చేసిన ఈ కృషి వల్ల ఆఫ్రికాలోనే కాక, ప్రపంచవ్యాప్తంగా బాలికల విద్యపై అవగాహన పెరిగింది, బాలికలకు ప్రేరణ కలిగింది.

### యూత్ ఐకాన్స్

ఎంతో మంది యువతీయువకులు దేశ కీర్తిప్రతిష్ఠలను ఇనుమడింపచేశారు. చిన్న వయసులోనే అత్యున్నత శిఖరాలను అధిరోహించారు. యువతకు మార్గదర్శకులుగా నిలిచారు. అలాంటి అద్వితీయ ప్రతిభావంతుల గురించి క్లుప్తంగా తెలుసుకుందాం..

# ప్రత్యక్ష సంక్షేమం.. పరోక్ష భారం

ఉత్పాదకశక్తి పెంచలేని మోదీ అభివృద్ధి
ప్రజల కోసం పనిచేసేది సిపిఐ మాత్రమే
పార్టీ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు






**ప్రజాపక్షం/చింతకాని :** పాలక వర్గాలు ప్రత్యక్షంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, ప్రజలపై పరోక్ష భారాన్ని మోపుతున్నాయని సిపిఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు ఆరోపించారు. ఈ భారం ప్రజలను మరింత పేదలను చేస్తుందని ఆయన తెలిపారు. సోమవారం చింతకాని సిపిఐ 17వ మండల మహాసభ మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో జరిగింది. కూచిపూడి రవి, మార్గం శ్రీనివాస్, గుండ్ల బేబీరాణి అధ్యక్ష వర్గంగా వ్యహరించిన సభలో హేమంతరావు మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యులను ముప్పు తిప్పలు పెడుతున్నాయన్నారు. ధరలు పెంచుతూ, పన్నుల భారం మోపుతూ అరకొర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. మోదీ అభివృద్ధి, ఐక్యత అంటూ గొంతు చించుకుంటున్నారని, ఆయన 11 ఏళ్ల పాలనలో ఏ రంగంలో ఉత్పాదక పెరిగిందో, ఏ రంగం స్వయం సమృద్ధిని సాధించిందో తెలపాలని ఆయన డిమాండ్ చేశారు. సంపన్న వర్గాలు మిలీయనీర్లుగా, బిలీయనీర్లుగా, మల్టీ బిలీయనీర్లుగా రూపాంతరం చెందారు తప్పా, పేదల జీవన విధానంలో కనీస సానుకూల మార్పులు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన శాస్త్ర సాంకేతిక రంగాన్ని మోదీ తన అబద్దపు ప్రచారాలకు వాడుకుంటున్నాడన్నారు. రైతు బీమా అములులో వైఫల్యం చెందిన కేంద్ర సర్కార్ గ్రామీణ పేదలకు బతుకుదెరువుగా మారిన జాతీయ ఉపాధి హామీ పథకం కేటాయింపులు తగ్గించిందని, క్రమంగా దానికి ఎత్తివేసేందుకు సిద్ధమవుతుందని ఆయన తెలిపారు. బిజెపి లేదా దాని అనుబంధ సంస్థల్లో పనిచేస్తున్న వారు సోకాల్డ్ దేశ భక్తులేనన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో వైఫల్యం చెందిందన్న భావన సర్వత్రా వినపడుతుందని, దీని నుంచి బయటపడేందుకు హామీల అమలుకు పూనుకోవాలని హేమంతరావు సూచించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, బస్ ఛార్జీలు పెంచడం దేనిని సూచిస్తుందని ఆయన ప్రశ్నించారు. పంటల బీమాపై ఆశ పోయిందని ఇప్పుడు రైతు భరోసాపై కూడా అపనమ్మకం ఏర్పడిందన్నారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే దేశంలో భూసంస్కరణల చట్టం, జాతీయ ఉపాధి హామీ పథకం, అటవీ హక్కుల చట్టం, ఒకప్పటి బ్యాంకుల జాతీయకరణ, సమ్మె హక్కు, సమాన పనికి సమాన వేతనం మొదలైన చట్టాలను సాధించుకున్నామన్నారు. ఒక పక్క పార్టీ నిర్మాణాన్ని పెంపొందించుకుంటూ మరో పక్క ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలన్నారు. సభకు ముందు పార్టీ పతాకాన్ని బాగం హేమంతరావు ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. మహాసభలో రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, సిహెచ్ సీతామహాలక్ష్మి, ఏపూరి రవీంద్రబాబు, మేకల శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పగిడిపల్లి ఏసు, దూసరి శ్రీరాములు, కన్నెబోయిన విజయమ్మ, రాసాల మోహన్‌రావు, పావులూరి మల్లికార్జున్, వెంగళ ఆనందరావు, దూసరి గోపాలరావు, అబ్బూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక....** మహాసభలో చింతకాని మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా దూసరి గోపాలరావు, సహాయ కార్యదర్శులుగా అబ్బూరి మహేష్, మార్గం శ్రీనుతో పాటు 48మందితో కమిటీని ఎన్నుకున్నారు.

# సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయాలి

సిపిఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్

**ప్రజాపక్షం /శ్రీరాంపూర్ :** సింగరేణి పనిచేస్తున్న అర్హులైన కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. సోమవారం నస్పూర్‌లోని శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం జరిగిన సిపిఐ మండల మహాసభ ఘనంగా నిర్వహించామన్నారు. జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు లక్ష్మణ్ తెలిపారు. మండల కార్యదర్శిగా జోగుల మల్లయ్య, సహాయ కార్యదర్శిగా లింగం రవి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పేర్కొన్నారు. సమావేశంలో సిసిసి కార్నర్‌లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బస్ స్టాప్ ఏర్పాటు చేసి, మరుగుదొడ్లు నిర్మించాలని, నూతన బొగ్గు గనులు తీసుకురావాలని, కాంట్రాక్ట్ కార్మికులపై అధికారుల ఒత్తిడిని తగ్గించాలని, సింగరేణిలో సొంతింటి పథకం అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేసేలా పోరాటం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తీర్మానించినట్లు లక్ష్మణ్ వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సిపిఐ ఎల్లవేళలా ముందుంటుందన్నారు. మండలంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై పోరాటాలు చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు రేగుంట చంద్రశేఖర్, జోగుల మల్లయ్య, లింగం రవి, కార్కూరి నగేష్, రాజేశ్వరరావు, అఫ్రోజ్ ఖాన్, బొడ్డు లచ్చన్న, పూజారి రామన్న, దొడ్డిపట్ల రవీందర్, మహేష్, లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# 'ఆపరేషన్ కగార్' ఆపండి..

సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌ :** కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని సిపిఐ కార్యాలయంలో ఈనెల 17న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కులో జరిగే మహాధర్నా పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. కగార్ నిర్వహించే ప్రాంతంలో ఖనిజ సంపద ఉన్న నేపథ్యంలో ఆ ప్రాంతాన్ని కార్పోరేటర్లకు అప్పగించే ప్రయత్నం మోదీ ప్రభుత్వం చేస్తుందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. అనేక కార్మిక చట్టాలను రద్దు చేసిందని ఆరోపించారు. దేశంలో శాంతిని నెలకొల్పే విధంగా మావోయిస్టులతో చర్చలు జరపాలని ఆయన కోరారు. హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాకు కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, యల్లావుల రమేష్, సోమగాని కృష్ణ, మామిడి వెంకయ్య, జక్కుల రమణ పాల్గొన్నారు.



# ప్రజాసమస్యలపై పోరాటమే ఎజెండా

సిపిఐ యాదాద్రి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు




**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటమే సిపిఐ ఎజెండా అని పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. సోమవారం సిపిఐ మండల మహాసభ మర్యాల గ్రామంలో ఎనగందుల రాజప్ప, భూడిమే సంధ్యారాణి అధ్యక్షతన జరిగింది. మహాసభకు ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు హాజరై మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ప్రజా సమస్యలే ఎజెండాగా రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. దేశంలో ఎన్‌డిఏ ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫ లం చెందాయన్నారు. సమస్యల పరిష్కారం కొరకు పోరాటాలు చేసి సాధించుకోవాల్సిన అవసరం ఉందని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు పత్తి రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని, గతంలో ధరణిలోని అవకతవకలను భూభారతి ద్వారా సరిచేసి రైతులకు న్యాయం చేయాలని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, వృద్ధాప్య, వికలాంగుల, ఒంటరి మహిళల పెన్షన్లు, రైతు రుణమాఫీని ఎలాంటి షరతులు లేకుండా చేయాలని, సకాలంలో రైతు భరోసా అమలు చేయాలని, ఉపాధి హామీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని, పని దినాలను పెంచాలని గోదా శ్రీరాములు డిమాండ్ చేశారు. మండలంలో ఆకుకూరలు, కూరగాయల రైతులు ఉన్నారని, వారు ఇతర ప్రాంతాలకు వెళ్లి అమ్మకాలు చేయడంతో దళారులు మోసం చేస్తున్నారన్నారు. ఈ మోసాలు నివారించడానికి మండల కేంద్రం లో మార్కెట్లు ఏర్పాటు చేసి వినియోగ దారులు కొనుగోలు చేసేటట్లు చూడాలని మహాసభలో తీర్మానం చేశారు. అనంతరం మండల నూతన కమిటీ ఎన్నుకున్నారు. సిపిఐ బొమ్మలరామారం మండల కార్యదర్శిగా అన్యమైన వెంకటేష్, సహాయ కార్యదర్శిగా ఎనగల రాజప్పతోపాటు తొమ్మిది మంది కార్యవర్గ సభ్యులు, 21 మంది కౌన్సిల్ సభ్యులను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాసభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు యానాల దామోదర్‌రెడ్డి, బోలగాని సత్యనారాయణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లెం కృష్ణ, మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ, సిపిఐ మండల కార్యదర్శి అన్యమైన వెంకటేష్, జిల్లా కౌన్సిల్ సభ్యురాలు వడ్లకొండ భారతం, ఎన్నగల రాజప్ప, పల్లపు రాజు, రెడ్యానాయక్ విట్టల్ నాయక్, తుమ్మల జ్యోతి, తుమ్మల గౌతమి, తుమ్మల లావణ్యమైన కమల, బుజ్జి పాపా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రిమ్స్‌లో పనిచేస్తున్న మహిళా కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు

ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యు రాష్ట్ర సహాయకార్యదర్శి నళినిరెడ్డి డిమాండ్
మహిళా సమాఖ్యలో చేరిన రిమ్స్ కార్మికులు

**ప్రజాపక్షం/ఆదిలాబాద్ ప్రతినిధి :** రిమ్స్‌లో పనిచేస్తున్న మహిళా కార్మికులకు కనీస వేతనాలు రూ. 26 వేలు చెల్లించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య(ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యు) రాష్ట్ర సహాయ కార్యదర్శి ముడుపు నళినిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం రిమ్స్‌లో జరిగిన సమావేశంలో భారత జాతీయ మహిళా సమాఖ్యలో రిమ్స్ పలువురు మహిళా కార్మికులు చేరారు. ఈ సందర్భంగా వారికి నళినిరెడ్డి స్వాగతం పలికి సభ్యత్వం అందజేశారు. ఆనంతరం రిమ్స్ మహిళా సంఘం బ్రాంచ్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎ.అనసూయ, కార్యదర్శి సాయినా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నళినిరెడ్డి మాట్లాడుతూ రిమ్స్ మహిళా కార్మికులకు వేతనాలలో కోత లేకుండా, సెలవు దినాల వేతనం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యు జిల్లా కార్యదర్శి అమీనా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# మహానగరి
గ్రేటర్ హైదరాబాద్ GREATER HYDERABAD

## మంత్రి వాకిటి శ్రీహరిని సన్మానించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**ప్రజాపక్షం/షాద్‌నగర్ :** తెలంగాణ రాష్ట్ర మంత్రిగా వాకిటి శ్రీహరి బాధ్యతలు చేపట్టిన నేపధ్యంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘనంగా సత్కరించారు. సోమవారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ, పాడిపరిశ్రామివృద్ధి, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నేపధ్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. మంత్రి వాకిటి శ్రీహరికి కేటాయించిన శాఖలకు సంపూర్ణంగా న్యాయం చేసేందుకు కృషి చేస్తారని ఆకాంక్షించారు. రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని, ఇచ్చిన హామీలను ప్రణాళిక బద్ధంగా అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివరించారు.

## అతిసార నివారణకు ముందస్తు చర్యలు

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి:** అతిసార వ్యాధి నివారణ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు భాగస్వాములు కావాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతిసార ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అతిసార వ్యాప్తిని అరికట్టడంపై ప్రచారం నిర్వహించాలన్నారు. ఇందుకోసం ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు మైక్రో ప్లాన్ అమలు చేయాలని తెలిపారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 16 నుండి జూలై 31 వరకు అధికార వ్యాధి నివారణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అతిసార వ్యాధి వల్ల కలిగే నష్టాలు, తల్లిపాల ప్రాముఖ్యత,పరిశుభ్రత, పరిసరాల శుభ్రత గురించి వివరించేలా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ డాక్టర్ షిభ హయత్,జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి,డిపిఓ సురేష్ మోహన్,డిఇఓ సుసింధర్ రావు, డిప్యూటీ డిఎంహెచ్వోలు, తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు అందించడం అభినందనీయం

జాతీయ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్



**ప్రజాపక్షం/గండిపేట :** రియల్ ఎస్టేట్ డెవలపర్‌లలో ఒకటైన రాజపుష్ప ప్రాపర్టీస్‌ను సోమవారం హైదరాబాద్ నార్సింగిలోని ప్రధాన నివాస సముదాయం రాజపుష్ప ప్రావిన్షియాలో అతిపెద్ద లగ్జరీ క్లబ్‌హౌస్ ని ఘనంగా ప్రారంభమైంది. ప్రారంభ కార్యక్రమానికి పద్మభూషణ్ అవార్డు గ్రహీత జాతీయ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, రాజపుష్ప ప్రాపర్టీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.శ్రీనివాస్‌రెడ్డి అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపీచంద్ మాట్లాడుతూ కమ్యూనిటీ అభివృద్ధి పట్ల ముందుచూపుతో మౌలిక సదుపాయాలు కల్పించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ సుజిత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు వంశీకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## నీట్‌లో 'అపో'లో అకాడమీ ప్రభంజనం



**ప్రజాపక్షం/సరూర్‌నగర్ :** నీట్ పరీక్ష ఫలితాల్లో దిల్‌షుఖ్‌నగర్ అపోలో మెడికల్ అకాడమీ ప్రభంజనం సృష్టించి అత్యంత్తమ ర్యాంకులు సాధించామని అకాడమీ ఛైర్మన్ పోసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సోమవారం అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అకాడమీలో అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తమ అకాడమీ నుంచి 600 మంది విద్యార్థులు నీట్ రాయగా 412 మంది మెడికల్ సీట్లతో పాటు, 720 మార్కుల గాను 658 మార్కులు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ అల్వాల మధుసూదన్, అధ్యాపకులు శ్రీధర్, గోవర్ధన్‌రెడ్డి, కెవిఆర్, రాజు, సునీత్ తదితరులు పాల్గొన్నారు.

## హై వోల్టేజీ సమస్య పరిష్కారం

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



**ప్రజాపక్షం/షాద్‌నగర్ :** ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న విద్యుత్ హైవోల్టేజీ సమస్య పరిష్కారం అయిందని మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి అన్నారు. కేశంపేట మండలం పాపిరెడ్డిగూడ గ్రామంలో హై వోల్టేజీ సమస్య ఉందని షాద్‌నగర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళారు. గ్రామస్తులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే 11రోజుల్లోనే విద్యుత్ సమస్యను పరిష్కరించారని తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి తెలిపారు. ఇండ్లపై ఉన్న విద్యుత్ తీగలను తొలగించిన నేపద్యంలో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేయడంతోపాటు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## వరద ప్రభావం ఉన్న కాలనీల సమస్యలు పరిష్కరిస్తాం

కార్పొరేటర్ సుజాత నాయక్




**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** వరద ప్రభావం ఉన్న కాలనీల సమస్యలను పరిష్కారం చేయబోతున్నామని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బానోతు సుజాత నాయక్ అన్నారు. సోమవారం ఎస్ఎన్‌డిపి నాలా నిర్మాణ పనులు జరిగే ప్రాంతాలను స్థానిక కాలనీ వాసులు, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా సుజాత నాయక్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నాలా నిర్మాణాలు పూర్తి అయితే కాలనీ వాసులకు వరద ప్రభావం లేకుండా శాశ్వత పరిష్కారం లభిస్తుందని సుజాత నాయక్ అన్నారు. కార్యక్రమంలో స్ట్రాటజిక్ నాలా డెవలప్మెంట్ అధికారి రోహిణి, డిఇ అనురాధ, ఎఇ కార్తీక్ మల్లికార్జున్, కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై బల్దియా కఠిన చర్యలు

స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ జారీ
సీజ్ చేసిన అధికారికి
తొలగింపు అధికారం తీసివేత

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఇక నుంచి అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలని మహానగర పాలక సంస్థ(జిహెచ్ఎంసి) నిర్ణయించింది. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను వినియోగించుకోకుండా చర్యలు చేపట్టనుంది. అందుకు సంబంధించి నిబంధనలకు పదును పెట్టింది. అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించేందుకు జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్‌వి కర్ణన్ ప్రత్యేక ప్రోటోకాల్‌ను విడుదల చేశారు. నగరంలో గుర్తించిన అనధికార భవనాలను సీజ్ చేయడంపై తాజాగా స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపి)ను జారీ చేశారు. ఈ ప్రక్రియలో, సీజ్ చేసిన అధికారికంటే పైస్థాయి అధికారి మాత్రమే భవనంపై పెట్టిన ముద్రలను తొలగించే అధికారం కలిగి ఉంటారు. ఉదాహరణకు, డిప్యూటీ కమిషనర్ సీజ్ చేస్తే, జోనల్ కమిషనర్ మాత్రమే సీజ్‌ను తొలగించే అధికారం కలిగి ఉంటారు. అదే విధంగా జోనల్ కమిషనర్ సీజ్ చేస్తే, జిహెచ్ఎంసి కమిషనర్ తొలగించేందుకు అధికారం ఉంటుంది. ఇందుకు సంబంధించిన సర్క్యులర్ కమిషనర్ కర్ణన్ జారీ చేశారు. టిజిబిపాస్ చట్టం, కోర్టు ఆదేశాల ప్రకారం చర్యలు చేపట్టనున్నారు. టెలంగాణ బిల్డింగ్ పరమిషన్ అండ్ సెల్ఫ్ సర్టిఫికేషన్ సిస్టం (టిజి బిపాస్ ) చట్టం, 2020 ప్రకారం, రెండు సందర్భాల్లో భవనాలను సీజ్ చేయవచ్చని ఎస్ఓపి పేర్కొంది. భవన అనుమతి కోసం తప్పుదోవ పట్టించే సమాచారం ఇవ్వడం, అనుమతి లేకుండా లేదా ఆమోదించిన ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణం చేపట్టడం చేస్తే సీజ్ చేయనున్నారు. ఇటీవల సుప్రీం కోర్టు (డిసెంబర్ 2024), తెలంగాణ హైకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలను కూడా ఈ ప్రక్రియలో పాటించాల్సి ఉంటుందని మార్గదర్శకాల్లో స్పష్టం చేశారు. షోకాజ్ నోటీసు జారీ అయిన తర్వాత కూడా నిర్మాణం కొనసాగితే అంతస్తులను తక్షణమే సీజ్ చేయాల్సి ఉంటుంది.



**సీజ్ ప్రక్రియ ఇలా..** ఒకసారి నోటీసు జారీ చేసిన తర్వాత, జిల్లా కలెక్టర్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ చీఫ్‌కు, జోనల్ కమిషనర్‌కు, లేదా నియమించిన నోడల్ అధికారికి సమాచారాన్ని పంపించి, నిర్మాణంపై స్పష్టంగా నోటీసు అంటించాలి. ఒకవేళ నిర్మాణం తక్షణమే ఆపకపోతే, మూడు రోజుల్లో సీజ్ ప్రక్రియ మొదలవుతుంది. ఎరుపు రంగు రిబ్బన్‌ను మొత్తం నిర్మాణ చుట్టూ బిగించాల్సి ఉంటుంది. అధికారుల సంతకాలతో కూడిన ట్యాగ్‌ను జతచేయాలి. రిబ్బన్ కట్లు ఎక్కడ కలుస్తాయో అక్కడ మోముతో జిహెచ్ఎంసి కార్యాలయ ముద్ర వేయాలి. ప్రతి ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలపై మెట్లు, లిఫ్టు, ర్యాంపులు మొదలైన వాటిని ప్లైవుడ్ లేదా బోర్డులతో మూసేయాలి. తాళాలు వాడే అవకాశం ఉంటే, వాటిని దుస్తులతో కప్పి, మోముతో ముద్ర వేయాలి.

**వీడియో, ఫోటో ఆధారాలు తప్పనిసరి...** సీజ్ ప్రక్రియ మొత్తం ఫోటోగ్రఫీ, వీడియో రికార్డింగ్ ద్వారా డాక్యుమెంట్ చేయాలి. విద్యుత్, నీటి కనెక్షన్లను తొలగించేందుకు సంబంధిత శాఖలకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. పోలీసు స్టేషన్ అధికారికి, సంబంధిత సబ్‌రిజిస్ట్రార్‌కు సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. ఆస్తిపై లీగల్ కేసులు ఉంటే, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌కు సమాచారం అందించాలి. సీజ్ చేసిన ప్రక్రియలో పాల్గొన్న పోలీసు, పౌర సిబ్బంది వివరాలతో కూడిన నివేదికను తయారుచేసి, ఇద్దరు పంచులు సంతకం చేయాలి. ఆ నివేదికను కమిషనర్‌కు పంపించడంతో పాటు డిజిటల్ పోర్టల్‌లో ప్రదర్శించాలి.

## సమస్యలపై జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం వద్ద బిజెపి ధర్నా

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** నగరంలో సమస్యలను పరిష్కరించాలని బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. నగరంలో వీధి దీపాలు, రోడ్ల సమస్య, నాలాల పూడికతీత పనులు చేయలేదని, డివిజన్‌లలోని సమస్యలు పరిష్కరించాలంటూ డిమాండ్ చేస్తూ సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. బిజెపి నేతలు, కార్యకర్తలు కార్యాలయంలోకి దసూకెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ సమయంలో పోలీసులు, బిజెపి నేతల మధ్య వాగ్వాదం జరిగింది. జిహెచ్ఎంసి కమిషనర్‌ను కలుస్తామని, చెప్పడంతో 15 మందిని అనుమతిస్తామని పోలీసులు చెప్పారు. చివరకు కొంతమంది ప్రతినిధులకు అనుమతినివ్వడంతో వారు కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతం రావు మాట్లాడుతూ ప్రజా సమస్యలను చెప్పేందుకు వస్తే గేట్లు మూసేసి రాకుండా ఎందుకు అడ్డుకుంటున్నారన్నారు. విశ్వనగరంగా చెబుతున్న హైదరాబాద్ ఇప్పుడు వీధి దీపాలు లేక అంధకారంలో ఉందన్నారు. వీధిదీపాలు లేని కారణంగా గల్లీల్లో, కాలనీల్లో గంజాయికి అడ్డాలుగా మారాయన్నారు. మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ నగరంలో ఎక్కడికక్కడ సమస్యలు ఉన్నాయని, వానాకాలం వచ్చిన పూడికతీత పనులు చేయలేదని, ఎక్కడ చూసిన జనం ఇబ్బందులు పడుతున్నారని, చిన్న వానకే నగరం నీట మునిగే ప్రమాదం ఉందన్నారు. కమిషనర్ చెప్పే మాటలకు చేతలకు పొంతన లేదన్నారు. కార్యక్రమంలో మాజీమంత్రి సి. కృష్ణయాదవ్, కార్పొరేటర్లు రవిచారి, అమృత, శ్రవణ్ పాల్గొన్నారు.

# వర్షాకాల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్‌వి కర్ణన్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా వర్షాకాల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్‌వి కర్ణన్ తెలిపారు. వర్షాకాల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన నల్లకుంట ఫీవర్ ఆస్పత్రి సమీపంలో జరుగుతున్న ప్రత్యేక కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు జిహెచ్ఎంసిలో ప్రత్యేక కార్యక్రమం చేపట్టిన నేపథ్యంలో ఆయా ప్రాంతాల ప్రజలు, రాజకీయ నాయకులు జిహెచ్ఎంసికి సహకరించి, విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ ఎన్. రవి కిరణ్, అదనపు కమిషనర్ సి.ఎన్. రఘు ప్రసాద్, సహాయ వైద్యాధికారి హేమలత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

### జాప్యం లేకుండా సమస్యలు పరిష్కరించాలి

ప్రజావాణి సందర్భంగా ప్రజల నుండి వచ్చిన విన్నపాల పరిష్కారంలో జాప్యం చేయరాదని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్‌వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో నగరం నలువైపుల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కమిషనర్‌కు విన్నవించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్‌లు సిఎన్ రఘు ప్రసాద్, వేణుగోపాల్, డాక్టర్ యాదగిరి రావు, సత్యనారాయణ, వేణుగోపాల్ రెడ్డి, నళినీ పద్మావతి, గీతా రాధిక, మంగతాయారు, చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్, విజిలెన్స్ అదనపు ఎస్.పి. శ్రీనివాస్, చీఫ్ సిటీప్లానర్ కె.శ్రీనివాస్, అదనపు చీఫ్ సిటీప్లానర్లు ప్రదీప్ కుమార్, గంగాధర్, వెంకన్న పాల్గొన్నారు.



### అంబర్‌పేట్ ఎస్‌టిపిని సందర్శించిన అధికారులు

ఎస్‌టిపిల నిర్మాణ ప్రాజెక్టు ప్యాకేజ్1లో భాగంగా అంబర్‌పేట్‌లో నిర్మిస్తున్న 212.5 ఎంఎల్‌డి సీవరేజి ట్రీట్‌మెంట్ ప్లాంట్(ఎస్‌టిపి)ల నిర్మాణ పనులను జలమండలి ఎండి అశోక్‌రెడ్డి, జిహెచ్ఎంసి కమిషనర్, ఆర్‌వి కర్ణన్, ఎంఆర్‌డిసిఎల్ ఎండి నర్సింహారెడ్డి, జలమండలి జడి మయాంక్ మిట్టల్‌లతో కలిసి సందర్శించారు. తుదిదశలో ఉన్న పనుల్లో వేగంపెంచి రెండు మూడు రోజుల్లో ప్రారంభానికి సిద్ధం చేయాలని అశోక్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జలమండలి ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్, సిజిఎంలు పద్మజ, సుజాత, జిఎం సుబ్రహ్మణ్యం, జిహెచ్ఎంసి, విద్యుత్‌శాధికారులు ఉన్నారు.

# ఆక్రమణలపై హైడ్రాకు ఫిర్యాదులు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** నగరంలో నాలాల ఆక్రమణలపై హైడ్రాకు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. నాలాల మీద స్లాబులు వేసి, ఇంటి ఆవరణగా మార్చేస్తున్నారని పలువురు ఫిర్యాదు చేశారు. అక్కడ నాలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడం సాధ్యం కాక అవి పూడుకుపోతున్నాయని పలువురు పేర్కొన్నారు. మల్కాజిగిరి, బాచుపల్లి, సికింద్రాబాద్‌లోని పద్మారావునగర్, మాధాపూర్ ఇలా నగరం నలువైపుల నుంచి నాలాల ఆక్రమణలపై ఫిర్యాదులందాయి. వీటితో పాటు, ఒకప్పటి గ్రామపంచాయతీ లేఔట్‌లను తిరిగి వ్యవసాయ భూములుగా చిత్రీకరించి, తప్పుడు పాస్ పుస్తకాలతో కొంతమంది వారసులు, కబ్జా దారులు కాజేస్తున్నారని పలువురు వాపోయారు. సోమవారం హైడ్రా ప్రజావాణికి వచ్చిన 47 ఫిర్యాదుల్లో ఎక్కువ మొత్తం పాత లేఔట్‌లు, నాలాల ఆక్రమణలపైనే ఉన్నాయి. గూగుల్, ఎన్ఆర్ఎస్‌సి, గ్రామీణ మ్యాప్‌లతో ఫిర్యాదులను ఏ.వి. రంగనాథ్ క్షుణ్ణంగా పరిశీలించారు. పాత లేఔట్‌లలో రహదారులు, పార్కులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను కాపాడుతూనే, అమాయకులు మోసపోకుండా చర్యలు తీసుకుంటున్నామని ఫిర్యాదుదారులకు భరోసా ఇచ్చారు. చెరువు




ఎఫ్‌టిఎల్, బఫర్‌లో మాదిరే నాలాలు ఆక్రమించి నిర్మించిన ఇళ్లు, అపార్టుమెంట్లు కొనేటప్పుడు అన్ని సరి చూసుకోవాలని సూచించారు.

## బిసిల రిజర్వేషన్లపై ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ 18న మహాదీక్ష



**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈనెల 18న ఇందిరాపార్కు వద్ద మహాదీక్ష చేపట్టనున్నట్టు తెలంగాణ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ తెలిపారు. సోమవారం హైదరాబాద్ బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో సోషల్ డెమోక్రటిక్ జెఎసి చైర్మన్ కోల జనార్దన్, బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ , న్యాయవాదుల జెఎసి అధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్, ముదిరాజ్ జెఎసిఅధ్యక్షులు పి.సుధాకర్, బోయ హక్కుల సమితి అధ్యక్షులు బోయ గోపి, రక్షక్ దళ్ చైర్మన్ ఉదయ్ నేత, మహిళా సంఘం కార్యదర్శి శివమ్మతో కలిసి మీడియాతో మాట్లాడారు.

## దొంగతనాల కేసులో ముగ్గురు నేరస్తులు అరెస్టు

**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** ఇంటి తాళాలు పగులగొట్టి బంగారం, వెండి వస్తువులు దొంగిలించిన ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 9న గంప అనురాధ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన వనస్థలిపురం పోలీసులు నేరస్తులను పట్టుకుని వారి నుంచి సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. కర్మన్‌ఘాట్ చెందిన మండ్ల శివ(32), కాంజన్ బాగ్ సైదామబాద్‌కు చెందిన ఉడవత్ బాష్య (33), నిలం రాజశేఖర్‌రెడ్డి నగర్, సైదాబాద్‌కు చెందిన గంగుల విజయ్(28) దొంగతనాలు చేస్తూ పోలీసులకు పట్టుపడ్డారు. వారిని పోలీసులు విచారించగా దొంగతనాలను ఒప్పుకున్నారు. వారి నుంచి 14తులాల బంగారం, 24 తులాల వెండి వస్తువలను రికవరీ చేసి, ఒక పల్సర్ బైక్, ఒక సెల్ ఫోన్ సీజ్ చేసినట్టు వనస్థలిపురం సిఐ మహేష్ తెలిపారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. గతంలో మండ్ల శివ 7 దొంగతనాల కేసులులో జైల్‌కు వెళ్లాడు. కేసును చెందించిన వనస్థలిపురం సిఐ మహేష్, డిఐ బి. రాజేష్ నాయక్, క్రైమ్ సిబ్బందిని ఎల్‌బి నగర్ డిసిపి ప్రవీణ్ కుమార్ అభినంధించారు.

# ఆటో రిక్షా పర్మిట్లపై జిఓ జారీ హర్షణీయం

సిఎం రేవంత్‌రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు
తెలంగాణ ఆటోరిక్షా డ్రైవర్ల జెఎసి కృతజ్ఞతలు

**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** కొత్తగా జిహెచ్ఎంసి, ఒఆర్ఆర్ పరిధిలో 60వేల ఆటోరిక్షా పర్మిట్లకు జి.ఒ. జారీ చేయడం, రవాణా సంక్షేమ బోర్డు ఏర్పాటును ప్రతిపాదించడం పట్ల తెలంగాణ ఆటోరిక్షా డ్రైవర్ల జెఎసి హర్షం వ్యక్తం చేసింది. ఈమేరకు సిఎం రేవంత్‌రెడ్డికి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. సోమవారం హైదరాబాద్ బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి జెఎసి కన్వీనర్ బి.వెంకటేశం (ఎఐటియుసి), వి. మారయ్య, మహేశ్ (బిఆర్‌టియు), పి.శ్రీకాంత్, అజయ్‌బాబు (సిఐటియు), వి.ప్రవీణ్ (టియుసిఐ), ఎం.ఎ.సలీం, నజీర్, రఫీక్ (యుటిఎడిడబ్ల్యుఎ), పి.రాంరెడ్డి (ఐఎఫ్‌టియు), పి. యాదగిరి (టిఎన్‌టియూసి), ఎస్.కె.పి.జమ (జిహెచ్ఎడియు) హాజరయ్యారు. ఈ సందర్భంగా బి.వెంకటేశం మాట్లాడుతూ గత రెండు దశాబ్దాల పోరాటం ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకొన్నదన్నారు. అదేవిధంగా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు, ఎంఎల్‌సి ప్రొఫెసర్ కోదండరామ్‌లు ప్రభుత్వంపై ఒత్తిడిపై తేవడమేగాక పలుమార్లు మంత్రి పొన్నం ప్రభాకర్‌తో చర్చలు జరిపారని గుర్తుచేశారు. 2013 నుంచి పెండింగ్‌లో ఉన్న ఆటోమీటర్ చార్జీలను మినిమమ్ రూ.50, కిలోమీటర్‌కు రూ.20 చొప్పున పెంచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్టుగా ఆటోడ్రైవర్‌కు రూ.12వేల చొప్పున ఆర్థిక సాయం చేయాలని కోరారు. ఆటోడ్రైవర్ల పొట్టగొడుతున్న ఓలా, ఉబర్, రాపిడోల బైక్ ట్యాక్సీలను నిషేధించాలని వెంకటేశం విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఎఐటియుసి హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కమతం యాదగిరి, నేతలు ఎస్. అశోక్, సి.హెచ్. జంగయ్య, ఎండి.ఉమర్ ఖాన్, ఎస్.కె.లతీఫ్, ఎ.భిక్షపతి యాదవద్ తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ కగార్ పేరిట హత్యాకాండ ఆపాలి

సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు
రామస్వామి డిమాండ్

**ప్రజాపక్షం/షాబాద్ :** ఆపరేషన్ కగార్ పేరిట కొనసాగుతున్న హత్యాకాండను వెంటనే ఆపాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె.రామస్వామి డిమాండ్ చేశారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలో పార్టీ మండల కార్యదర్శి సత్తిరెడ్డి అధ్యక్షతన హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద జరిగే ధర్నాకు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ ఆపరేషన్ కగార్‌లో మావోయిస్టుల ఏరివేత పేరిట అమాయక ఆదివాసులను చంపేస్తున్నారన్నారు. ఆదివాసుల హక్కులను, ప్రకృతి వనరులు, ఖనిజ సంపదను దోచుకునేందుకు కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులను అణచివేస్తున్నారన్నారు.



కర్రెగుట్ట ప్రాంతాన్ని వేలాది మంది సాయిధ బలగాలు చుట్టుముట్టి నిరాయుధులుగా ఉన్న 31 మందిని లొంగిపోతామన్నా తుపాకీ తూటాలకు బలి చేశారన్నారు. శత్రుదేశం అయిన పాకిస్తాన్‌తో శాంతి చర్చలు జరపడానికి దేశ ప్రధాని మోదీకి సమయం ఉంటుంది కాని, దేశంలో పుట్టిన మావోయిస్టులతో శాంతి చర్చలు జరపకపోవడం దారణమన్నారు. ఇందిరా పార్కు దగ్గర జరిగే ఈ ధర్నా కార్యక్రమానికి ప్రజలు, కవులు, కళాకారులు, కార్మికులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రభులింగం, వడ్ల సత్యనారాయణ, మంజుల, లలిత, శ్రీకాంత్, పెంటయ్య, నరసింహ్మా, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు హయత్‌నగర్ సిపిఐ మహాసభ



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** సిపిఐ హయత్‌నగర్ మండల సమితి 10వ మహాసభ మంగళవారం జరుగనుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రాచారి, ఎల్‌బి నగర్ నియోజక వర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో సిపిఐ మహాసభ కరపత్రాలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరుకానున్నారన్నారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో మహాసభలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయని, వారు తెలిపారు. వందేళ్ల చరిత్ర కలిగిన సిపిఐ ప్రజల కోసం నిరంతరంగా పోరాడుతోందని, భవిష్యత్ కార్యాచరణకు దిశనిర్దేశం చేసేందుకు ఈ మహాసభలు దోహదపడతాయని తెలియజేశారు. ఈ మహాసభలకు పార్టీ కార్యకర్తలు, శాఖ కార్యదర్శులు అధిక సంఖ్యల్లో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# మహానగరి
గ్రేటర్ హైదరాబాద్ GREATER HYDERABAD

## తాగిన మత్తులో బీరు సీసాతో పొడుచుకున్న యువకుడు



**ప్రజాపక్షం/చర్లపల్లి:** తాగిన మత్తులో యువకుడు బీరు సీసాతో పొడుచుకున్న సంఘటన చర్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం చర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని బిఎన్ రెడ్డి నగర్ కాలనీ నియర్ గణేష్ కమాన్ వద్ద గుర్తు తెలియన వ్యక్తి తాగిన మత్తులో తనకు తాను బీరు సీసాతో పొడుచుకుని తీవ్ర గాయాలుపాలయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు తీవ్ర గాయాలైన యువకుని చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. వివరాలు తెలిసిన వారు చర్లపల్లి పిఎస్ నంబర్ 8712662788, ఎస్ఐ 8712 662784, సిఐ 8712662722 సెల్‌ఫోన్లకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

## ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబట్టే ఆలోచనలు విరమించుకోవాలి



**ప్రజాపక్షం/కుత్బుల్లాపూర్:** భవన నిర్మాణ సంక్షేమ మండలిని ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబట్టే ఆలోచనలు విరమించుకోవాలని సోమవారం రోజు జగద్గిరిగుట్ట లేబర్ అడ్డా వద్ద మంగళవారం తలపెట్టిన చలో కార్మిక భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, బోరు నిర్మాణనిర్మాణ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షులు హరినాథ్ రావ్, భవాని భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు బాలాజీ , జంబు, కార్మిక అడ్డా నాయకులు ముసలయ్య, రాములు, ఆశయ్య, పెద్ద ఎత్తున భవన నిర్మాణ కార్మికులు పాల్గొనడం జరిగింది.

## తడి, పొడి చెత్తపై అవగాహన



చెత్త డబ్బాలు పంపిణీ

**ప్రజాపక్షం/నాగారం:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 100 రోజులు ప్రణాళికలో భాగంగా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఈస్ట్ గాంధీ నగర్ కాలనీ, శ్రీసాయి కాలనీలో సిసి రోడ్లను కమిషనర్ భాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. వార్డులోని మహిళలకు, కాలనీవాసులకు తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. ఆటో డ్రైవర్లకు చెత్త డబ్బాలు, గౌస్‌లు, యాప్రాన్‌లను అందించారు. రాంపల్లి సుచిత్ర కాలనీ సమీప నాలాను ఇటాచీతో పూడికలు తీశారు. 15వ వార్డులో యానిమల్ బర్త్ కంట్రోల్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సురేష్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొట్టి యువకుడు మృతి



**ప్రజాపక్షం/చర్లపల్లి:** పార్కు చేసిన లారీని ఢీకొట్టి యువకుడు మృతి చెందిన ఘటన చర్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాగారంకు చెందిన మళ్ల నవీన్ రెడ్డి(27) తన ద్విచక్ర వాహనం రాయల్ ఇన్‌ఫీల్డ్( టిఎస్ 19 జి 3718)పై చర్లపల్లి నుండి చక్రీ పురం వైపై వెళ్తుండగా ఐడిఏ ఫేస్ 2లోని డైనాటెక్ కంపెనీ వద్ద సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తిని తప్పించే క్రమంలో అదుపు తప్పి పక్కనే పార్కింగ్ చేసిన లారీని ఢీకొట్టడంతో ఛాతీలో బలమైన గాయం కావడంతో అక్కడిక్కడే మృతి చెందారు. దీంతో మృతుని తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్ కలెక్టర్ మనుచౌదరి



**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇతర అధికారులతో కలిసి సోమవారం నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి మూడుచింతలపల్లిలోని రైతు వేదిక నుండి పాల్గొన్నారు. ఆయనతో పాటు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ నర్సింలు, జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ, హార్టికల్చర్ అధికారి శ్రీధర్, సంబంధిత అధికారులు రైతులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం 1034 రైతు వేదుకలకు వీడియో కాన్ఫరెన్స్ సదుపాయాన్ని కల్పించటంతో పాటు రైతు భరోసా నిధులు విడుదల చేస్తూ ఆన్‌లైన్ ద్వారా రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేసినట్లు సిఎం తెలిపారు. రైతులకు సోలార్ పంపుసెట్లతో ప్రయోజనాలు, వాణిజ్య పంటలు, ఇతర పంటలపై జిల్లా కలెక్టర్లు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.

## ప్రజావాణిలో 87 అర్జీలు స్వీకరించిన కలెక్టర్



**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి :** కింది స్థాయిలో పరిష్కారం కాకపోవటంతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో తమ అర్జీలు ఇస్తే మోక్షం లభిస్తుందన్న గంపెడాశతో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సోమవారం 87 అర్జీలను ధరఖాస్తుదారులు సమర్పించారు. మిక్కిలినేని మనుచౌదరి జిల్లా నూతన కలెక్టర్‌గా గత వారం పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ, ఇతర ప్రభుత్వ జిల్లా స్థాయి కార్యాలయాధికారులతో కల్సి ప్రజావాణిలో పాల్గొన్న ఆయన నేరుగా అర్జీలను స్వీకరించారు. సుదూర ప్రాంతాల నుండి వ్యయ ప్రయాసలకోర్చి కలెక్టరేట్‌కు వచ్చే అర్జీలకు సత్వర పరిష్కారాన్ని చూపించి నమ్మకాన్ని పొందాల్సిన బాధ్యత అధికారులందరిపైనా ఉందన్న విషయం విస్మరించవద్దని సూచించారు. ఒక వేళ అర్జీలను పరిష్కరించ లేని పక్షంలో దానికి కారణాలను సైతం ధరఖాస్తుదారులకు తెలియచేస్తూ అన్నింటి వివరాలను ఆన్‌లైన్‌లో వెంటవెంటనే నమోదు చేయాలన్నారు.

### ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి

## జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్..!



అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ధ్యేయం

ఎఐసిసి జాతీయ కార్యదర్శి ఇంచార్జి విశ్వనాథన్

**ప్రజాపక్షం/నవాబుపేట్ :**రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు ఏఐసీసీ జాతీయ కార్యదర్శి తెలంగాణ ఇన్‌ఛార్జ్ విశ్వనాథన్ అన్నారు. సోమవారం నవాబుపేట్ మండల కేంద్రంలో లింగంపల్లి లక్ష్మారెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా ఏఐసీసీ జాతీయ కార్యదర్శి ఇంచార్జి విశ్వనాథం, జిల్లా పరిషత్తులకు ధారాసింగ్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎఐసిసి జాతీయ కార్యదర్శి విశ్వనాథం మాట్లాడుతూ మాట్లాడుతూ.. మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరా రు. గాంధీ అంబేడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కార్యకర్త ప్రజలకు సంక్షేమ ఫలాలను గురించి వివరిస్తూ సోషల్ మీడియాలో చేరవేయాలని అన్నారు. రాహుల్ గాంధీ 11 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ పార్టీ కోసం కాకుండా అన్ని మతస్తుల ఆధారభిమానాలు పొందుతూ పాదయాత్ర నిర్వహించారని అన్నారు. బీజేపీ మతరాజకీయాలు చేస్తు రాజ్యాంగాన్ని అనుగదొక్కలని ప్రయత్నం చేస్తుంది. మన రాజ్యాంగాన్ని మనం కాపాడుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మంచి యువ నాయకుడు రేవంత్ రెడ్డి ప్రజాధరణ పొందిన నాయకుడని అన్నారు. ఈ సందర్భంగా చేవెల్ల ఇంచార్జి పామ్న భీమవరపు మాట్లాడుతూ.. రాబోయే రోజులు అతికీలకమైనవి స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లి పార్టీ కోసం ప్రజల కోసం పని చేసే నాయకులను గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి జాతీయ కార్యదర్శి, విశ్వనాథం, టీపిసిసి ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా పార్టీ పరిశీలకులు ధారా సింగ్ నాయక్, రాష్ట్ర డైరీ కార్పొరేషన్ చైర్మన్ జిల్లా పరిశీలకులు గుత్తా అమిత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టియూఎఫ్ఐడిసి చైర్మన్ చెల్లా నర్సింహారెడ్డితో పాటుగా పాల్గొన్న చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్, రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, నవాబ్ పేట మండలం అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, వైస్ ప్రెసిడెంట్ శివ ప్రసాద్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్, బి బ్లాక్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఉదయ్ మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గణపురం ప్రసాద్, నవాబ్ పేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్, సామ వెంకట్ రెడ్డి, శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి, సాయి కుమార్, మహిళా మండల అధ్యక్షులు ప్రభావతి, కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కిసాన్ సెల్ అధ్యక్షులు, బీసీ సెల్ అధ్యక్షులు,ఎస్సీ సెల్ అధ్యక్షులు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రజా నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా దృష్టి

జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ సూచించారు. ప్రజావాణి సందర్భమంగా జిల్లా లోని వివిధ గ్రామలనుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, సుధీర్, ఆర్‌డిఓ వాసుచంద్రలతో కలసి విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అపరిష్కారానికి అధికారులకు కృషి చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, బడిబాట, ధాన్య కొనుగోలు కేంద్రాలను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి పరిశీలించాలని కలెక్టర ఆదేశించారు. చౌక ధర దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని అదే విధంగా మంజురు అయిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ చేసి పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజావానికి 84 దరఖాస్తులు రాగా రెవెన్యూ సమస్యలతో పాటు వ్యవసాయ ,భూముల సర్వే, పెన్షన్లు, ఆర్టీసీ, ఇండ్ల, రేషన్ కార్డులు మంజురు తదితరు అంశాలపై విజ్ఞప్తులు వచ్చాయిని అన్నారు.

**ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను గౌరవించాలి: కలెక్టర్ ప్రతీక్‌జైన్**

వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల నందు బడిబాట కార్యక్రమనికి భాగంగా సోమవారం ఎఫ్ ఎల్ ఎన్ ,ఎల్ఐసి కార్యక్రమాల నిర్వహణ గురించి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీకు చదువు చెప్పె ఉపాధ్యాయులను గౌరవించాలని, సమాజంలో ఉజ్వల భవిష్యత్తు ఏర్పడాలంటే విద్యార్థులు అందరు బాగా చదువుకోని ఉన్నత లక్ష్యలను చేరుకోవాలని సూచించారు. ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐసి కార్యక్రమంగా అమలు జరిగేలా చూడాలని అంతేకాక ఈ కార్యక్రమాల వల్ల విద్యార్థులలో తగిన సామర్థ్యాలు పెంపొందించడానికి కార్యక్రమం ఎంతో సహకరిస్తుందని వివరించారు. విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన ఆశయాలను, ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని ఆ దిశగా విద్యార్థులందరూ. కృషి చేయాలని బాగా చదవాలని సూచించారు. ఈసంవత్సరం 10వ తరగతిలో విద్యార్థులు బాగా చదివి 100శాతం మర్కులతో ఉత్తీర్ణత సాదించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటుచేసిన టిఎల్ఎం స్టాల్ ను సందర్శించి ఆ సామాగ్రి తయారుచేసిన ఉపాధ్యాయులను విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రేణుక దేవి, మండల అధికారి బాబుసింగ్, పాఠశాల ప్రదానోపాధ్యాలు శ్రీశైలం ,ఎస్ఎంసి చైర్మన్ విజయలక్ష్మి వీరేశం, రామ్‌మస్తా, డిఎంఓ రజకుమారి, ఉపాధ్యాయుల బృదం విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రైతు నేస్తము ప్రోగ్రా ద్వారా జిల్లాలోని 539 గ్రామంలోని రైతులకు రైతు భరోసా భారోసా క్రింద 16,3744,0379 అమౌంట్ జమజేయడం జరుగుతుంది అని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ ,వ్యవసాయ అధికారి మోహన్‌రెడ్డి , వ్యవసాయ అధికారులు ,రైతులు పాల్గొన్నారు.

## మహాధర్నా పోస్టర్లు ఆవిష్కరించిన సిపిఐ నేతలు



**ప్రజాపక్షం/మల్కాజిగిరి/ కాప్రా :** ఆపరేషన్ కగార్‌ను కేంద్ర ప్రభుత్వం వెంటనే నిలిపేయాలన్న డిమాండ్‌తో 17న ఇందిరా పార్కులో జరిగే మహాధర్నా సందర్భంగా రూపొందించిన పోస్టర్లను సిపిఐ ఆల్వాల్ మండల సమితి సోమవారం యాప్రాల్‌లో ఆవిష్కరించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు నిమ్మల నర్సింహ సాయుధ బలగాలను వినియోగిస్తూ ఆర్మీ తరహాలో అత్యంత ఆధునిక ఆయుధాలతో కొనసాగిస్తూ వందలాది మందిని హతమారుస్తున్న ఆపరేషన్ సరైంది అప్రజాస్వామికమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఆల్వాల్ మండల కార్యదర్శి అమరావతి బాబు,మండల సహాయ కార్యదర్శి వెంకటేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.జంగయ్య, పి.చంద్రయ్య, గణేష్, ఏఐటియుసి నేతలు నరేంద్రచారి, సైదులు, రమేష్ సింగ్ , నరేష్, మల్లేష్, డాక్టర్ రామకృష్ణ, ప్రజా కళాకారుడు వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు. వినాయకనగర్‌లో.... సిపిఐ మల్కాజిగిరి మండల కార్యదర్శి టి.యాదయ్య గౌడ్, సహాయ కార్యదర్శి ఏ.అశోక్, సీనియర్ నేతలు పి.సత్యనారాయణ, మహిళా సమైక్య నాయకురాలు రొయ్యల గిరిజా కృష్ణమూర్తి, కె.ప్రభాకర్, బి.యాదగిరి, ఎస్‌కె అజీజ్, వెంకటరమణ, సయ్యద్ యూసూఫ్, భూమయ్య తదితరులు పాల్గొన్న కార్యక్రమంలో ఇందిరా పార్కులో జరిగే మహాధర్నాకు సంబంధించి పోస్టర్లను ఆవిష్కరించారు.

## పిఎన్‌బిహెచ్‌ఎఫ్‌ఎల్ బాచుపల్లి కార్యాలయం ప్రారంభం

7వ బ్రాంచ్‌ను ప్రారంభించిన టిపిసిసి అధికార ప్రతినిధి, నేరేడ్కో తెలంగాణ ఉపాధ్యక్షుడు డా.సత్యం శ్రీరంగం



**ప్రజాపక్షం/కుత్బుల్లాపూర్ :** బాచుపల్లిలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ 7వ బ్రాంచ్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సోమవారం ముఖ్య అతిధిగా విచ్చేసి కార్యాలయాన్ని ప్రారంభించి, జ్యోతి ప్రజ్వలన చేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి, నేరేడ్కో తెలంగాణ ఉపాధ్యక్షుడు డా.సత్యం శ్రీరంగం, ప్రాంతీయ వ్యాపార అధిపతి మేరీ విక్టోరియా జార్జ్, బ్రాంచ్ హెడ్ సంతోష్ రెడ్డి, బ్రాంచ్ క్రెడిట్ మేనేజర్ గంట శ్వేత, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కొత్త శాఖ మంచి సేవలతో వినియోగదారులకు నమ్మకమైన సేవలందిస్తూ వ్యాపార అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. బాచుపల్లి బ్రాంచ్ విజయవంతంగా ముందుకెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ, హైదరాబాదు నగరం మరియు బాహ్య రింగ్ రోడ్ పరిధిలోకి వచ్చే ప్రాంతాలకు గృహ మరియు గృహేతర రుణాలు అందించేందుకు ఎమర్జింగ్ మార్కెట్లు అనే కొత్త విభాగాన్ని ప్రారంభించిందని, ఇందులో భాగంగా ఎల్‌బి నగర్, నర్సింగి, శేరిలింగంపల్లి, బాచుపల్లి, కోంపల్లి, ఘట్‌కేసర్, శంషాబాద్ ప్రాంతాల్లో కొత్త శాఖలు ప్రారంభించబడ్డాయి. భారతదేశంలో బ్యాంకింగ్ రంగం పటిష్టంగా ఉందని, తెలంగాణ రైసింగ్ స్టేట్ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2047 వరకు విజన్ పెట్టుకున్నారని, ఈ రాష్టంలో ప్రతి వ్యాపారవేత్తలకు మంచి ప్రోత్సహాలు ఉంటాయి అని అన్నారు.

## ప్రభుత్వ భూముల కబ్జాలపై చర్యలు తీసుకోండి



**ప్రజాపక్షం/దుండిగల్ :** దుండిగల్ మండలం, బోరంపేట్ గ్రామంలో సర్వే నెంబర్ 166/15లో 4.08 ఎకరాల లావణ్య పట్టా భూమి బొద్దుల లక్ష్మయ్య, నరేష్, మహేష్ అనే వ్యక్తులకి ప్రభుత్వం కేటాయించడం జరిగిందని ఈ సర్వే నెంబర్‌లో మన్యం సత్యనారాయణ అనే వ్యక్తి రెవెన్యూ ఎన్వోసీ లేకుండా ప్రభుత్వ భూమిలో గెస్ట్ హౌస్ నిర్మాణంపై మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన నామమాత్రంగా కూల్చివేసి రెవెన్యూ అధికారులు సహకరించడం, అదే విధంగా హైకోర్టు నుంచి గెస్ట్ హౌస్ ఆక్రమణ నిర్మాణదారులకు తీర్పు వచ్చేవరకు చర్యలు తీసుకోకుండా ఆలస్యం చేస్తున్న ఎమ్మార్వో, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌పై చర్యలు తీసుకోవాలని, లావుణి పట్టాదారులు కాకుండా మన్యం సత్యనారాయణ లావుణి పట్టా భూమి లో నిర్మాణాలపై ఏవిధంగా చర్యలు తీసుకోవద్దని కోర్టుకు వెళ్లడం ఎలా జరుగుతుందని, తక్షణమే లావుణి పట్టా భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ప్రజావాణిలో కలెక్టర్ మన్య చౌదరికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, అరుణ్ రావు, చందు, పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

## శాస్త్రవేత్తలతో రైతులు ముఖాముఖి



**ప్రజాపక్షం/దోమ :** పరిగి నియోజకవర్గంలోని దోమ మండల కేంద్రంలోని రైతు వేదికలో శివరెడ్డి పల్లి గ్రామంలో రైతు వేదికలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అధికారులతో కలిసి పరిగి ఎమ్మెల్యే రైతులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూప్రతి మంగళవారం రైతు నేస్తం ద్వారా శాస్త్రవేత్తలతో రైతులు ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తారాని దాని ద్వారా రైతులకు ఏమైనా వ్యవసాయంలో సందేహాలు ఉంటే వాటిని వాటిని అర్థమయ్యే విధంగా రైతులకు వ్యవసాయ అధికారులు తెలియజేస్తారన్నారు. కొత్త పంటలు సాగు, సాంకేతికతపై చర్చలు జరిగేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ వాసుచంద్ర, ఏడి లక్ష్మి, పిఏసిఎం చైర్మన్ యాదవరెడ్డి, ఎంపీడీఓ గ్యామా, మండల వ్యవసాయఅధికారి ప్రభాకార్‌రావు, రాఘవేందర్‌రెడ్డి, యాదయ్యగౌడ్, శ్రీకాంత్‌రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## అమ్మ మాట–అంగన్‌వాడీ బాట



**ప్రజాపక్షం/అల్వాల్ :** అల్వాల్ పట్టణ కేంద్రంలోని భరత్ నగర్ అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట సిడిపిఓ స్వాతి సూపర్వైజర్ సుధా కీర్తి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మూడేళ్ల పైబడిన చిన్నారులందరినీ అంగన్వాడి కేంద్రానికి పంపించాలని సూచించారు. కేందంలో చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు ఆటపాటలతో కూడిన విద్య అందిస్తారని తెలిపారు. చిన్నారులకే కాకుండా గర్భిణీ బాలింతలకు కూడా పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. పిల్లల తల్లిదండ్రులు బాధ్యతగా తమ చిన్నారులను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బస్తి దవఖాన డాక్టర్ రూప, అంగన్వాడి టీచర్లు ఆయాలు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్




**ప్రజాపక్షం/అల్వాల్:** మచ్చ బొల్లారం డివిజన్ హిందూ స్మశాన వాటిక సమస్యపై కుకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌తో చర్చించి వినతి పత్రం అందించిన స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, మచ్చ బొల్లారం డివిజన్లోని సుమారు 50 కాలనీలకు సంబంధించిన హిందూ స్మశాన వాటికను అభివృద్ధి చేసి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు



**ప్రజాపక్షం/అల్వాల్ :** అల్వాల్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజావాణిలో వివిధ సమస్యలతో మున్సిపల్ ఉప కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన స్థానిక నాయకులు మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న అంతర్గత రోడ్లు డ్రైనేజీలు మరియు అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి వివిధ మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. డిప్యూటీ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ అల్వాల్ పట్టణ కేంద్రంలోని పలు సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఈఈ శ్రీకాంతి, సూపర్డెంట్ స్వామి నారాయణ, డిఈ రఘు, స్థానిక నాయకులు మల్లికార్జున్ గౌడ్, సురేందర్ రెడ్డి, లక్ష్మణ్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి మందలించాడని యువకుడి అదృశ్యం



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** తండ్రి మందలించాడన్న కారణంతో ఇంటి నుంచి వెళ్లిన విద్యార్థి కనిపించకుండా పోయిన సంఘటన శామీర్ పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తూంకుంటకు చెందిన ముదావత్ గోపాల్‌నాయక్ కొడుకు ముదావత్ దినేష్(19) చదువు ఆపేసి ఏ పని చేయకుండా ఖాళీగా ఇంట్లోనే ఉంటున్నాడు. దినేష్‌ను చదువుకోమని అప్పుడప్పుడు తండ్రి గోపాల్‌నాయక్ మందిలించేవాడు. దీంతో దినేష్ ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లి నాలుగైదు రోజుల్లో తిరిగి వచ్చేవాడు. గత నెల 18న దినేష్ పని కొరకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయల్దేరాడు. కాగా రాత్రైనా ఇంటికి రాకపోవడంతో కొద్ది రోజులు చూసి తండ్రి గోపాల్‌నాయక్ పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** నేడు తూంకుంట మున్సిపల్‌లోని ఎస్ఎన్ఆర్ వేద కన్వెన్షన్ హాల్‌లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఉదయం 10 గంటలకు పంపిణి చేస్తామని శామీర్‌పేట తహాశీల్దార్ యాదగిరిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ప్రభుత్వ చీఫ్‌విప్, ఎంఎల్‌సి పట్నం మహేందర్‌రెడ్డి విచ్చేస్తారని చెప్పారు. లబ్ధిదారులు సకాలంలో విచ్చేసి చెక్కుల పంపిణిలో పాల్గొనాలన్నారు.

# రీల్




నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న అఖండ సీక్వెల్ 'అఖండ2' సినిమా రెగ్యులర్‌గా షూటింగ్ జరుపుకుంటోంది. ప్రస్తుతం రామోజీ ఫిలిం సిటీలో కొత్త షెడ్యూల్ ప్రారంభమయింది. బాలకృష్ణ తో పాటు చిత్రంలోని తారాగణం అందరూ ఈ షెడ్యూల్ లో పాల్గొంటున్నారు. చిత్రంలోని కీలకమైన సన్నివేశాలను ఈ షెడ్యూల్‌లో చిత్రీకరిస్తారు. ఇటీవలే జార్జియాలో యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ పూర్తి చేశారు. ఇందులో బాలకృష్ణ సరసన సంయుక్త హీరోయిన్‌గా నటిస్తోంది. దర్శకుడు రవి రాజా పినిశెట్టి తనయుడు ఆది పినిశెట్టి ఇందులో చాలా కీలమైన పాత్రలో కనిపిస్తారు. ఇటీవల విడుదల చేసిన టీజర్ కు భారీ రెస్పాన్స్ వచ్చిందని నిర్మాతల్లో ఒకరైన రామ్ ఆచంట తెలిపారు. ఉన్నతమైన సాంకేతిక విలువలతో ఈ సినిమాను నిర్మిస్తున్నామన్నారు. అన్ని పనులు పూర్తి చేసి దసరా కానుకగా సెప్టెంబర్ 25న అఖండ2ను ప్రేక్షకుల ముందుకు తీసుకురడానికి ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు.



## 'కుబేర' ట్రైలర్ మైండ్ బ్లోయింగ్

### ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో రాజమౌళి

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న నటించిన పాన్‌ఇండియా మూవీ 'కుబేర'. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. బాహుబలి, ఆర్ఆర్ఆర్ చిత్రాల దర్శకుడు రాజమౌళి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కుబేర ట్రైలర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ.. శేఖర్ కమ్ముల చాలా దృఢ నిశ్చయం కలిగిన మనిషి. తను నమ్మిన సిద్ధాంతానికి ఏది అడ్డు వచ్చినా ఒక్క ఇంచ్ కూడా పక్కకు జరగరు. ఆ క్వాలిటీని నేను చాలా ఎడ్మైర్ చేస్తాను. శేఖర్ ఆయన నమ్మిన సిద్ధాంతాల మీద సినిమాలు తీస్తారు. ఆయన అలాగే కొనసాగాలని కోరుకుంటున్నాను. ఒక రిచ్ ప్రపంచంలో నాగర్జున, పూర్ ప్రపంచంలో ధనుష్.. సినిమా కథ గురించి ఏమి చెప్పకుండా ఈ రెండు క్యారెక్టర్స్ ని చూపించడం చాలా ఇంట్రెస్ట్ క్రియేట్ చేసింది. శేఖర్ కమ్ముల తన సినిమాని ట్రైలర్‌లోనే చెప్పేస్తారు. కానీ కుబేర విషయానికి వస్తే నాకు ఒక సస్పెన్స్ సినిమా లాగా అనిపిస్తుంది. నాగార్జునని ధనుష్‌ని ఎలా కలిపిపాడు? వాళ్ళ మధ్య డ్రామా ఏంటి? అనేది చాలా క్యూరియాసిటిగా అనిపిస్తుందని రాజమౌళి అన్నారు. హీరో నాగార్జున మాట్లాడుతూ.. ఇది కేవలం శేఖర్ కమ్ముల ఫిలిం. మేమందరం ఇందులో పాత్రలు మాత్రమే. ఆయన కంఫర్ట్ జానే నుంచి బయటికి వచ్చి తీసిన సినిమా. మమ్మల్ని కూడా కంఫర్ట్ జోన్ నుంచి బయటకు తీసుకొచ్చాడు. మాయాబజార్ చూసినప్పుడు అది కె.వి రెడ్డి ఫిల్మ్ అంటాం. లాగే కుబేర కూడా శేఖర్ కమ్ముల ఫిలిం. శేఖర్ కమ్ముల కోసమే ఈ సినిమా చేయడం జరిగిందని చెప్పారు. హీరో ధనుష్ మాట్లాడుతూ ఇది నాకు 52వ తమిళ్ సినిమా, రెండవ తెలుగు సినిమా. శేఖర్ కమ్ముల నాకు 'సార్' సినిమాకి ముందే ఈ కథ చెప్పారు. నా రెండో సినిమా ఆయనతో చేయడం చాలా ఆనందం. కుబేరలో అద్భుతమైన క్యారెక్టర్ ఇచ్చినందుకు శేఖర్‌కు ధన్యవాదాలు. నాగార్జున దగ్గర నుంచి చాలా విషయాలు నేర్చుకున్నా అన్నారు.

దర్శకుడు శేఖర్ కమ్ముల మాట్లాడుతూ.. ప్రతి సినిమా కూతురు లాంటిది కొడుకు లాంటిదని చెప్తుంటాను. కుబేర మాత్రం తల్లి ప్రేమ లాంటిది. బిచ్చగాడు అయినా కోటీశ్వరుడైన తల్లి ప్రేమ ఒక్కటే. అలాంటి ఐడియాల జీతో కథ రావడం అదృష్టంగా భావిస్తున్న. సినిమా చాలా బాగా వచ్చింది. ఈ సినిమా సరస్వతి దేవి తలెత్తుకుని చూస్తుంది. ఇది చాలా కొత్త సినిమా. ఇంతకుముందు మీరు ఎప్పుడు చూడని సినిమా. అంత ఫ్రెష్ గా ఉంటుంది. ఏ రాష్ట్రంలో ఆడియన్స్ అయినా ఇది మా సినిమా అనుకునేలా వచ్చింది. ట్రూ పాన్ ఇండియన్ మూవీ. ఇందులో నవ్వు ఎమోషన్ ఏడుపు థ్రిల్ ఆశ్చర్యం బాధ అన్ని కలగలిపి ఉంటాయి. కుబేర ఫెంటాస్టిక్ ఫిలిం అని చెప్పారు. సినిమాల్లో ఏదైనా చెయ్యగలమనే నమ్మకాన్ని కలిగించిన దర్శకుడు రాజమౌళి అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ రష్మిక ఇతర నటీనటులు పాల్గొన్నారు. అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి ఎస్‌విసిఎల్ఎల్‌పి సంయుక్తంగా నిర్మించారు. సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రానికి నిర్మాతలు. ఈ సినిమా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో జూన్ 20న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

## ఆంధ్రా కింగ్ తాలూకా



రామ్ ఉపేంద్ర పై కీలక సన్నివేశాల చిత్రీకరణ రామ్ పోతినేని హీరోగా మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నిర్మిస్తున్న 'ఆంధ్రా కింగ్ తాలూకా' చిత్రం కోసం కీలక సన్నివేశాల చిత్రకరణ హైదరాబాద్‌లో జరుగుతోంది. పి.మహేష్ బాబు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. కన్నడ స్టార్ ఉపేంద్ర ఇందులో కీలకమైన పాత్రను పోషిస్తున్నారు. ప్రస్తుతం రామ్, ఉపేంద్రలపై సినిమాలోని అత్యంత కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నామని నిర్మాతల్లో ఒకరైన వై.రవి శంకర్ తెలిపారు. ఉపేంద్ర ఈ సినిమాలో సూపర్ స్టార్ సూర్య కుమార్ అనే పాత్రలో నటిస్తున్నారు. అల్యూమినియం ఫ్యాక్టరీలో పదిరోజుల పాటు షూటింగ్ జరుగుతుంది. సినిమాలో హైలెట్‌గా నిలిచే రామ్, ఉపేంద్ర మధ్య వచ్చే సన్నివేశాలను ఇక్కడ తీస్తున్నామని ఆయన చెప్పారు. టాకీ పార్ట్‌లో ఎంతో కీలకమైన సన్నివేశాలను ఇక్కడ చిత్రీకరిస్తామని పేర్కొన్నారు. ఈ చిత్రంలో రామ్ సరసన భాగ్యశ్రీ బొర్సే కథానాయికగా నటిస్తోంది. ఇతర పాత్రల్లో రావు రమేష్, మురళి శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వైటివి గణేష్ నటిస్తున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీని సిద్ధార్థ నూని, సంగీతం వివేక్ మెర్విన్, జాతీయ అవార్డు విజేత శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు.

## శివుడి అనుగ్రహం 'కన్నప్ప' చిత్రంపై ఉండాలి

### ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో మోహన్‌లాల్



హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' సినిమా విడుదలకు ముస్తాబవుతోంది. మోహన్ బాబు, ప్రభాస్, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ నటించిన ఈ పాన్ ఇండియా మూవీ ట్రయిల్ కేరళలో రిలీజ్ చేశారు. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద ఎం. మోహన్ బాబు నిర్మించారు. ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఈ మూవీ జూన్ 27న ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున రిలీజ్ కానుంది. ఈ సినిమా ట్రైలర్ విడుదల అనంతరం నటుడు మోహన్ లాల్ మాట్లాడుతూ.. 'ప్రస్తుతం అంతా ప్యాన్ ఇండియన్ ట్రేండ నడుస్తోంది. భాషా హద్దుల్లేకుండా సినిమాల్ని తీస్తున్నారు. 'కన్నప్ప' చిత్రం అద్భుతంగా వచ్చింది. ఇంత మంచి చిత్రంలో నేను కూడా భాగమైనందుకు ఆనందంగా ఉంది. అన్ని భాషల నటీనటులు, ఆర్టిస్టులు, టెక్నీషియన్లు కలిసి ఈ మూవీని చేశారు. ఇంత మంచి పాత్రను నాకు ఇచ్చిన మెహన్ బాబు , విష్ణుకి థాంక్స్. శివుడుకి కన్నప్ప గొప్ప భక్తుడు. అలాంటి గొప్ప భక్తుడి కథను ఎంతో గొప్పగా నిర్మించారు. న్యూజిలాండ్‌లో ఈ మూవీని అద్భుతంగా తెరకెక్కించారు.ఆ శివుడి అనుగ్రహం ఈ 'కన్నప్ప' చిత్రంపై ఉండాలని కోరుకుంటున్నాను. జూన్ 27న ఈ చిత్రం రిలీజ్ కాబోతోంది. ఈ మూవీ పెద్ద విజయం సాధించాలని ఆశిస్తున్నాను' అని అన్నారు. డా. మోహన్ బాబు మాట్లాడుతూ ''మోహన్‌లాల్ నాకు సోదరుడి వంటి వారు. ఇక్కడ మోహన్‌లాల్‌తో ప్రియదర్శిని తీసిన 'చిత్రం' మూవీని తెలుగులో నేను 'అల్లుడు గారు' అని రీమేక్ చేశాను. అలా జీరో నుంచి మళ్లీ స్టార్ హీరోగా నిలిచాను. అలా మా బంధం మొదలైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు లాల్ ఏమాత్రం మారలేదు. శారీరకంగా, మానసికంగా అలానే ఉన్నారు. స్వచ్ఛమైన ఆలోచనలు, హృదయం ఉన్న వారే ఇలా ఉండగలుగుతారు. మోహన్‌లాల్ గారు గొప్ప నటులు. ఆయన ఎంత స్థాయిలో ఉన్నా కూడా వెంట ఒక మేకప్ మెన్ మాత్రమే వస్తారు. మా అందరి కంటే సెట్‌లోకి ముందు వస్తుండేవారు. ఈ మూవీ కోసం ఇంత వరకు మోహన్‌లాల్ ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు. ఆయన చూపించిన ప్రేమకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. లాల్ గారితో నటించే అవకాశం విష్ణుకి వచ్చినందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. నా ఇన్నేళ్ల కెరీర్‌లో ఆయనతో కలిసి ఎప్పుడూ నటించలేకపోయాను. ఇప్పుడైనా నాకు ఛాన్స్ ఇవ్వమని అడుగుతున్నాను. అని చెప్పారు. విష్ణు మంచు మాట్లాడుతూ ఈ మూవీ ఆ శివుడి ఆశీస్సులతోనే జరిగింది. మా చిత్రం జూన్ 27న రాబోతోంది. మోహన్‌లాల్ కు నేను పెద్ద అభిమానిని. ఆయన నాకు తండ్రి సమానులు. ఆయన మా కుటుంబ సభ్యులు. మోహన్‌లాల్ ప్రభావం అన్ని తరాలపై ఉంటుంది. ట్రైలర్ చూస్తే మోహన్‌లాల్ పాత్ర ఏంటో అర్థం అవుతోంది. ఆ సర్ ప్రైజ్ ఏంటో నేను ఇప్పుడే చెప్పలేను. ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవడం నా పూర్వ జన్మ సుకృతం అని తెలిపారు. ఇతర పాత్రల్లో అర్పిత్ రంకా, ముఖేష్ రిషి, ఆశీర్వాద్, ఆంటోని పెరంబవూర్, నటించారు.

## గద్దర్ అవార్డ్‌తో గర్వంగా ఉంది


### బాల నటి బేబి హారిక

మెర్సీ కిల్లింగ్ సినిమాలో తొలిసారిగా నటించిన తనకు తెలంగాణ గద్దర్ ఫిలిం ఉత్తమ బాల నటి అవార్డు రావడం ఎంతో గర్వంగా ఉందని బాల నటి బేబి హారిక అన్నారు. ఎమోషనల్ కథ



కథనాలను సమాజంలో జరిగే కొన్ని సంఘటనలను తీసుకొని డైరెక్టర్ సూరపల్లి వెంకటరమణ మెర్సీ కిల్లింగ్ సినిమాను తీశారు, నన్ను నమ్మి ఈ సినిమాలో నాకు ప్రధాన పాత్ర ఇచ్చిన డైరెక్టర్ సూరపల్లి వెంకటరమణకు కృతజ్ఞతలు. నాకు నటనలో ఎన్నో మెలుకవలు నేర్పించడమే కాకుండా తనకు కావాల్సిన కంటెంట్‌ను నా దగ్గర నుండి రాబట్టుకున్నారు, ఈ గుర్తింపు రావడానికి నాకు దోహదపడ్డారు. ఈ అవకాశం ఇచ్చిన నిర్మాత బాల కామేశ్వరికి కృతజ్ఞతలు, నాకు అవార్డ్ ప్రదానం చేసిన తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అని బేబి హారిక అన్నారు.

## డబ్బింగ్ చెప్తున్న నిధి అగర్వాల్



ప్రభాస్ హీరోగా నటిస్తున్న రాజాసాబ్ సినిమా ఒక పక్క ట్రైలర్ రిలీజ్ చేసి ప్రమోషన్ పనుల్లో బిజీగా ఉంటూనే, మరో పక్క పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుపుకుంటోంది. హీరోయిన్ నిధి అగర్వాల్ తొలిసారిగా ఈ సినిమా కోసం తెలుగులో డబ్బింగ్ చెప్తోంది. మారుతీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం రీ రికార్డింగ్ పనుల్లో తమన్ బిజీగా ఉన్నారు. డిసెంబర్ 5న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

## సుహాస్ కొత్త సినిమా ప్రారంభం



త్రిశూల్ విజనరి స్టూడియోస్ బ్యానర్‌పై సుహాస్, శివానీ జంటగా నిర్మిస్తున్న చిత్రం షూటింగ్ ప్రారంభమైంది. రామానాయుడు స్టూడియోలో సోమవారం జరిగిన ఈ సినిమా షూటింగ్ ప్రారంభోత్సవంలో హీరో హీరోయిన్లపై కల్కి సినిమా దర్శకుడు నాగ్ అశ్విన్ క్లాప్ కొట్టారు. నటుడు సత్యదేవ్ కెమెరా స్విచాన్ చేశారు. మూహూర్తపు సన్నివేశానికి వంశీ నందిపాటి దర్శకత్వం వహించారు. ఈ సినిమాకు కథా రచయిత ప్రశాంత్ శణ్ముఖ్, నిర్మాత నరేందర్ రెడ్డి, దర్శకుడు గోపి.

## ఐఅండ్‌పిఆర్ స్పెషల్ కమిషనర్‌గా ప్రియాంక బాధ్యతల స్వీకరణ



**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్ర సమాచార పౌర సంబంధాల ప్రత్యేక కమిషనర్‌గా సి.హెచ్.ప్రియాంక సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఇది వరకు ప్రత్యేక కమిషనర్‌గా ఉన్న హరీష్‌ను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర జెన్ కో ఎం.డిగా బదిలీ చేసి, ఈ స్థానంలో మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ డిప్యూటీ సెక్రటరీగాఉన్న సి. హెచ్.ప్రియాంకను సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్‌గా బదిలీ చేసిన విషయం తెలిసిందే. దీంతో సచివాలయంలో హరీష్ నుండి సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కార్యదర్శిగా, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్‌తో పాటు తెలంగాణా ఫిలీం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎం.డిగా కూడా ప్రియాంక బాధ్యతలను స్వీకరించారు. బాధ్యతలను స్వీకరించిన ప్రియాంకను సమాచార శాఖ, ఫిలీం డెవలప్ మెంట్ కార్పొరేషన్, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ అధికారులు అభినందనలు తెలిపారు. అనంతరం సమాచార పౌరసంబంధాల శాఖ కార్యక్రమాలు, పనితీరు పట్ల అధికారులతో ప్రత్యేక కమిషనర్ ప్రియాంక సమీక్ష నిర్వహించారు. కాగా జెన్‌కో ఎం.డిగా వెళ్లిన హరీష్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు.

## టిజిటిడిసి ఎండిగా బాధ్యతలు స్వీకరించిన వల్లూరి క్రాంతి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ (టిజిటిడిసి) మేనేజింగ్ డైరెక్టర్‌గా వల్లూరు క్రాంతి సోమవారం హిమాయత్‌నగర్‌లోని సంస్థ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిజిటిడిసి అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. ఆ తరువాత టిజిటిడిసి కార్యాలయంలో ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డితో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. అలాగే సచివాలయంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలుసుకుని కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎసిబికి చిక్కిన ఇద్దరు అవినీతి అధికారులు

**ప్రజాపక్షం/సంగారెడ్డి/ములుగు :** రాష్ట్రంలో సోమవారం ఎసిబి అధికారులు నిర్వహించిన సోదాల్లో మరో ఇద్దరు అవినీతి అధికారులు పట్టుబడ్డారు. ఇప్పటికే లంచం తీసుకుంటున్న ఎంతోమంది అధికారులు ఎసిబికి పట్టుబడ్డా కానీ కొందరి ప్రవర్తనలో మార్పు రావడం లేదు. వివరాల్లోకి వెళ్తే... ఇంటి నెంబర్, వాటర్ సర్వీసింగ్ షెడ్ ఏర్పాటు కోసం లంచం డిమాండ్ చేసిన సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం బుదేరా గ్రామ పంచాయతీ సెక్రటరీ పట్లోళ్ల నాగలక్ష్మి, ములుగు జిల్లాలోని విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డిఈఓ పాణిని, ఆయన సహచరుడు సీనియర్ అసిస్టెంట్ దిలీప్‌లను ఎసిబి అధికారులు పట్టుకున్నారు.



**సంగారెడ్డిలో...** ఇంటి నెంబర్, వాటర్ సర్వీసింగ్ షెడ్ ఏర్పాటు కోసం లంచం డిమాండ్ చేసిన సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం బుదేరా గ్రామ పంచాయతీ సెక్రటరీని ఎసిబి అధికారులు పట్టుకున్నారు. ఎసిబి అధికారులు తెలిపిన వివరాల ప్రకారం బుదేరా గ్రామ పంచయతీలో ఆ గ్రామానికి చెందిన వారు వాటర్ సర్వీసింగ్ షెడ్ నిర్మాణానిక పర్మిషన్ అదే విధంగా నూతన హౌస్ నంబర్ కేటాయింపు కోసం గ్రామ కార్యదర్శి పట్లోళ్ల నాగలక్ష్మి, రూ.8వేలు లంచాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో భాదితులు ఏసీబీ అధికారులను సంప్రదించారు. కాగా సోమవారం బుదేరాలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో రూ. 8 వేల లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆమెను అరెస్టు చేసిన ఎసిబి అధికారులు నాంపల్లిలో కోర్టులో ప్రవేశ పెట్టగా 14 రోజుల రిమాండ్ విధించారు. ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు మాట్లాడుతూ ఎవరైనా లంచం కావాలని అడిగితే 1064 టోల్ ఫ్రీ నెంబర్‌కు గానీ 9440446106 వాట్సాప్ నెంబర్‌కు పిర్యాదు చేయాలని సూచించారు.

**ములుగులో..**



ములుగు జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎసిబి అధికారులు నిర్వహించిన సోదాల్లో డిఈఓ పాణిని, ఆయన సహచరుడు సీనియర్ అసిస్టెంట్ దిలీప్‌లు ఏసిబికి రెడ్ హ్యాండెడ్‌గా దొరికారు. కన్నాయిగూడెం మండలం లక్ష్మీపురం పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు సిక్ లీవ్ పూర్తయి మరల తన పోస్టింగ్ కోసం డిఈఓ కార్యాలయాన్ని ఆశ్రయించాడు. అయితే ఆ ఉపాధ్యాయుడి ఫైల్‌ను ముందుకు కదపడానికి అధికారులు ఏకంగా రూ.20వేలు లంచం డిమాండ్ చేశాడని, ఈ విషయాన్ని బాధిత ఉపాధ్యాయులు ఏసిబికి ఫిర్యాదు చేయగా ఏసిబి అధికారులు ముందస్తుగా పథకం వేసి రెడ్ హ్యాండెడ్‌గా అధికారులు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ములుగు డిఈఓ పాణిని రూ.20వేలు, ఆయన సహచరుడు సీనియర్ అసిస్టెంట్ దిలీప్ రూ.5వేలు తీసుకుంటుండగా ఏసిబి అధికారులు పట్టుకున్నారు.

## తిరస్కరించండి

(మొదటి పేజీ తరువాయి)



నిబంధనలను ఉల్లంగిస్తున్నారని, ఇది ముమ్మాటికి పక్క రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం వాటిల్ల చేస్తున్నాయని లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి, కృష్ణా పరివాహక ప్రాంతంలో ఎటువంటి అనుమతులు లేకుండానే ప్రాజెక్టుల విస్తరణకు పాల్పడుతుందని ఆయన ఆరోపించారు. గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్‌తో పాటు సాంకేతిక సలహా మండలి సూచబలకు విరుద్ధంగా అక్కడి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎటువంటి అనుమతులు లేకుండానే భారీ మార్పులకు శ్రీకారం చుట్టిందని ఆయన ఆరోపించారు దీంతో గతంలోనే కేంద్రం పనులను నిలిపి వేయాలంటూ ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని 2026 జులై 2 వరకు పొడగించాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆ లేఖలో డిమాండ్ చేశారు. ఇదే అంశంపై తెలంగాణా రాష్ట్రంతో పాటు ఛత్తీస్ ఘడ్, ఒడిశా రాష్ట్రాలు వ్యతిరేకత వ్యక్తం చేసినప్పటికీ పనులు కొనసాగడంపై ఆయన తీవ్ర అక్షేపణీయమన్నారు. పోలవరం ప్రాజెక్టును భారత ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా గుర్తించినప్పటికీ ప్రాథమికంగా ఆమోదించిన భాగాలకు మాత్రమే నిధులు రీఎంబర్స్మెంట్ కొనసాగుతుందన్నారు. అయినా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిబంధనల ఉల్లంఘునకు పాల్పడుతూ భారీ మార్పుల చేపట్టిందని ఆయన కేంద్ర మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు.

## ఇది యుద్ధ శకం కాదు

(మొదటి పేజీ తరువాయి)

నాయకులు ఇద్దరూ ఉద్ఘాటించారు. చర్చల అనంతరం మోదీ–క్రిస్టోడౌలిడ్స్ ఇద్దరూ కలిసి పత్రికాగోష్ఠిలో మాట్లాడారు. ఇది యుద్ధ శకం కాదని తాము ఇద్దరం చర్చల్లో ఏకాభిప్రాయం వ్యక్తం చేశామని పత్రికాగోష్ఠిలో మోదీ చెప్పారు. ప్రపంచ పరిణామాలు, ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక మైత్రీబంధం,సహకారం గురించి విస్తారమైన అంశాలపై తామిద్దరం చర్చలు జరిపామని క్రిస్టోడౌలిడ్స్ చెప్పారు. పశ్చిమ ఆసియా, యూరప్‌లలో ప్రస్తుతం జరుగుతున్న సంఘర్షణలపట్ల సైప్రస్ అధ్యక్షుడు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మోదీ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తూ, చర్చలద్వారా పరిష్కారం సాధించాలన్నారు. చర్చలద్వారా మాత్రమే స్థిరత్వం సాధించాలన్నది మానవాళి ఇచ్చే పిలుపు అన్నారు. సరిహద్దు ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి మద్దతు ఇచ్చిన సైప్రస్ అధ్యక్షుడికి ఈ సందర్భంగా మోదీ కృతజ్ఞతలు తెలియజేశారు. మే నెలలో ఆపరేషన్ సింధూర్ తర్వాత నరేంద్రమోదీ విదేశీ పర్యటన చేయడం ఇదే మొదటసారి. 'మన రెండు దేశాలమధ్యా చరిత్రాత్మకమైన మైత్రీ అనుబంధం ఉంది, ఇరుదేశాల బంధంలో పరస్పర విశ్వాసం ఉంది' అని మోదీతో పత్రికాగోష్ఠిలో క్రిస్టోడౌలిడ్స్ చెప్పారు. ఏప్రిల్ 22వ తేదీన దక్షిణ కశ్మీర్ అనంత్‌నాగ్ జిల్లా పహల్గామ్ సమీపంలో పాకిస్థాన్ ఉగ్రవాదులు పర్యాటకులపై చేసిన కాల్పులదాడి హింసను గుర్తుచేసుకుంటూ భారతదేశానికి ఆయన పూర్తి సంఘీభావం ప్రకటించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంలో భారత్‌కు సైప్రస్ అండగా ఉంటుందని ఆయన చెప్పారు. అదేవిధంగా జూన్ 12వ తేదీన అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా ప్రమాద విషాద ఘటనను కూడా ఆయన గుర్తుచేసుకుంటూ సైప్రస్ ప్రజలు కూడా భారత్‌తో సమానంగా తమ విషాదంలో పాలు పంచుకున్నారన్నారు.

### మోదీకి సైప్రస్ అత్యున్నత పౌర పురస్కారం

ప్రధానమంత్రి మోదీకి సైప్రస్ అత్యున్నత పౌరపురస్కారం లభించింది. సైప్రస్ అధ్యక్షుడు క్రిస్టోడౌలిడ్స్ ఈ పురస్కారాన్ని మోదీకి ఇచ్చి సత్కరించారు. ' గ్రాండ్ క్రాస్ ఆఫ్ ఆర్డర్ ఆఫ్ మకరియోస్–3' సైప్రస్‌లో అత్యున్నతమైన పౌర పురస్కారం. ఈ పురస్కారం అందుకోవడం తనకెంతో గర్వకారణమంటూ ఈ సందర్భంగా మోదీ కృతజ్ఞతలు తెలియజేశారు. రెండు దేశాల మైత్రీ బంధానికీ ఈ పురస్కారాన్ని అంకితమిస్తున్నట్లు మోదీ ప్రకటించారు. భారతదేశంలో ఉన్న 140 కోట్లమంది ప్రజలకు ఈ పురస్కారాన్ని అంకితమిస్తున్నానన్నారు. రెండు దేశాలమధ్యా క్రియాశీల భాగస్వామ్యం ఉన్నతశిఖరాలకు చేరే సమయం ఆసన్నమవుతుందని తాను ఎంతో విశ్వాసంతో ఉన్నానని ఆయన అన్నారు. ఈ విషయాలను విదేశాంగమంత్రి జైశంకర్ ఎక్స్ వేదికగా అప్‌లోడ్ చేశారు.

### కెనడాలో జి–7కు వెళ్ళిన మోదీ

సైప్రస్‌లో పర్యటన పూర్తిచేసుకున్న ప్రధానమంత్రి మోదీ సోమవారం సాయంత్రం జి–7 సదస్సులో పాల్గొనేందుకు కెనడా బయలుదేరి వెళ్ళారు. నాలుగురోజులపాటు ఆయన మూడు దేశాల పర్యటన చేస్తున్నారు. జి–7 సదస్సులో పాల్గొన్న అనంతరం ఆయన క్రొయేషియా దేశ పర్యటనకు వెళతారు. ఆయన రెండో విడత పర్యటనలో సోమవారం రాత్రి కాల్గరీకి చేరుకున్నారు. కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు ఆయన జి–7 సదస్సులో పాల్గొన్నారు. మోదీ దీంతో ఇప్పటివరకూ ఆరుసార్లు జి–7 సదస్సులో పాల్గొన్నట్లయింది.

## విరుచుకుపడిన ఇరాన్

(మొదటి పేజీ తరువాయి)

చేస్తూ ఇరాన్‌పై భారీ దాడులు కొనసాగిస్తున్నామని పేర్కొంది. టెహ్రాన్‌లోని 10 కమాండ్ సెంటర్లపై దాడులు చేశామని, ఇరాన్ గగనతలాన్ని పూర్తిగా తమ అధీనంలోకి తెచ్చుకున్నామని తెలిపింది. ఇప్పటివరకూ ఇరాన్ చేసిన దాడుల్లో 24 మంది ఇజ్రాయెల్ పౌరులు మరణించారనీ, మరో 500 మంది గాయపడ్డారనీ చెప్పింది.

### ఇజ్రాయెల్ తెగిస్తే పాకిస్థాన్ అణుక్షిపణి దాడి

ఇజ్రాయెల్ గనుక తెగించి అణ్వాయుధాలు ప్రయోగిస్తే ఇరాన్ బదులుగా ప్రతీకారం తీర్చుకోవడానికి పాకిస్థాన్ అణ్వాయుధాన్ని ప్రయోగిస్తుంది! ఈ మేరకు పాకిస్థాన్ ప్రభుత్వం నుండి తమకు హామీ లభించిందని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) జనరల్–జాతీయ భద్రతా మండలి సభ్యుడు మొహ్‌సెన్ రెజాయ్ ప్రకటించారు. ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్‌కు సోమవారంనాడు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయం చెప్పారు. ''ఒకవేళ ఇజ్రాయెల్ అణుక్షిపణులను ప్రయోగిస్తే, మేం అండగా ఉంటాం, మేం కూడా అప్పుడు ఇజ్రాయెల్‌పై అణుక్షిపణులను ప్రయోగిస్తాం'' అని పాకిస్థాన్ హామీ ఇచ్చిందని రెజాయ్ చెప్పారు. పాకిస్థాన్‌కు చెందిన షాహీన్–3 క్షిపణి 2,700 కి.మీ దూరంలో ఉన్న లక్ష్యాలను కూడా దెబ్బతీయగలదని, ఇజ్రాయెల్‌లోని ఏ ప్రాంతంలోనైనా పాకిస్థాన్ తన క్షిపణి ద్వారా దాడులు చేయగలదని హామీ లభించింది. ఐతే దీనిపై పాకిస్థాన్ సైన్యం ఎలాంటి వ్యాఖ్యలూ చేయలేదు. షాహీన్–3 క్షిపణి ప్రస్తుతం పాకిస్థాన్ వ్యూహాత్మక కమాండ్‌కింద ఉంది. ఇరాన్‌కు పాకిస్థాన్ నైతికంగా కూడా భారీ ఎత్తున మద్దతు ఇస్తున్నది.

### ముస్లిం దేశాల సైన్యాలన్నీ ఏకం కావాలి

పాకిస్థాన్ రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ ఈనెల 14వ తేదీ శనివారంనాడు పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీలో మాట్లాడుతూ, ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ముస్లిం దేశాల సైన్యాలన్నీ ఏకం కావాలని పిలుపు ఇచ్చారు. ఆ విధంగా మధ్యప్రాంతంలో బలాబలాలన్నీ తారుమారైపోతాయని అన్నారు. ఇజ్రాయెల్‌ను ఇదేవిధంగా ఉదాసీనంగా వదిలేస్తే రెచ్చిపోతుందని, ఇక తర్వాత వరుసగా యెమెన్‌ను దురాక్రమణ చేస్తుందనీ, ఆ తర్వాత పాలస్తినాను కూడా పూర్తిగా ఆక్రమిస్తుందని అందువల్ల ముస్లిం దేశాలు విఫలం కాకుండా ఐక్యంగా ఉండాలని కోరారు. ఇలాంటి దాడులు కొనసాగకుండా ఆడ్డుకోవాలని కోరారు. ఇజ్రాయెల్‌తో ముస్లిం దేశాలన్నీ దౌత్య సంబంధాలు తెంచుకోవాలని కూడా ఆయన కోరారు. ఇరాన్ ప్రయోజనాలు కాపాడేందుకు అంతర్జాతీయ వేదికపై ఇరాన్‌కు మద్దతుగా ముస్లిం దేశాలన్నీ నిలబడాలని కోరారు. ఇరాన్ సార్వభౌమాధికారానికి ముప్పు వాటిల్లిందంటే అది ప్రాంతీయ శాంతికి భంగం కలుగుతుందన్నారు. కాగా ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాఘ్చి కూడా ఇతర దేశాల నాయకులతో టెలిఫోన్ సంభాషణలు చేశారు. వారి సహాయాన్ని కోరారు. ఇజ్రాయెల్ అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించిందనీ, దానికి వ్యతిరేకంగా ఇస్లామిక్ దేశాలన్నీ ఉమ్మడిగా చర్యలు తీసుకోవాలని ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కో–ఆపరేషన్ సెక్రటరీ జనరల్ హుస్సేన్ బ్రాహిమ్ తహాతో ఫోన్ సంభాషణ సందర్భంగా కోరారు.

### పాకిస్థాన్‌లో ఇరాన్ సంఘీభావ ప్రదర్శన

ఇజ్రాయెల్‌దాడులను ప్రతిఘటిస్తున్న ఇరాన్‌కు మద్దతుగా పాకిస్థాన్ లాహోర్ నగరంలో సోమవారంనాడు ప్రజలు సంఘీభావంగా ప్రదర్శన జరిపారు. వందల మంది ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఇజ్రాయెల్, అమెరికాలకు మరణశిక్ష విధించాలని వారు నినాదాలు చేశారు. ఇజ్రాయెల్ దురాక్రమణ చేస్తుంటే ప్రపంచం మౌనంగా చూస్తూ కూర్చోవడాన్ని వారు ఖండించారు. ఇరాన్‌కు పాకిస్థాన్ పూర్తి మద్దతు తెలియజేయడంపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. లాహోర్‌లోని ఇస్లామిక్ రివల్యూషన్‌అండ్ రెసిస్టెంట్ ఫ్రంట్ మద్దతుదారులు పాల్గొన్న ఈ ప్రదర్శనకు ఎవేక్నింగ్ మూమెంట్ ఆఫ్ ఉమాహ్ ముస్తాఫా నాయకత్వం వహించింది. ఇస్లామిక్ రిపబ్లిక్ దురాక్రమణకు పాల్పడుతున్న ఇజ్రాయెల్ చర్యలను ఖండిస్తూ ర్యాలీలో నినాదాలు చేశారు. పంజాబ్ రాష్ట్ర అసెంబ్లీ నుండి అమెరికా కాన్సులేట్ జనరల్ కార్యాలయం వరకూ ఈ ప్రదర్శన జరిపారు. ఈ ప్రదర్శనలో ఇజ్రాయెల్‌దాడుల్లో మరణించిన ఇరాన్ సైనిక జనరల్స్ ఫోటోలను ప్రదర్శించారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad - 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com